కలం నిఘా
WWW.KALAMNIGHA.COM
తెలుగు దినపత్రిక
హైదరాబాద్ : గురువారం, 9 మే 2024
సంపుటి: 14, సంచిక: 34, పేజీలు 8, వెల: 4.00
Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam

## బిజెపి తొత్తు పార్టీలు
# టిడిపి, వైసిపిలను ఓడించాలి

**ఆదివాసీల హక్కులను దెబ్బతీస్తున్న బిజేపీ**

**సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యురాలు బృందాకారత్**



**అనకాపల్లి మే 8(నిఘా న్యూస్):** గిరిజన ప్రాంతంలోని వనరులు కార్పొరేట్లకు అప్పగించేందుకు అటవీ సంరక్షణ చట్టాన్ని కేంద్ర బిజెపి ప్రభుత్వం సవరించిందని సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యురాలు బృందాకరత్ అన్నారు. బడా *మిగతా2లో..*

## ఈనెల 11న.. ఎన్నికల
# ప్రచారం సమాప్తం

**అదే రోజు సాయంత్రం నుంచి రెండు రోజులు మద్యం షాపుల మూసివేత**



**హైదరాబాద్ మే 8(నిఘా న్యూస్):** సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కమిషన్ తాజాగా కీలక ఆదేశాలు జారీ చేసింది. మద్యం *మిగతా2లో..*

## రామ మందిరానికి...
# తాళం వేస్తారా..?



## రామ మందిరం కేసును తిరగ తోడేందుకు కాంగ్రెస్ కుట్రలు

**అయోధ్యలో రామాలయ తీర్పును సమీక్షిస్తే ఊరుకుందామా**

**ఆదాని అంబానీ నుండి భారీగా ముడుపులు : నోరు మెదపని కాంగ్రెస్**

**అవినీతి సిండికేట్‌లో బీఆర్ఎస్, కాంగ్రెస్ భాగస్వాములు**

**మూడు విడతల్లో జరిగిన ఎన్నికల్లో ఇండియా కూటమికి పరాభవమే**

**ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లను లాక్కుని ముస్లింలకు ఇచ్చేందుకు కుట్రలు**

**వేములవాడ, హన్మకొండలో మోడీ ఎన్నికల ప్రచారం**

**వేములవాడ/హన్మకొండ మే 8(నిఘా న్యూస్):** రాష్ట్రంలో మరో రెండుమూడు రోజుల్లో ఎన్నికల ప్రచారానికి తెరపడనుంది. ఈ క్రమంలో 400 సీట్ల టార్గెట్‌లో భాగంగా తెలంగాణలో అత్యధిక ఎంపి సీట్లు గెలవడమే లక్ష్యంగా బిజెపి ప్రచారం ఉధృతం చేసింది. ఇందులో భాగంగా ప్రధాని మోడీ తెలంగాణలో సుడిగాలి ప్రచారం చేపట్టారు. మంగళవారమే హైదరాబాద్ చేరుకున్న ప్రధాని మోడీ గురువారం ఉదయం వేములవాడ, హన్మకొండల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్, బిఆర్ఎస్‌లపై విమర్శల దాడి పెంచారు. రిజర్వేషన్లు రద్దు చేస్తామని తమపై కాంగ్రెస్ చేస్తున్న ఆరోపణలను తోసిపుచ్చారు. అంతేగాకుండా కాంగ్రెస్ రిజర్వేషన్లపై కుట్రలు చేస్తోందని ప్రజలను హెచ్చరించారు. ఎస్సీ,ఎస్టీ రిజర్వేషన్లలో కోత పెట్టి ముస్లింలకు ఇవ్వాలని చూస్తోందని, ఈ విషయంలో ఈ వర్గాలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిక చేశారు. ఇలాంటి రిజర్వేషన్లు ఎలా సాధ్యమని ప్రశ్నించారు. మతపరమైన రిజర్వేషన్లకు కాంగ్రెస్ కుట్రలు చేస్తోందన్నారు. ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లను లాక్కుని ముస్లింలకు ఇచ్చేందుకు కాంగ్రెస్ కుట్ర చేస్తోందని మోడీ ఆరోపించారు. కాంగ్రెస్ తీరుతో ఓబీసీలకు నష్టం జరుగుతుందన్నారు. మాదిగలకు రిజర్వేషన్లు ఇవ్వడానికి కాంగ్రెస్ అడ్డుపడుతోందన్నారు. మాదిగలకు *మిగతా2లో..*

## వైసీపీ మాఫియాకు...
# పక్కా ట్రీట్‌మెంట్

**ఐదేళ్ల వైకాపా పాలనలో మాఫియాను పెంచి పోషించింది**

శాండ్ మాఫియాతో కొట్టుకుపోయిన అన్నమయ్య డ్యామ్

జల్‌జీవన్ మిషన్‌కు సహకరించని జగన్

ఎపి అభివృద్ధికి బుల్లెట్ ట్రైన్

ఎన్నికల ప్రచార సభలో మోదీ విమర్శలు

02



## మోడీ మెడలు వంచిన...
# ఉత్తరాది రైతులు

**అలాగే తెలంగాణ రైతులు బిజెపికి బుద్ధి చెప్పాలి**

పసుపు బోర్డు పేరుతో అర్వింద్ అబద్దాలు ఆడారు

పదేపదే అబద్దాలు చెప్పడంలో మోడీ దిట్ట

రాముడి పేరుతో రాజకీయాలు సహించేది లేదు

ఆర్మూర్ కార్నర్ మీటింగ్‌లో రేవంత్ రెడ్డి



*ఆర్మూర్ మే 8(నిఘా న్యూస్):* పంజాబ్, హరియాణా రైతులు మోదీ మెడలు వంచి నల్లచట్టాలు రద్దు చేయించారని, నిజామాబాద్, ఆర్మూర్ రైతులు అదేబాటలో నడవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆర్మూర్‌లో నిర్వహించిన రోడ్ షోలో భాజపా, భారాసపై తీవ్ర విమర్శలు గుప్పించారు. నిజామాబాద్ ఎంపీగా పోటీ చేసినప్పుడు ఇచ్చిన హామీలను ఆ తర్వాత కవిత మరిచారని విమర్శించారు. పసుపుబోర్డు తెస్తానని *మిగతా2లో..*

## గాడిదతో గుడ్డు పెట్టించిన...
# మాయగాడు రేవంత్ రెడ్డి

**కేటీఆర్ ఓ చిల్లర గాడు ఆయన పేరు ఉచ్చరించడానికే ఇష్టం ఉండదు**

**ప్రమాదవశాత్తు సిఎంగా ఎన్నికైన రేవంత్: కేంద్రమంత్రి కిషన్ రెడ్డి**



*హైదరాబాద్ మే 8(నిఘా న్యూస్):* సీఎం రేవంత్ రెడ్డి అబద్ధపు ప్రచారాలపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ధ్వజమెత్తారు. ప్రమాదవశాత్తూ రేవంత్ రెడ్డి సీఎం అయ్యారని సంచలన వ్యాఖ్యలు చేశారు. లోక్‌సభ ఎన్నికల్లో ఓడిపోతామన్న భయంతోనే బీజేపీపై ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. అబద్దాలతో ప్రజలను నమ్మించే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. గాడిద గుడ్డు పెట్టదు కానీ రేవంత్ రెడ్డి పెట్టించారని విమర్శించారు. ప్రతి పబ్లిక్ మీటింగ్‌లో గాడిద గుడ్డుతో వస్తుంటే రేవంత్ రెడ్డి పార్టీ గాడిద గుడ్డు పార్టీయా ఆయన గుర్తు గాడిద గుడ్డా అని తెలంగాణ ప్రజలు అనుకుంటున్నారని సెటైర్ వేశారు. బీజేపీ రిజర్వేషన్లను *మిగతా2లో..*

## విదేశీ పర్యటనకు
# సిద్ధమైన జగన్

**అనుమతులు కోరుతూ సిబిఐ కోర్టుకు విజ్ఞప్తి**

**ఎన్నికలు ముగిసిన వెంటనే వెళ్లేందుకు ప్లాన్**



**అమరావతి మే 8(నిఘా న్యూస్):** వైసీపీ అధినేత, సీఎం జగన్మోహన్ రెడ్డి విదేశీ పర్యటనకు వెళ్లనున్నారు. ఈ నెల 17 నుంచి ఫ్రాన్స్ ,స్విట్జర్లాండ్ ,యూకే వెళ్లేందుకు అనుమతి కావాలని సీబీఐ కోర్టులో పిటిషన్ వేశారు. కౌంటర్ దాఖలు చేయాలని సీబీఐని కోర్టు ఆదేశించింది. శుక్రవారం విచారణలో జగన్ విదేశీ పర్యటనకు అనుమతిపై కోర్టు నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది.జగన్ అక్రమాస్తుల కేసుల్లో బెయిల్ పై విడుదలైనప్పుడు ఆయన షరతుల్లో భాగంగా పాస్ పోర్టును కోర్టుకు సబ్‌మిట్ చేయాల్సి ఉంటుంది. ఎక్కడికైనా విదేశీ పర్యటనకు *మిగతా2లో..*





# శ్యామ్‌పిట్రోడా రాజీనామా ఆమోదం

**తూర్పున ఉన్న వాళ్ళు చైనీయుల్లా పశ్చిమవాసులు అరబ్బులుగా ఉత్తరాది వాళ్ళ శ్వేత జాతీయులుగా దక్షిణాది వాళ్లు ఆఫ్రికన్ల మాదిరిగా కనిపిస్తారు**

**వివాదాస్పద వ్యాఖ్యలతో చేటు తెచ్చిన పిట్రోడా**

**న్యూఢిల్లీ మే 8(నిఘా న్యూస్):** ఎన్నికల వేళ కాంగ్రెస్‌లో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఆ పార్టీ ఓవర్సీస్ ఛైర్మన్ శామ్‌పిట్రోడా తన పదవికి రాజీనామా చేశారు. ఆయన రాజీనామాను ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆమోదించారు. పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ ఈ విషయాన్ని వెల్లడిరచారు. ఇటీవల కాలంలో ఆయన చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదం కావడంతో ఆయనే స్వయంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు *మిగతా2లో..*

## జూన్ 5 న...కాంగ్రెస్‌లోకి
# 25మంది బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు



**వచ్చే పదేళ్లు సిఎంగా రేవంత్ రెడ్డి**

బిఆర్ఎస్ ఛాప్టర్ క్లోజ్ అయినట్లే

పార్లమెంటులో ఒక్కసీటు కూడా రాదు

మోడీ మరోమారు గెలిస్తే ఇక నిరంకుశ పాలనే

మీట్ ద ప్రెస్‌లో మంత్రి కోమటిరెడ్డి

**హైదరాబాద్ మే 8(నిఘా న్యూస్):** వచ్చే పదేళ్లు తెలంగాణ ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డే ఉంటారని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నెరవేర్చడమే గాకుండా, గత పాలకుల అవినీతి పైనా పోరాడుతుందని అన్నారు. ఎన్నికల తరవాత బిఆర్ఎస్ దుకాణం బంద్ అవుతుందనిఅ న్నారు. హైదరాబాద్ ప్రెస్ క్లబ్ నిర్వహించిన మీట్ ది ప్రెస్‌లో కోమటిరెడ్డి హాట్ కామెంట్స్ చేశారు. జూన్ 5న *మిగతా2లో..*



## ఉచిత ప్రయాణం తప్ప...
# ఒక్క హామీ నెరవేరలేదు

**ఐదు నెలల్లోనే రాష్ట్రం ఆగమాగం అయ్యింది**

**రైతుబంధు కూడా అందరికీ ఇవ్వనని అంటున్నారు**

**మోడీతో వీసమెత్తు ప్రయోజనం జరగలేదు**

**నర్సాపూర్‌లో బిఆర్ఎస్ అధినేత కెసిఆర్**

*మెదక్ మే 8(నిఘా న్యూస్):* అరచేతిలో వైకుంఠం చూపించి మనల్ని మోసం చేసి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ విమర్శలు చేశారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ఏ ఒక్క *మిగతా2లో..*

## వైఎస్ భారతికి
# షర్మిల కౌంటర్

మోడీ తీరుపైనా ఘాటు విమర్శలు

ఆంధ్ర రాష్ట్ర ప్రజలు పిచ్చోళ్ళు కాదని హెచ్చరిక



*కడప మే 8(నిఘా న్యూస్):* ఓటమి భయంతో వైకాపా ఎంపీ అవినాష్‌రెడ్డి ఊరు దాటేందుకు సిద్ధమయ్యారని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల విమర్శించారు. దీని కోసం పాస్‌పోర్టులు కూడా సిద్ధం చేసుకున్నారన్నారు. కడపలో నిర్వహించిన మీడియా సమావేశంలో *మిగతా2లో..*

## విదేశీ పర్యటనకు సిద్ధమైన జగన్

(మొదటి పేజీ తరువాయి)

వెళ్లాలంటే ఖచ్చితంగా కోర్టు అనుమతి తీసుకుని కోర్టు దగ్గర ఉన్న పాస్ పోర్టు తీసుకుని వెళ్లాల్సి ఉంటుంది. సీఎం అయినందున ఆయనకు డిప్లమాటిక్ పాస్ పోర్ట్ ఉంటుంది. అయినప్పటికీ కోర్టు షరతుల్ని పాటించాల్సి ఉన్నందన విదేశాలకు వెళ్లే ముందు కోర్టు పర్మిషన్ తీసుకుంటారు. సీఎంగా బాధ్యతలు చేపట్టిన తర్వాత నాలుగు సార్లు విదేశీ పర్యటనకు వెళ్లారు. మొదటగా ఇజ్రాయెల్ జెరూసలెం పర్యటనకు వెళ్లారు. తర్వాత అమెరికా పర్యటనకు వెళ్లారు. అమెరికాలోని ఆ కాలేజీలో కుమార్తెను జాయిన్ చేశారు. ఆ తర్వాత ఒక సంవత్సరం ఫ్యామిలీతో పాటు దావోస్ వెళ్లారు. పెట్టుబడుల సదస్సులో పాల్గొని అటు నుంచి విహారయాత్రను పూర్తి చేసుకుని తిరిగి వచ్చారు. మరోసారి లండన్ పర్యటనకు వెళ్లారు. ఆయన లండన్ లో ఉన్నప్పుడే చంద్రబాబును అరెస్ట్ చేశారు. ఇలా ఎప్పుడు విదేశీ పర్యటనకు వెళ్లినా పాస్ పోర్టును కోర్టు పర్మిషన్ తో తీసుకుని వెళ్తారు. మళ్లీ తిరిగి వచ్చిన తర్వాత కోర్టులో డిపాజిట్ చేస్తారు. మే పదమూడో తేదీన ఏపీలో పోలింగ్ ముగిసిపోతుంది. కౌంటింగ్ జూన్ నాలుగో తేదీన జరుగుతుంది. ఈ లోపు ఇరవై రోజుల వరకూ సమయం ఉంది. అందుకే గత నెలన్నర రోజులుగా జరుగుతున్న ఎన్నికల ప్రచారం, ఎన్నికల వ్యూహాల నుంచి విశ్రాంతి తీసుకుని కుటుంబంతో గడపాలని జగన్ అనుకుంటున్నట్లుగా తెలుస్తోంది. సీఎం జగన్ ఇద్దరు కుమార్తెలు లండన్ లో నివాసం ఉంటారు. అక్కడే చదువుకుంటున్నట్లుగా తెలుస్తోంది. విహారయాత్రకు ఎప్పుడు వెళ్లినా జగన్ కుటుంబం యూరప్ కు ఎక్కువగా వెళ్తుంది. అధ్యాత్మక టూర్ అయితే జెరూసలెం వెళ్తారు.

## శ్యామ్‌పిట్రోడా రాజీనామా ఆమోదం

(మొదటి పేజీ తరువాయి)

తెలిపారు. ఇటీవల వారసత్వ పన్నుపై ఆయన చేసిన వ్యాఖ్యలపై విమర్శలు వెల్లువెత్తాయి. అవి మరువక ముందే తాజాగా జాతి వివక్ష వ్యాఖ్యలు చేయడంపై దుమారం రేగింది. భారత్‌లోని భిన్నత్వం గురించి పిట్రోడా మాట్లాడుతూ జాతి వివక్ష వ్యాఖ్యలకు పాల్పడ్డారు. 'తూర్పున ఉన్న ప్రజలు చైనీయుల్లా.. పశ్చిమవాసులు అరబ్బులుగా.. ఉత్తరాది వాళ్లు శ్వేత జాతీయులుగా దక్షిణాది వాళ్లు ఆఫ్రికన్ల మాదిరిగా' కన్పిస్తారని అన్నారు. ఈ వ్యాఖ్యలపై భాజపా నేతలు మండి పడుతున్నారు. వారసత్వ పన్నుపై ఇటీవల కాంగ్రెస్ మేనిఫెస్టో విడుదల చేసిన అనంతరం పిట్రోడా వారసత్వ పన్నుపై వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. అమెరికాలో వారసత్వ పన్ను ఉంది. దాని ప్రకారం ఒక వ్యక్తి దగ్గర 100 మిలియన్ల డాలర్ల విలువైన సొత్తు ఉందనుకుంటే.. ఆ వ్యక్తి మరణం తర్వాత అందులో సుమారు 45 శాతం మాత్రమే వారసులకు బదిలీ అవుతుంది. మిగిలిన 55 శాతాన్ని ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటుంది. అదొక ఆసక్తికరమైన అంశం. ఇది న్యాయంగానే ఉందని అన్నారు. రామమందిరంపై 2023 జూన్‌లో ఆయన రామమందిరంపై వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. భారత్ ఎదుర్కొంటున్న నిరుద్యోగం, ద్రవ్యోల్బణం, విద్య, ఆరోగ్య సమస్యలను దేవాలయాలు పరిష్కరించలేవని అన్నారు. దేశవ్యాప్తంగా రామాలయం ప్రారంభోత్సవం కోసం ఎదురుచూసిన వేళ ఈ వ్యాఖ్యలపై భాజపా మండిపడిరది. 1984లో చోటు చేసుకున్న సిక్కు వ్యతిరేక అల్లర్లకు అనుకూలంగా 2019 మేలో పిట్రోడా అనుచిత వ్యాఖ్యలు చేసి వివాదంలో చిక్కుకున్నారు. పుల్వామా ఉగ్ర దాడికి ప్రతీకారంగా భారత్, పాకిస్థాన్ భూభాగంలోని బాలాకోట్‌పై వైమానిక దాడులు జరిపి ముష్కరులకు ముచ్చెమటలు పట్టించిన విషయం తెలిసిందే. భారత వైమానిక దాడుల సామర్థ్యంపై ఆయన అనుమానం వ్యక్తంచేస్తూ చేసిన వ్యాఖ్యలు అప్పట్లో పెద్ద దుమారమే రేపాయి. సైన్యాన్ని కించపరిచేలా ఆయన వ్యాఖ్యలు ఉన్నాయంటూ పెద్దఎత్తున నిరసన వ్యక్తమైంది. భారత రాజ్యాంగ రూపకల్పనలో బీఆర్ అంబేద్కర్ కంటే, భారత తొలి ప్రధాని నెహ్రూ పాత్రే ఎక్కువంటూ పిట్రోడా పెట్టిన సోషల్ మీడియా పోస్టు తీవ్ర వివాదానికి దారితీసింది. పిట్రోడా చేస్తున్న వివాదాస్పద వ్యాఖ్యలు లోక్‌సభ ఎన్నికల వేళ భాజపాకు అస్త్రాలుగా మారుతున్నాయి. ఇటీవల వారసత్వ పన్నుపై ఆయన చేసిన వ్యాఖ్యలపై భాజపా మండిపడిరది. ప్రజలు చెమటోడ్చి సంపాదించిన సొమ్మును కాంగ్రెస్ నేతలు లాక్కోవాలనుకుంటున్నారని విమర్శించింది. ఇక పిట్రోడా చేసిన తాజా వ్యాఖ్యలను ప్రధాని నరేంద్ర మోదీ తీవ్రంగా ఖండిరచారు. దేశాన్ని విభజించాలని కాంగ్రెస్ చూస్తోందని శరీర రంగు ఆధారంగా ప్రజలను అవమానిస్తే దాన్ని తానెప్పటికీ సహించబోనని ప్రధాని హెచ్చరించారు. మరోవైపు పిట్రోడా వ్యాఖ్యలపై కాంగ్రెస్ నష్ట నివారణ చర్యలకు దిగింది. ఆయన వ్యాఖ్యలు వ్యక్తిగతమని, పార్టీకి ఎలాంటి సంబంధం లేదని స్పష్టంచేసింది. ఈ నేపథ్యంలో ఆయన తన పదవికి రాజీనామా చేశారు.

## గాడిదతో గుడ్డు పెట్టించిన... మాయగాడు రేవంత్ రెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

తీసేస్తుందని జరుగుతున్న ప్రచారంపై కూడా కిషన్‌రెడ్డి స్పందించారు. రాజ్యాంగం ద్వారా అంబేద్కర్ ఇచ్చిన రిజర్వేషన్లను ఎవరూ తొలగించలేరని స్పష్టం చేశారు. రిజర్వేషన్లను తొలగించబోమని ప్రధాని మోదీ కూడా చెప్పారని గుర్తు చేశారు. ఎన్నికల్లో లబ్ది పొందేందుకు కాంగ్రెస్ తప్పుడు ఆరోపణలు చేస్తుందని ధ్వజమెత్తారు. బీజేపీని.. కురే కురే బీజేపీ అని మాజీ మంత్రి కేటీఆర్ చేసిన కామెంట్లపై కిషన్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు. కేటీఆర్ చిల్లర గాడు అన్ని చిల్లర మాటలు మాట్లాడుతారని అని మాస్ సెట్కెర్లు విసిరారు. కేటీఆర్ పేరు కూడా ఉచ్చరించడం కూడా తనకు ఇష్టం ఉండదని అందుకే ఎప్పుడూ ఆయన పేరు ప్రస్తావించనని అన్నారు. కేటీఆర్ కామెంట్లపై తాను స్పందించనని అన్నారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో బుధవారం కిషన్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ రిజర్వేషన్లపై కాంగ్రెస్ చేస్తున్న దుష్ప్రచారాన్ని ప్రజలు ఖండిస్తున్నారని అన్నారు. రిజర్వేషన్ లబ్దిదారులే బీజేపీపై విశ్వాసంతో మద్దతు పలుకుతున్నారని చెప్పారు. కాంగ్రెస్ 'రిజర్వేషన్' ప్రచారం ఫెయిల్ అయిందని ఎద్దేవా చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిది బాధ్యతారాహిత్యమైన విమర్శ అని కొట్టిపారేశారు. వెనుకబడిన వర్గాలనుంచి ప్రధానమంత్రి నరేంద్రమోదీ వచ్చారని.. రిజర్వేషన్లు తొలగించరనే విశ్వాసం ప్రజల్లో ఉందని చెప్పుకొచ్చారు. బీజేపీకి పార్లమెంట్ ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపిస్తారని చెప్పారు. దేశం, రాష్ట్రంలోఅత్యధిక స్థానాలు బీజేపీ గెలువబోతోందని ధీమా వ్యక్తం చేశారు. బీజేపీ పట్ల విపక్షాలు చేస్తున్న వ్యతిరేక ప్రచారం తమకు అంత సానుకూలంగా మారుతోందన్నారు. గతంలో బీఆర్‌ఎస్ పార్టీ పదేళ్లు అవకాశం ఇచ్చారని అన్నారు. అంతకుముందు పదేళ్లు కాంగ్రెస్ అధికారంలో ఉందని అన్నారు. ఈసారి మెజార్టీ ఓట్లు, సీట్లు బీజేపీకే వేయాలని నిశ్చయించుకున్నారని చెప్పుకొచ్చారు. ఇది చూసి కాంగ్రెస్ పార్టీలో కలవరం పెరిగిందన్నారు.

## మోడీ మెడలు వంచిన... ఉత్తరాది రైతులు

(మొదటి పేజీ తరువాయి)

చెప్పిన ధర్మపురి అర్వింద్ కూడా మోసం చేశారన్నారు. 2019లో రాజ్‌నాథ్‌సింగ్‌ను తీసుకొచ్చి పసుపుబోర్డుపై ప్రకటన చేయించిన అర్వింద్, ఇప్పుడు మోదీని తీసుకొచ్చి మళ్లీ అదే మాట చెప్పించారని ఎద్దేవా చేశారు. ఉత్తరాది రాష్ట్రాల్లో కూడా మోదీ ఇలాగే హామీ ఇచ్చి కాలయాపన చేస్తారా అని ప్రశ్నించారు. జీవన్‌రెడ్డిని గెలిపిస్తే ఆర్మూర్‌ను అభివృద్ధిపథంలో ముందుంచుతానని హామీ ఇచ్చారు. చక్కెర కర్మాగారం తెరిపించేందుకు ప్రభుత్వం కార్యాచరణ చేపట్టిందని, రూ.42 కోట్ల బకాయిలు చెల్లించేందుకు నిధులు విడుదల చేశామని సీఎం తెలిపారు. ప్రధాని మోదీపై విమర్శలు చేసిన సీఎం రేవంత్ రెడ్డి, చెప్పిన అబద్దాన్నే మోదీ మళ్లీ చెబుతున్నారని ఫైర్ అయ్యారు. దేవుడి పేరుతో రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. దేవుడు గుడిలో ఉండాలి భక్తి గుండెల్లో ఉండాలని అన్నారు. బీజేపీ అభ్యర్థికి అహంకారం ఎక్కువని ఫైర్ అయ్యారు. రైతు కష్టమేమిటో జీవన్ రెడ్డికి తెలుసన్నారు. పోరాటపటిమ ఉన్నవాళ్లు ఆర్మూర్ రైతులని అన్నారు. 69 లక్షల మంది రైతులకు రైతుభరోసా ఇచ్చామని తెలిపారు. పంద్రాగస్టు కల్లా రుణమాఫీ చేస్తామని ప్రకటించారు. హరీశ్ రాజీనామాను జేబులో పెట్టుకోవాలని సిద్ధిపేటకు ఆయన పీడను వదిలిస్తానని చెప్పారు. నల్లా చట్టాలపై మోదీ మెడలు వంచిన చరిత్ర రైతులదని అన్నారు. కోడ్ ముగిసిన వెంటనే చక్కెర రైతులను ఆదుకుంటా మని చెప్పారు. కేసీఆర్ సవాళ్ల పైన నిలబడే వ్యక్తేనా అని ప్రశ్నించారు. అమరవీరుల స్థుపం కాడ కేసీఆర్ ముక్కు నేలకు రాయాలని అన్నారు. ఆర్మూర్ కు మున్సిపల్ కార్యాలయానికి రూ, 16 కోట్లు మంజూరు చేస్తామని చెప్పారు. ఒక్క అవకాశం జీవన్ రెడ్డికి ఇవ్వండని కోరారు. పసుపు బోర్డు రావాలంటే కాంగ్రెస్ గెలవాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.

# రామ మందిరానికి... తాళం వేస్తారా..?

(మొదటి పేజీ తరువాయి)



ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటామని ఆయన స్పష్టం చేశారు. ఎస్సీ వర్గీకరణకు కట్టబడి ఉన్నామని అన్నారు. ఇకపోతే అయోధ్యలో భవ్యరామమందిరం నిర్మాణం చేపట్టామని, దీనిని కాంగ్రెస్ బహిష్కరించిందని అన్నారు. రామాలయానికి తెలంగాణ నుంచే ద్వారం అందిందని గుర్తించారు. అయితే అయోధ్య కేసును తిరగ దోడాలని కూడా చూస్తోందని అన్నారు. ఇది మనకెంత అవమానమో గుర్తించాలని ప్రజలను మోడీ కోరారు. ఇది విరీకు సమ్మతమేనా అని ప్రశ్నించారు. అలాగే ఇంతకాలం ఆదానీ, అంబానీల జపం చేసిన కాంగ్రెస్ ఎన్నికలు రాగానే వారిగురించి మాట్లాడడం లేదని, వారి నుంచి ఎంత ముట్టచెప్పుకున్నారో చెప్పాలని డిమాండ్ చేశారు. ఇకపోతే రాష్ట్రంలో డబుల్ ఆర్ ట్యాక్స్ పేరుతో ప్రజలను దోచుకుంటున్నారని మండిపడ్డారు. ఇక్కడున్న ఒక ఆర్.. ట్యాక్స్ వసూలు చేసి, ఢల్లీలో ఉన్న మరో ఆర్ కు కప్పం కడుతోందని ప్రధాని మోదీ అన్నారు. వేములవాడ రాజన్న సన్నిధిలో జరిగిన సభలో మోదీ నిప్పులు చెరిగారు. బీజేపీ వేములవాడ సభలో కాంగ్రెస్, బిఆర్‌ఎస్‌పై ప్రధాని మోదీ చెలరేగిపోయారు. తెలంగాణ గట్టు విరీద తమ ప్రత్యర్థులిద్దరూ ఒక్కటేనని చాటడానికి ఉదాహరణలు, పంచ్‌లతో ప్రధాని మోదీ తనదైన శైలిలో విమర్శలు గుప్పించారు. కలెక్షన్లలో ట్రిపుల్ ఆర్ సినిమాని డబుల్ ఆర్ ట్యాక్స్ మించిపోయిందని ప్రధాని మోదీ నిప్పులు చెరిగారు. ట్రిపుల్ ఆర్ సినిమా వెయ్యి కోట్లు సాధిస్తే.. డబుల్ ఆర్ మాత్రం కొన్ని రోజుల్లోనే ఆ విలువను దాటేసిందన్నారు. డబుల్ ఆర్ టాక్స్ నుంచి తెలంగాణను విముక్తి చేయాలన్నారు. అవినీతి సిండికేట్‌లో బీఆర్‌ఎస్, కాంగ్రెస్ భాగస్వాములంటూ ప్రధాని మోదీ విమర్శలు గుప్పించారు. ఇందుకు రెండు ఉదాహరణలు చెప్పారు.. కాంగ్రెస్‌పై ఓటుకు నోటు ఆరోపణలు చేసిన బీఆర్‌ఎస్%-% అధికారంలో ఉన్నప్పుడు ఏం చేయలేక పోయిందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక కాళేశ్వరం స్కామ్‌పై చర్యలు తీసుకోవట్లేదని ప్రధాని మోదీ ఆరోపించారు. అందుకే అవినీతిలో కాంగ్రెస్, బిఆర్‌ఎస్ తోడుదొంగలని మోదీ విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ దేశంలో వ్యవసాయ, ఆర్థిక సంఘాలని అణచివేసిందని మోదీ అన్నారు. ప్రజల ఆశీర్వాదం తో ఐదవ పెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ అవతరిం చిందని.. 360 ఆర్టికల్ రద్దు, రక్షణ ఆయుధాలు దిగుమతి స్థాయి నుండి ఎగుమతి చేసే స్థాయికి ఎదుగామని వివరించారు. మే 13న తెలంగాణలో బీఆర్‌ఎస్, కాంగ్రెస్ పాపాలను కడిగి ఖతం చేయాలని కరీంనగర్, పెద్దపల్లి, ఆదిలాబాద్ బీజేపి అభ్యర్థులను గెలిపించాలని మోదీ కోరారు. ఈ మేరకు అబ్యర్థులను వేదికపై ప్రజలకు పరిచయం చేశారు. వీరిని గెలిపిస్తే నేరుగా తనకు మద్దతు తెలిపినట్లని అన్నారు. అలాగే ఇంటింటికి వెళ్లి మోడీ వచ్చి వెళ్లారని, తన నమస్కారం తెలిపి ఓటు అడగాలన్నారు. ఇప్పటి వరకు మూడు విడతల్లో జరిగిన ఎన్నికల్లో ఇండియా కూటమికి పరాభవమేనని ప్రధాని నరేంద్రమోదీ అన్నారు. మిగిలిన నాలుగు విడతల్లోనూ భాజపా, ఎన్డీయే కూటమి అభ్యర్థులను గెలిపించేందుకు ప్రజలు సన్నద్ధమయ్యారని చెప్పారు. కరీంనగర్ లోక్‌సభ స్థానంలో భాజపా అభ్యర్థి బండి సంజయ్ విజయం ముందే నిర్ణయమైం దన్నారు. ఇక్కడ ఎవరికీ తెలియని అభ్యర్థిని కాంగ్రెస్ పార్టీ బరిలోకి దింపిందని వ్యాఖ్యానించారు. సభ ప్రారంభానికి ముందు శ్రీరాజరాజేశ్వరస్వామిని మోదీ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. 'దక్షిణ కాశీ భగవానుడు శ్రీరాజరాజేశ్వరస్వామికి ప్రణామాలు. తెలంగాణ ప్రజల ఆశీర్వాదం కోసమే వచ్చాను. విరీ ఓటు వల్లే ఐదో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ అవతరించింది. కాంగ్రెస్ పాలనలో అన్ని రంగాలు దెబ్బతిన్నాయి. పదేళ్ల ఎన్డీయే పాలనలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో దూసుకెళ్తోంది. వ్యవసాయాన్ని ఆధునికీకరించి లాభసాటిగా మార్చాం. ఆ రంగంలో డ్రోన్లను ప్రోత్సహించాం. టెక్స్‌టైల్ పార్కులు ఏర్పాటు చేశాం. రైతులకు పెట్టుబడి సాయం అందించి ఆదుకుంటున్నాం. కరీంనగర్‌లో కాంగ్రెస్ ఓటమి ఖాయమైంది. ఇక్కడ భారాస ప్రభావం మచ్చుకైనా కనిపించట్లేదు. కాంగ్రెస్, భారాసలకు కుటుంబమే తొలి ప్రాధాన్యత భాజపా మాత్రం దేశానికే తొలి ప్రాధాన్యం ఇస్తుంది. 'కుటుంబం వల్ల కుటుంబం చేత కుటుంబం కోసం ఈ నినాదంతో ఆ రెండు పార్టీలు పనిచేస్తున్నాయి. భారాస, కాంగ్రెస్ రెండూ ఒకటే నాణెళినికి బొమ్మా బొరుసులాంటివి. అవి అవినీతి పార్టీలు. తెలంగాణ ప్రజల స్వప్నాన్ని కాలరాశాయి. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడితే ప్రజల కలలు సాకారమవుతాయని అందరూ భావించారు. కానీ రాష్ట్ర ప్రజల ప్రయోజనాలను తాకట్టుపెట్టి కుటుంబ లబ్ది కోసమే భారాస పనిచేసింది. స్వాతంత్ర్య తర్వాత కాంగ్రెస్ కూడా కుటుంబ ప్రయోజనాల కోసమే పనిచేసింది. వంశపారంపర్య రాజకీయాలతో దోపిడీ చేసింది. మాజీ ప్రధాని పీవీని కూడా ఆ పార్టీ అవమానించింది. ఆయన పార్థివ దేహాన్ని కాంగ్రెస్ కార్యాలయంలోకి అనుమతించలేదు. పీవీకి భారతరత్న ప్రకటించి భాజపా గౌరవించింది. దేశానికి ఆయన చేసిన సేవ ఎంతో ఉన్నతమైంది. పీవీ కుటుంబంలోని మూడు తరాల సభ్యులను కలిశాను. వారి నుంచి ఎన్నో విషయాలు తెలుసుకున్నా. అవినీతిలో కాంగ్రెస్, భారాసది ఫెవికాల్ బంధం. ప్రజల ముందు ఒకరిపై ఒకరు అవినీతి ఆరోపణలు చేసుకుంటారు. తెరవెనుక మాత్రం అవినీతి సిండికేట్‌గా మారుతారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కాళేశ్వరం ప్రాజెక్టులో కుంభకోణం జరిగిందని కాంగ్రెస్ ఆరోపించింది. అధికారంలోకి వచ్చాక ఆ అవినీతిపై దర్యాప్తు చేయట్లేదు. తెలంగాణ నుంచి ఢిల్లీ వరకు దేశవ్యాప్తంగా ఆర్‌ఆర్ ట్యాక్సుపైనే చర్చ జరుగుతోందని మోదీ అన్నారు. ఇక్కడి నుంచి నేరుగా హన్మకొండ సవిరీపంలోని మడికొండలో నిర్వహించాన సభలో ప్రధాని మోదీ మాట్లాడారు. లోక్ సభ ఎన్నికల్లో బీజేపీ విజయం వైపు దూసుకెళ్తోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఎన్డీఏ కూటమికే ప్రజలు పట్టం కట్టబోతున్నారని అన్నారు. దేశం తప్పుడు వ్యక్తుల చేతుల్లోకి వెళ్లొద్దన్నారు. కాకతీయ సామ్రాజ్య ప్రతీక వరంగల్.. కాంగ్రెస్, బీఆర్‌ఎస్ నుంచి ఈ నగరాన్ని కాపాడాలన్నారు. వరంగల్ గడ్డపై బీజేపీ జెండా ఎగరబోతోందని చెప్పారు. నాలుగో దశ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిచే సీట్లు చూడాలంటే భూతద్దం సరిపోదని ప్రధాని మోదీ అన్నారు. ఇండియా కూటమితో ఏడాదికో ప్రధాని మారుతారని చెప్పారు. ఏడాదికో ప్రదాని ఉంటే.. దేశం బాగుపడుతుందా? అని ప్రశ్నించారు. ఇండియా కూటమి అధికారంలోకి వస్తే దేశం ఆగం అవుతుందన్నారు. కాంగ్రెస్ ఎక్కడ ఉంటే అక్కడ సమస్యలు ఉంటాయన్నారు. కుంభకోణాలు, అవినీతికి కేరాఫ్ కాంగ్రెస్ అని విమర్శించారు.

## జూన్ 5న... కాంగ్రెస్‌లోకి 25 మంది బిఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు

(మొదటి పేజీ తరువాయి)

25 మంది బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లోకి వస్తారన్నారు. బీఆర్‌ఎస్ దుకాణం ఖాళీ అవుతుందన్నారు. బీఆర్‌ఎస్ నుంచి నామినేషన్ వేసిన ఆరుగురు ఎంపీ అభ్యర్థులు కాంగ్రెస్‌లోకి వస్తామని తనను సంప్రదించారన్నారు. డీ లిమిటేషన్ తర్వాత తెలంగాణలో 154 సీట్లు అవుతాయన్నారు. 154 సీట్లలో 125 సీట్లు కాంగ్రెస్ గెలుస్తుందని కోమటిరెడ్డి తెలిపారు. కవితను చూస్తే చాలా నవ్వొస్తోందని అన్నారు. కవిత బతుకమ్మ చుట్టూ తిరుగుతుంది అనుకున్నామని.. కానీ బతుకమ్మలో బ్రాందీ బాటిల్ పెట్టుకొని తిరుగుతుందని మేం గుర్తించలేదని కోమటిరెడ్డి అన్నారు. తలసాని శ్రీనివాస్ యాదవ్ కంటే శంకరమ్మకి తెలివి ఎక్కువ ఉందన్నారు. తలసాని మంత్రి ఎలా అవుతాడని ప్రశ్నించారు. బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్‌ని ఫుట్ బాల్ ఆడుకుంటానన్న తలసాని మంత్రి అయ్యి గొర్రెలు, బర్రెలు, చేపలు తిన్నాడన్నారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలతో క్యాంప్ పెట్టినప్పుడు మూడు రాత్రులు తాను కనీసం రూం నుంచి కాలు బయట పెట్టలేదన్నారు. కొందరు ఢిల్లీ వెళ్లి పైరవీలు చేసుకున్నారన్నారు. కానీ తాను మాత్రం ఎక్కడికీ వెళ్ళలేదని అన్నారు. కవిత వల్ల మన పరువు పోయిందని కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. లోక్ సభ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ ఒక్క సీటు కూడా గెలువదన్నారు. జూన్ 4 తర్వాత తెలంగాణ భవన్ క్లోజ్ అవుతుందన్నారు. . కేసీఆర్ సచ్చిన పాములాంటోడన్నారు. కేసీఆర్ బస్సు యాత్రతో వచ్చేది లేదు. సచ్చేది లేదని మంత్రి అన్నారు. ఈ ఎన్నికలు ఎంతో చాలా కీలకమన్నారు. రాముడి పేరు విరీద బీజేపీ రాజకీయం చేస్తోందని విమర్శించారు. పదేండ్లు ప్రధానిగా ఉండి.. రాముడి పేరు చెప్పి ఓట్లు అడుక్కునే పరిస్థితి వచ్చిందని మోడీకి పట్టిందని ఎద్దేవా చేశారు. రిజర్వేషన్లపై మోదీ తప్పుడు ప్రచారం చేస్తున్నారని మంత్రి ఫైరయ్యారు. ముస్లిం రిజర్వేషన్లు తొలగిస్తామని బీజేపీ నాయకులు మత కలహాలు రేపుతున్నారని మండిపడ్డారు. ఓట్ల కోసం బీజేపీ చిల్లర రాజకీయం చేస్తుందన్నారు. ఏడాదికి 2 కోట్ల ఉద్యోగాల ముచ్చట ఏమైందని ప్రశ్నించారు. జీఎస్టీ పేరుతో భారీ మోసం జరుగుతుందని చెప్పారు. అంబానీ, అదానీ చేతుల్లోనే దేశ సంపద ఉందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ 14 నుంచి 15 సీట్లు గెలుస్తుందని మంత్రి కోమటిరెడ్డి ధీమా వ్యక్తం చేశారు. బీజేపీ ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తోందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి విమర్శించారు. మూడోసారి మోదీ ప్రధాని అయితే దేశంలో ఇక ఎన్నికలు ఉండవన్నారు. మన దేశంలోనూ రష్యా, చైనా తరహా పాలన వస్తుందని సంచలన ఆరోపణలు చేశారు. రాజ్యాంగాన్ని మార్చి వాళ్లే పాలకులుగా ఉంటారని సంచలన వ్యాఖ్యలు చేశారు. 25 కోట్ల మంది ముస్లింల రిజర్వేషన్లు తీసేస్తామని ఎలా అంటారని బీజేపీకి కౌంటర్ వేశారు. వాళ్లంతా రోడ్ల విరీదకు వస్తే ఏం జరుగుతుందో తెలుసా అని హెచ్చరించారు. పదేళ్ల పాలనలో కేసీఆర్ కుటుంబం తెలంగాణను దోచుకుందని విమర్శించారు. ఈ రాష్ట్రంలో కేసీఆర్ శకం ముగిసిపోయిందని.. తెలంగాణ లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ మొత్తం 17 స్థానాలకుగానూ 14 సీట్లు గెలుచుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. తమ పార్టీ లక్ష్యం 15 స్థానాల్లో విజయం సాధించడమని, అయితే 14 స్థానాల్లో గెలుస్తామన్న నమ్మకం తమకు ఉందని తెలిపారు. జూన్ 5 తరువాత దేశంలో చాలా మార్పులు వస్తాయన్నారు.

## ఉచిత ప్రయాణం తప్ప... ఒక్క హామీ నెరవేరలేదు

(మొదటి పేజీ తరువాయి)



హామీని కూడా అమలు చేయలేదని తెలిపారు. రైతులను, యువకులను అందర్నీ కాంగ్రెస్ పార్టీ వంచించిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలు, 420 హామీలు ఇచ్చిందని, ఒక్క ఉచిత బస్సు మినహా ఏది కూడా నెరవేర్చలేదని మండిపడ్డారు. గత 15 రోజులుగా దిగ్విజయం గా కొనసాగుతున్న కేసీఆర్ బస్సు యాత్ర బుధవారం నాడు మెదక్ పార్లమెంటు పరిధిలోని నర్సాపూర్ చేరుకుంది. ఈ సందర్భంగా కేసీఆర్ మాట్లాడుతూ ఐదు నెలల్లోనే రాష్ట్రం ఇంత ఆగమాగం ఎందుకయ్యిందని ప్రశ్నించారు. రైతుబంధు కూడా రేపు రేపు వ్యవసాయం చేసినోళ్లకే ఇస్తారంట. పొలం దున్నినోళ్లకే ఇస్తారంట అని కేసీఆర్ అన్నారు. ఇంతకుముందు అట్ల వచ్చిందా ఇంతకుముందు అందరికి వచ్చింది కదా అని ప్రశ్నించారు. రైతుబంధు నాట్లు వేసేటప్పుడు ఇయ్యాలి.. కానీ కోతలు అయినయ్.. కల్లాలు అయినయ్ ఇప్పుడు రైతుబంధు వేస్తామని అంటారు. ఇంతకంటే జోక్ ఏమైనా ఉంటదా? అని అడిగారు. తల, తోక లేకుండా ఈ ప్రభుత్వం అనేక రకాలుగా తెలంగాణను నష్టపరుస్తుందని మండిపడ్డారు. కరెంటు కోతల కారణంగా హైదరాబాద్‌లో పరిశ్రమలు వెళ్లిపోయే, ఐటీ దెబ్బతినే పరిస్థితులు ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మంచినీళ్ల కోసం కోమటిబండ నుంచి నర్సాపూర్‌కు ప్రత్యేక లైన్ వేయించిన, కాళేశ్వరం ప్రాజెక్టుతో నర్సాపూర్ లింక్ కావాలని, శంకరంపేట నుంచి కాల్వలు తవ్వుతున్నారు. మల్లన్నసాగర్ నుంచి ఒక్కసారి నీళ్లు రావడం మొదల్కైతే.. నర్సాపూర్ బంగారు తునక అవుతుంది. దాన్ని ఇవాళ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తదనే నమ్మకం లేదు. ఆ కాల్వ పూర్తి కావాలి మల్లన్న సాగర్ నుంచి బ్రహ్మాండంగా నీళ్లు రావాలంటే ఎంపీగా వెంకట్రామిరెడ్డి గెలవాలి.' కేసీఆర్ తెలిపారు. మనందరం కలిసి యుద్ధం చేస్తే తప్ప ఈ ప్రభుత్వం నీళ్లు ఇచ్చేలా లేదని పేర్కొన్నారు. ఈ ప్రభుత్వం ఏ ఒక్క హామీ నెరవేర్చలేదు. ఇంకా నెరవేరుస్తదనే ఆశ లేదని అన్నారు. నర్సాపూర్‌ను కేసీఆర్ ఎన్ని రకాలుగా అభివృద్ధి చేసిండో విరీ అందరికీ తెలుసని అన్నారు. నర్సాపూర్ మున్సిపాలిటీకి 25 కోట్లు ఇచ్చిన వాటిని కూడా వాపస్ తీసుకెళ్తున్నారని తెలిపారు. గ్రామాల అభివృద్ధికి డబ్బులు ఇచ్చినం. వాటిని కూడా వాపస్ తీసుకెళు న్నారని చెప్పారు. కొల్చారం మండలంలో మల్లినాథ సూరి పేరు విరీద యూనివర్సిటీని పెడదామని అనుకున్నాం దాన్ని కూడా కాంగ్రెస్ ప్రభుత్వం చేసేలా లేదని వ్యాఖ్యానించారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు హల్దీవాగు విరీద, మంజీరా నది విరీద 10 చెక్‌డ్యామ్‌లు కట్టాం, దాని ద్వారా పంటలు పండిరచుకున్నాం. దాన్నంతా దెబ్బ తీసే పరిస్థితులు వస్తున్నాయని పేర్కొన్నారు. అంటే సాగు నీరు రాదు తాగునీరు రావు కరెంటు రాదు సంక్షేమం లేదు. ఏ ఒక్క హామీ నెరవేర్చలేదని అన్నారు. ఈ ప్రభుత్వం ప్రతి దానికి ఏదో కొండి పెట్టడం, తొండి పెట్టడం, అబద్ధాలు చెప్పడం చేస్తుందని మండిపడ్డారు. ఈ ఎన్నికల్లో బిఆర్‌ఎస్ గెలవాలని, మెదక్ ఎంపి అభ్యర్థిగా వెంకట్రామిరెడ్డిని మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ప్రధాని నరేంద్ర మోదీ ఎజెండాలో పేదల గోసలు, రైతుల బాధలుండవని బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ విమర్శించారు. నర్సాపూర్ రోడ్‌షోలో భాగంగా కార్నర్ విరీటింగ్‌లో మాట్లాడారు. మెదక్ పార్లమెంట్ బీఆర్‌ఎస్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డిని ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

## వైసీపీ మాఫియాకు... పక్కా ట్రీట్ మెంట్

**అన్నమయ్య మే 8(నిఘా న్యూస్):** పేదల వికాసం కోసం కాదు.. మాఫియా వికాసం లక్ష్యంగా వైసీపీ సర్కార్ పనిచేస్తుందని ప్రధాని నరేంద్ర మోదీ విరుచుకుపడ్డారు. ఆంధ్రప్రదేశ్‌లో డబుల్ ఇంజిన్ సర్కార్ రావాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. అన్నమయ్య జిల్లా కలికిరిలో జరిగిన బహిరంగ సభలో ప్రధాని మోదీ మాట్లాడారు. ఐదేళ్లలో రైతులు ఎక్కువగా ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. రాష్ట్రంలో మాఫియా రాజ్యం నడుస్తోందని.. వైసీపీ మంత్రులు గుండాగిరి చేస్తున్నారని విరుచుకుపడ్డారు. ఇక వారి ఆటలు సాగవని, వైసీపీ ప్రభుత్వానికి కౌంట్ డౌన్ మొదలయ్యిందని చెప్పారు. పోలవరం ప్రాజెక్టు నిర్మించడానికి రాష్ట్ర ప్రభుత్వం ముందుకు రాలేదని విమర్శించారు. జల్ జీవన్ మిషన్‌కు జగన్ సర్కార్ సహకరించలేదని ప్రధాని మోదీ నిప్పులు చెరిగారు. శాండ్ మాఫియాతో అన్నమయ్య డ్యామ్ కొట్టుకుపోయిందని గుర్తు చేశారు. రాయలసీమలో అపార ఖనిజ సంపద ఉందన్నారు. పర్యాటక రంగానికి అవకాశం ఉందని ప్రధాని మోదీ వివరించారు. పులివెందులలో అరటి రైతుల కోసం క్లస్టర్స్ ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. ఏపీకి బుల్లెట్ ట్రైన్ ఇస్తామని స్పష్టం చేశారు. గత పదేళ్లలో చేపట్టిన మంచి పనులను కాంగ్రెస్ పార్టీ రద్దు చేస్తానని చెబుతోందని ప్రధాని మోదీ గుర్తుచేశారు. రామమందిర నిర్మాణంపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును కూడా వెనక్కి తీసుకుంటానని చెబుతోందని మండిపడ్డారు. రామ మందిరానికి తాళం వేస్తానని అంటుందని ఆయన మండిపడ్డారు. కాంగ్రెస్ నేతలు దేశాన్ని విభజిస్తూ మాట్లాడుతున్నారు. గత పదేళ్లలో తమ ప్రభుత్వం చేపట్టిన పనులతో భారతదేశానికి గల్ఫ్ దేశాల్లో గౌరవం పెరిగిందని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. రాయలసీమలో సాగునీటి ప్రాజెక్టులు లేవు, యువత ఉపాధి కోసం వలస వెళ్తున్నారు. ఈ పరిస్థితి మారాలంటే ఆంధ్రప్రదేశ్‌లో డబుల్ ఇంజిన్ సర్కార్ రావాలి. నమ్మి అధికారంలోకి తెచ్చిన ప్రజలను వైకాపా మోసం చేసింది. ఐదేళ్లుగా ఏపీలో అభివృద్ధి లేదు. పేదల వికాసం కోసం కాదు.. మాఫియా వికాసం కోసం వైకాపా పనిచేసింది. వైకాపా ప్రభుత్వాని కి కౌంట్‌డౌన్ మొదల్కైంది. ఇసుక మాఫియా కారణంగా అన్నమయ్య డ్యామ్ కొట్టుకుపోయింది. పుంగనూరులో ఐదేళ్లుగా రౌడీ రాజ్యం నడుస్తోంది. ఎన్డీయే అధికారంలోకి వచ్చాక అన్ని మాఫియాలకు పక్కా ట్రీట్‌మెంట్ ఇస్తాం. ప్రతీ ఇంటికి తాగునీరు అందించేందుకు కేంద్ర ప్రభుత్వం అమలుచేస్తున్న జలజీవన్ మిషన్‌కు వైకాపా ప్రభుత్వం సహకారం అందించలేదు. ఐదేళ్లుగా రైతులు కూడా ఇబ్బందుల్లో ఉన్నారని అన్నారు. ఎన్డీయే ప్రభుత్వం వస్తే సాగునీటి ప్రాజెక్టులన్నీ త్వరితగతిన పూర్తవుతాయి. ఉపాధి కోసం వలస వెళ్లేవారిని అన్నిరకాలుగా ఆదుకుంటాం. గల్ఫ్‌కు వెళ్లే భారతీయులకు ఇప్పుడు గౌరవం పెరిగింది. తెల్లవాళ్లు, నల్లవాళ్లు అనే ఆలోచనతో కాంగ్రెస్ నేతలు ఉన్నారు. అధికారం కోసం ఆ పార్టీ దేశాన్ని విభజించి పాలించాలని చూస్తోందని మండిపడ్డారు.

## బిజెపి తొత్తు పార్టీలు టిడిపి, వైసిపిలను ఓడించాలి

(మొదటి పేజీ తరువాయి)

కార్పొరేటర్లు దోచుకోవడానికి ఆదివాసీ హక్కులను దెబ్బతీస్తున్న బిజెపి, దానికి తొత్తులుగా వ్యవహరిస్తున్న టిడిపి, వైసిపిని ఓడిరచి, ఆదివాసీ హక్కులను కాపాడే ఇండియా వేదిక అభ్యర్థులను గెలిపించాలన్నారు. ఆదివాసులకు ఉన్న ప్రత్యేక గ్రామసభ హక్కును తొలగించి, బాక్సైట్, హైడల్ పవర్ ప్రాజెక్టుల పేరుతో అదాని వంటి వారు ప్రవేశానికి అవకాశం కల్పించిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇండియా వేదిక అభ్యర్థులకు మద్దతుగా పాడేరులో ఐటిడిఎ కార్యాలయం నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు తొలుత ర్యాలీ నిర్వహించారు. అనంతరం జరిగిన సభలో ఆమె మాట్లాడుతూ కార్పొరేట్ల కోసం చట్టబద్ధమైన గ్రామ సభ హక్కును మోడీ ప్రభుత్వం గిరిజనులకు లేకుండా చేసిందన్నారు. అభివద్ధి పేరుతో భూములు లాక్కోవాలని చూస్తున్నారని వివరించారు. అటవీ ప్రాంతంలోని సహజ వనరులు, సంపదను కార్పొరేట్లు సర్వనాశనం చేయడానికి గిరిజన గుండెలపై కుంపటిలా కూర్చోవాలని చూస్తున్నారని అన్నారు. కోర్టు తీర్పును అడ్డం పెట్టుకొని జీఓ 3 ప్రకారం వంద శాతం ఉద్యోగ రిజర్వేషన్ అమలును అడ్డుపడిరది అన్నారు. ఉద్యోగాల కల్పనలో గిరిజనులు రిజర్వేషన్ సౌకర్యం కోల్పోతారాని ఆవేదన వ్యక్తం చేశారు. మోడీ ఆదివాసీ హక్కులపై దాడి చేస్తున్నారని, సినిమా చూపిస్తామంటుంటే తమ బతుకులు ఏమవుతాయోనని గిరిజనులు భయపడుతున్నారని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలు అమ్మేస్తుంటే, గిరిజనులకు రిజర్వేషన్లు వర్తించవని, ఉద్యోగ అవకాశాలు ఉండవని, ప్రభుత్వ ఉద్యోగాలను కాంట్రాక్ట్ ఉద్యోగులుగా మార్చుతుంటే ఆదివాసీ యువత భవిష్యత్ ఏంటని ప్రశ్నించారు. అటవీ ఉత్పత్తులకు కనీస మద్దతు ధర కల్పించేందుకు నిధులు విడుదల చేయడంలేదన్నారు. మణిపూర్ లో డబుల్ ఇంజన్ సర్కారు క్రిస్టియన్ గిరిజనులపై ఏడాదిగా దాడులకు దిగుతొందన్నారు. ఈ సభలో ఇండియా వేదిక బలపర్చిన అరకు లోక్ సభ సిపిఎం అభ్యర్థి పి. అప్పలనర్స, సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె.లోకనాథం, కిల్లో సురేంద్ర, సిపిఎం సీనియర్ నాయకులు సిహెచ్ నర్సింగరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి బి సత్యనారాయణ, కాంగ్రెస్ నాయకుడు వీరన్న పడాల్, ఆమ్ ఆద్మీ జిల్లా అధ్యక్షుడు గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్ భారతికి షర్మిల కౌంటర్

(మొదటి పేజీ తరువాయి)

ఆమె మాట్లాడారు. ఓడితే అరెస్టు తప్పదనే భయంతో అవినాష్‌రెడ్డి ఉన్నారని ఎంపీగా ఆయన గెలిస్తే నేరం గెలిచి నట్లేనన్నారు. కడపలో వైకాపా సింగిల్ ప్లేయర్ అంటూ ఇటీవల సీఎం జగన్ సతీమణి వైఎస్ భారతి చేసిన వ్యాఖ్యలపై షర్మిల మండిపడ్డారు. వాళ్లే అధికారంలో ఉండాలి. వాళ్లకు వ్యతిరేకంగా ఉన్నవాళ్లందరినీ నరికేయాలి. వాళ్లే సింగిల్ ప్లేయర్‌గా ఉండాలి.. భారతి స్ట్రాటజీ ఇదేనా గొడ్డలితో మిగతా వాళ్లనూ నరికేయండి. అప్పుడు విరీరే సింగిల్ ప్లేయర్. ప్రజలకు ఎంపీ అందుబాటులో ఉండాలంటే నాకు ఓటెయ్యండి. విరీ ఎంపీని జైలులో కలవాలంటే అవినాష్‌రెడ్డికి ఓటెయ్యండి. దేవుడు మా వైపే ఉంటాడు. గొడ్డలితో నరికే వాళ్ల వైపు కాదు' అని షర్మిల వ్యాఖ్యానించారు. ప్రధాని నరేంద్ర మోదీకి షర్మిల రేడియో గిఫ్ట్‌గా పంపారు. ఏపీ ప్రజల మన్ కీ బాత్ ఆయన వినాలని కోరారు. ఆయనకు రాష్ట్రంలో అడుగుపెట్టే అర్హత లేదని విమర్శించారు. ఏపీ ప్రజలకు ప్రధాని క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. పదేళ్లు రాష్ట్రాన్ని మోసం చేసి ఎన్నికల కోసం మళ్లీ కపట ప్రేమ చూపిస్తున్నారని తెలిపారు. 10 ఏళ్లలో మోదీ చేసిన మోసాలపై 10 ప్రశ్నలు సంధిస్తున్నట్లు షర్మిల చెప్పారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ ,తెలుగుదేశం అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడుతో పొత్తుపెట్టుని వైసీపీ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డితో ఏ పొత్తు లేదన్నట్టుగా సభల్లో ఆయనను దూషిస్తున్నారని షర్మిల విమర్శించారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ ఈ తిప్పలన్నీ కేవలం మైనారిటీ ఓటు బ్యాంక్ కోసం ఆయన చేస్తున్నారని ఆరోపించారు. అంటే హిందూ టీడీపీ బీజేపీ ఓటు బ్యాంక్ ఇన్సాక్టుగా చంద్రబాబు పొత్తుతో ఉండాలని. మిగతా మైనారిటీ ఓటు బ్యాంక్ అంతా జగన్ కార్నర్ చేసుకోగలిగితే, ఈ రెండు ఓటు బ్యాంక్‌లు మళ్లీ మోదీకే లబ్ది చేకూరాలన్నది ప్రధాని స్టాటజ్రీ అని షర్మిల వ్యాఖ్యానించారు. ప్రధాని మోదీ, ఆంధ్ర రాష్ట్ర ప్రజలు పిచ్చోలు కాదు ప్రజల గుండెచప్పుడు ఒకసారి వినండి అంటూ షర్మిల టేప్ రికార్డర్ ఆన్ చేశారు. మన్‌కీ బాత్‌లో మోదీ ప్రసంగిస్తుంటారని, ఈ విధంగా ఆయనకు చెబితే అర్థమవుతుందని తమకు అనిపించిందని ఆమె అన్నారు. ఏపీ మన్‌కీ బాత్ ఒకసారి ప్రధాని చెవిలో పడితే బాగుంటుందని ఆమె అన్నారు. ఆ చార్జ్ షీటు ప్రకారం ఏపీ ప్రజలకు లిఖితపూర్వంగా క్షమాపణ లేఖ రాసి రాష్ట్ర ప్రజల హక్కులన్నీ కాపాడతామని ఆఫిడవిట్ రాసిన తర్వాత ఆంధ్ర రాష్ట్రంలో అడుగు పెట్టాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తోందని షర్మిల అన్నారు.

## ఈనెల 11న.. ఎన్నికల ప్రచారం సమాప్తం

(మొదటి పేజీ తరువాయి)

దుకాణాలను రెండు రోజుల పాటు మూసివేయాలని సూచించింది. మే 11వ తేదీ సాయంత్రం ఆరు గంటల నుంచి 13వ తేదీ సాయంత్రం వరకు వైన్ షాపులు మూతబడనున్నాయి. ఈ రెండు రోజులను డ్రై డేగా ప్రకటించారు. తిరిగి మంగళవారం ఉదయం మద్యం షాపులు తెరుచుకునేందుకు అధికారులు అనుమతి ఇచ్చారు. మరోవైపు ఎన్నికల ఫలితాలు వెలువడే జూన్ 4న కూడా మద్యం దుకాణాలు బంద్ కానున్నాయి. ఇకపోతే ఎన్నికల ప్రచారం 11న సాయంత్రి ముగియనుంది. ఈ క్రమంలో మద్యం దుకాణాలు కూడా మూతపడనున్నాయి. దీంతో మద్యం ప్రియులు ముందుగానే అలర్ట్ అవుతున్నారు. మరోవైపు వేసవికాలంలో బీర్ల కొరత ఏర్పడిరది. చాలినన్ని బీర్లు దొరక్క మద్యం ప్రియులు అసంతృప్తి చెందుతున్నారు. డిమాండ్‌కు తగిన సప్లై లేకపోవడంతో చాలా చోట్ల వైన్ షాపులలో నో స్టాక్ బోర్డులు పెడుతున్నారు. ప్రభుత్వమే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని మద్యంప్రియులు కోరుతున్నారు. అయితే ఇదే అదనుగా చేసుకుని కొందరు కొన్ని చోట్ల అధిక ధరలకు అమ్ముతున్నారని వాపోతున్నారు.

# క్రిస్టియన్ల నుండే సేవాగుణం నేర్చుకున్నాను

### బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి




**ఉప్పల్, మే 8 (నిఘా న్యూస్):** బీర్ షెఫా అసెంబ్లీ ఆఫ్ గాడ్ చర్చ్ 35 వ వార్షికోత్సవ కార్యక్రమంలో రాగిడి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రిస్టియన్ సోదరులు సేవా కార్యక్రమాలు ఎక్కువగా చేస్తుంటారు. మిమ్మల్ని చూసే నేను సేవా కార్యక్రమాలు చేస్తున్నాను. ప్రపంచంలో అత్యుత్తమ వైద్య సేవలు అందిస్తున్నారు. చిన్నప్పుడు క్రిస్టియన్ కాన్వెంట్లో చదవాలని ఉండేది కానీ, జడ్పీహెచ్ఎస్ లో చదువుకున్నాను. మా అమ్మగారు మధుర ట్రస్ట్ పేరు మీద వేలాది మంది స్టూడెంట్స్ ని చదివించాను, వేలాది మందికి ఉచితంగా ఆపరేషన్లు చేయించాను,ఎన్నో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేశాను. ఉప్పల్ నియోజకవర్గ ప్రజలతో మమేకమై ఉన్నాను. ప్రభువు ఆశీస్సులతో ఎంపీగా పోటీ చేస్తున్నారు. క్రిస్టియన్ల ను చూసే, సేవాగుణం వచ్చింది గత 25 సంవత్సరాలుగా ప్రజాసేవలో ఉన్నాను అని వివరించారు. ఈ కార్యక్రమంలో చర్చి పాస్టర్ చర్చి ఫాస్టర్ నతానియేలు ప్రభాకర్ క్రిస్టియన్ సోదర సోదరీమణులు తదితరులు పాల్గొన్నారు.

# పడాలపల్లిలో మాజీ ఎమ్మెల్యే తూంకుంట ప్రచారం



**తూప్రాన్, మే 8 (నిఘా న్యూస్):** మెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపల్ పరిధిలోని పడాలపల్లిలో గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి నేతృత్వంలో మున్సిపల్ చైర్మన్ మామిండ్ల జ్యోతి ఆధ్వర్యంలో మెదక్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి నీలం మధుకు మద్దతుగా ప్రచారాన్ని భారీగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకులు గంగుమళ్ల ఎలక్షన్ రెడ్డి నాయకులు మామిండ్ల కృష్ణ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ అహర్నిశలు శ్రమిస్తుందని వారు ఇచ్చిన ఆరు గ్యారంటీలలో ఐదుంటిని అమలుపరిచి ఇచ్చిన మాటకు కట్టుబడి ఉన్నారని ఈ ఎంపీ ఎన్నికల్లో హస్తం గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. మేనిఫెస్టో ప్రకారం పనికి ఆహార పథకాన్ని అమలు చేస్తామని రైతులకు రుణమాఫీ ఎన్నికల తర్వాత చేస్తానని రేవంత్ రెడ్డి హామీ ఇచ్చాడని వారు ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ నంద్యాల శ్రీనివాస్, పల్లెర్ల రవీంద్ర గుప్తా, రవీందర్ రెడ్డి, శ్రీశైలం గౌడ్, జిన్నా భగవాన్ రెడ్డి, నాగరాజు గౌడ్, తాజా మాజీ సర్పంచ్ భగవాన్ రెడ్డి, మెట్టెల ఆంజనేయులు యాదవ్, రఘుపతి, జింక మల్లేష్, సర్గల నర్సింలు, ఉమర్, అనిల్, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మహామ్మాయి దేవాలయంలో పూజలు అన్న ప్రసాదం



**ఉప్పల్, మే 8 (నిఘా న్యూస్):** ఉప్పల్ శ్రీ శివశంకర మహామ్మాయి దేవాలయంలో చైత్ర మాస అమావాస్య సందర్భంగా శ్రీ మహామ్మాయి దేవి ప్రత్యేక అలంకరణ అనంతరం ప్రత్యేక పూజ నిర్వహించి అన్న ప్రసాద వితరణ జరిగింది. ఈ కార్యక్రమంలో దేవాలయ సభ్యులు ఉప్పోజి బలవంత చారి,బిక్ష పతి,రాజు గొపాల్ చారి,పల్లెర్ల గోపి, చోల్లెటి బ్రహ్మ చారి,పురుషోత్తం, శ్రీనివాస్, శ్రీధర్, గౌతమ్, శామీర్ పేట హనుమంతు రెడ్డి,పి.రమేశ్,క్రిష్టా రెడ్డి,బుత్కురి సాయి కుమార్ గౌడ్, సురేష్, మహేష్ చారి,పొతగొని నర్సింగ్ గౌడ్, అనిల్ రెడ్డి,రాం ప్రకాష్, రాజు,తురయి దాస్,రమేష్ చారి,గుముడెల్లి క్రిష్ణ, సంతోష్, సాయి, నర్సింగ్ రావు,మల్లేశ్,సుత్తి రెడ్డి,పాపయ్య గౌడ్,శివ కుమార్, అంజిరెడ్డి, ముదిగొండ రవి అంజిరెడ్డి,కృష్ణ,చారి,శ్రీనివాస్ రావు, బాల్ రాజు కృష్ణ,మొహన్,క్రిష్ణ రెడ్డి,పసుపునేటి రమేష్, ప్రశాంత్ కుమార్, పవన్ కుమార్,వెంకటేశ్,భవాని శంకర్,సాయిరాం,సంతోష్ కుమార్, అశోక్ గౌడ్,తదితర భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# చర్లపల్లి పారిశ్రామికవేత్తలతో కాంగ్రెస్ సమావేశం

### ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి




**చర్లపల్లి, మే 8 (నిఘా న్యూస్):** మల్కాజిగిరి పార్లమెంటు నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీత రెడ్డికి ఓటు వేసి గెలిపించాలని పలువురు కోరారు. పట్నం సునీత రెడ్డి గెలుపుతో పారిశ్రామిక వేత్తల అన్ని రకాల సమస్యలను పరిష్కారం అవుతాయన్నారు. కాంగ్రెస్ గెలుపు కోసం ఉప్పల్ నియోజకవర్గంలోని చర్లపల్లి పారిశ్రామిక వేత్తలతో ఆత్మీయ సమ్మేళనం బుధవారం జరిగింది. పారిశ్రామిక వేత్తల సమ్మేళనానికి ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి, కార్పొరేటర్ బొంతు శ్రీదేవి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో చర్లపల్లి ఇండస్ట్రియల్ ప్రెసిడెంట్ గోవింద్ రెడ్డి ఛైర్మెన్ రోషి రెడ్డి శ్రీధర్ రెడ్డి ,ధనపాల్ రెడ్డి సీత రామ్ రెడ్డి రాఘవ రెడ్డి కే.ఈ ప్రసాద్ కోర్డినేటర్ సురేందర్ రెడ్డి పాల్గొన్నారు.

# కూటమి అభ్యర్థుల విజయంతోనే అభివృద్ధి

### విశ్వ హిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు శ్రీనివాసరావు



**జగ్గంపేట, మే 8 (నిఘా న్యూస్):** రాష్ట్రంలో సైకో పాలనకు చరమగీతం పాడాలని ఉమ్మడి కూటమి అరకు పార్లమెంట్ బిజెపి అభ్యర్థి కొత్తపల్లి గీత, రంపచోడవరం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి మిరియాల శిరీషా దేవి లకు ఓటు వేసి గెలిపించాలని విశ్వ హిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మే 13 తేదీన జరగబోయే సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఏజెన్సీలో ప్రచారం నిర్వహించారు. అనంతరం బిజెపి అరకు పార్లమెంట్ అభ్యర్థి కొత్తపల్లి గీత మాట్లాడుతూ బిజెపి,టిడిపి,జనసేన కూటమితో కలిసి దేవీపట్నం మండలంలో విస్తృత ప్రచారం చేపట్టారు. వైయస్సార్ ప్రభుత్వం ప్రజలకు చేసిన అభివృద్ధి ఏమీ లేదని,మన్యంలో వైసీపీ పాలనలో గంజాయి రవాణా లో వైసీపీ నాయకులు ఆరితేరి పోయారన్నారు. మన్యంలో వనరులన్నింటిని వాళ్లకు అనుకూలంగా మార్చుకొని అక్రమర్జనలో ఆరితేరిపోయారన్నారు. కేంద్ర ప్రభుత్వం పునరావాస కేంద్రాల్లో అనేక సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించారని, పునరావాసం కాలనీలో అభివృద్ధి జరగాలంటే బిజెపి ప్రభుత్వం రావాలని, వైసీపీ ని ఓడించి బిజెపి అభ్యర్థులను గెలిపించాలన్నారు. అనంతరం ఎమ్మెల్యే అభ్యర్థి మిరియాల శిరీషాదేవి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ని అప్పుల ప్రదేశ్ గా మార్చిన వ్యక్తి ఎవరైనా ఉన్నారంటే ఒక్క వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని దుయ్యబట్టారు. మే 13వ తేదీన జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో పార్లమెంట్ స్థానానికి బ్యాలెట్ బాక్స్ లో మూడో నెంబర్ కమలం గుర్తుపై ఓటు వేసి,అసెంబ్లీ స్థానానికి బ్యాలెట్ బాక్స్ లో మూడో నెంబర్ సైకిల్ గుర్తు పై అమూల్యమైన ఓటు వేసి అత్యంత మెజారిటీతో గెలుపొందించాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి,టిడిపి, జనసేన నాయకులు కార్యకర్తలు, విశ్వ హిందూ ధర్మ పరిరక్షణ రామసేన సభ్యులు మామిడి అయ్యప్ప,తామర్ల రాంబాబు, ఇనకోటి బాపన్న దొర తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ను గెలిపించాలని సిపిఐ ప్రచారం



**వలిగొండ, మే 8 (నిఘా న్యూస్):** వలిగొండ మండలం గోపరాజుపల్లి గ్రామంలో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు కోసం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ సిపిఐ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ఇంటింటా ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు సలిగంజి బిక్షపతి మాట్లాడుతూ సోనియా గాంధీ రాహుల్ గాంధీ ప్రియాంక గాంధీ రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఆరు గారెంటీ పథకాలను అమలు చేశారని ఆయన అన్నారు. ఏది ఏమైనప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇండ్లు ఉచిత కరెంట్ బిల్లు అమలయ్యాయని రైతులకు రైతుబంధు వేశామని అన్నారు ఆగస్టు 15వ తేదీన రెండు లక్షల రుణమాఫీ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందని అన్నారు. అదేవిధంగా జిల్లా వ్యవసాయ కార్మిక కార్యదర్శి సలిగంజి వీరస్వామి మాట్లాడుతూ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని అత్యధిక మెజార్టీ గెలిపించాలని ఆయన అన్నారు. చూసినట్లయితే బిజెపి ప్రభుత్వం మతోన్మాది పార్టీ హిందువులను, క్రైస్తవులను, ముస్లింలను, బిజెపి పార్టీ అఘోర పరుస్తుందని మతోన్మాది బిజెపి మత కల్లోలాలు సృష్టించిన పార్టీ అని ఏది ఏమైనప్పటికి బిజెపి పార్టీని చిత్తుచిత్తుగా ఓడించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పుల్లగూర్ల లింగారెడ్డి మాజీ ఉపసర్పంచి ఏనుగుల ఐలయ్య కిసర్ల మహేందర్ రెడ్డి చిల్లర స్వామి పాలకూర్ల మల్లేశం వల్లమల్ల బిక్షపతి ఎర్ర భూపాలు సలిగంజి బిక్షపతి సలిగంజీ పృథ్వి సలిగంజి నరసింహ రుద్ర పెల్లి చిన్న గోరయ్య కట్ట మల్లేశం వల్లమల్ల రాజు కోమటిరెడ్డి పద్మా రెడ్డి పోలెబోయిన రాములు పులగూర్ల సత్తిరెడ్డి దొండ నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# మా నాన్న నామాను గెలిపించండి

**మధిర, మే 8 (నిఘా న్యూస్):** కారు గుర్తుపై ఓటేసి తన తండ్రి ఖమ్మం పార్లమెంట్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావుని గెలిపించాలని నామ కుమారుడు పృథ్వీ తేజ, అల్లుడు ముత్తవరపు వెంకటేశ్వరరావు కోరారు. బుధవారం మధిర మున్సిపాలిటీ లోని 4,13వ వార్డుల్లో ఇంటింటికి వెళ్లి వారు విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 30 ఏళ్లుగా జిల్లా రాజకీయాల్లో ఉంటూ ప్రజా సేవతో అందరివాడిగా ఉన్న నామ నాగేశ్వరరావుని మరోసారి గెలిపించి పార్లమెంట్ కు పంపించాలన్నారు. రాష్ట్ర%శీ%, జిల్లా ప్రజల గొంతుకను పార్లమెంట్ లో గట్టిగా వినిపించగల సమర్ధ నాయకుడు నామ నాగేశ్వరరావుని తెలిపారు. ఈ ప్రచార కార్యక్రమం లో పట్టణ పార్టీ అధ్యక్షుడు పల్లపోతు వెంకటేశ్వరరావు,నాయకులు మొండితోక జయకర్, సహకార సంఘం అధ్యక్షుడు బిక్కి కృష్ణప్రసాద్, మండల పార్టీ అధ్యక్షుడు రావూరి శ్రీనివాసరావు,పట్టణ పార్టీ కార్యదర్శి అరిగే శ్రీనివాసరావు, నాయకులు వాసిరెడ్డి నాగేశ్వరరావు, కౌన్సిలర్స్ అప్పారావు,ఇక్బాల్, వంకాయలపాటి నాగేశ్వరరావు, తాళ్లూరి హరీష్ బాబు, అబ్బూరి రామన్, వాసిరెడ్డి ప్రసాద్, తొగురు ఓంకార్, శ్రీనివాసరావు, ఆళ్ల నాగబాబు, జెవి రెడ్డి, వేల్పుల శివ, కపిలవాయి జగన్, బోగ్యం ఇందిర, బత్తుల శ్రీను, మామిళ్లపల్లి సతీష్, కొటారి రాఘవరావు, గుగులోతు కృష్ణ, అబ్దుల్ కూరేష్, ఈదర రాజశేఖర్ గోపి సహ పలువురు నాయకులు పాల్గొన్నారు.



# కుల సంఘాలకు భవనాలు ఇప్పించిన వ్యక్తిని




- విద్యార్థులకు సన్న బియ్యం పథకం పెట్టించాను
- కుల సంఘాల ఆత్మీయ సమావేశంలో ఈటల
- హాజరైన మాజీ మంత్రి కృష్ణ యాదవ్, బేతి సుభాష్ రెడ్డి

**రామంతపూర్, మే 8 (నిఘా న్యూస్):** రామంతపూర్ వంశరాజ్ సంఘ భవనంలో బిజెపి నాయకులు గడ్డం సాయికిరణ్ ఆధ్వర్యంలో బుధవారం కుల సంఘాల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి అభ్యర్థి ఈటల రాజేందర్ మాట్లాడుతూ మళ్లీ భారతదేశం పూర్వకాలంలో ఏ విశ్వగురు స్థానంలో ఉందో అదే విశ్వగురు స్థానం సాధించాలంటే మళ్ళీ మోడీనే ప్రధానమంత్రి కావాలి, ఇక్కడ ఓటు వేసి గెలిపిస్తే నరేంద్ర మోడీ ప్రధానమంత్రి అవుతారు. కాబట్టి వారి అండదండలు వారి సహకారం ఉంటాయి కనుక వారి వ్యక్తిగా ఇక్కడ నిలబడితే మీ ఆశీర్వాదంతో ఈ నియోజకవర్గంలో ఉన్న డ్రైనేజీ సమస్య, రోడ్ల సమస్య, ఫ్లైఓవర్లు, నీటి సమస్య ఇంకా ఎలాంటి సమస్య ఉన్నా తీర్చే బాధ్యత నాదని తెలిపారు. అలాగే మంత్రిగా పని చేసిన సమయంలో కుల సంఘాలకు ఆత్మ గౌరవ భవనాలు ఉండాలని చెప్పి 78 కుల సంఘాలకు ఆత్మగౌరవ భవనాలు నిర్మించుకునేందుకు హైటెక్ సిటీ , ఉప్పల్ బగాయత్ లో భూములు ఇప్పించడానికి కృషిచేసిన వ్యక్తిని, అలాగే ప్రభుత్వ హాస్టల్లో ఉంటున్న విద్యార్థులకు కడుపునిండా అన్నం దొరకాలని చెప్పి సన్నబియ్యం పథకం పెట్టించింది కూడా నేనే సామాన్య కుటుంబంలో ఎలాంటి సమస్యలు ఉంటాయో నాకు తెలుసు కాబట్టి, వారి అభివృద్ధికి కృషి చేసే బిడ్డగా మీ ఆశీర్వాదంతో నన్ను ఎంపీగా గెలిపిస్తారని ఆశిస్తున్నాను. సబ్బండ కులాల ఆత్మీయత అభిమానం నాకు దొరికినందుకు చాలా గర్వంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి సి.కృష్ణ యాదవ్, మాజీ ఎమ్మెల్యే భేతి సుభాష్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్ బండారు శ్రీవాణి, గడ్డం సాయికిరణ్, సంఘం సూర్యారావు, మల్లేష్ వంశరాజ్, సత్యం వంశరాజ్, కృష్ణ వంశరాజ్ వడ్డెర సంఘం ఉప్పర సంఘం సగర సంగం గంగపుత్ర సంఘం, ముదిరాజ్ సంఘం, గౌడ సంఘం, విశ్వ బ్రాహ్మణ, కుమ్మరి, రజక, మందుల, మహేంద్ర, మాల, మాదిగ, పద్మశాలి ఇతర కుల సంఘాల నేతలు పాల్గొన్నారు.



నరేంద్రమోడీని మూడోసారి ప్రధాని చేయాలనే సంకల్పంతో బుధవారం బోడుప్పల్ మున్సిపల్ పరిధిలోని పలు కాలనీలలో బిజెపి నేతలు ప్రచారం నిర్వహించారు. బిజెపికి మద్దతుగా లోక్ సభ అభ్యర్థుల విజయానికి ఆశీర్వాదం కోరే మహాజన్ సంపర్క్ - ఇంటింటికి బిజెపి కార్యక్రమంలో దాసరి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

*-బోడుప్పల్, మే 8 (నిఘా న్యూస్):*

# రాగిడిని గెలిపించాలని బిఆర్ఎస్ ప్రచారం

### ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**సైనిక్ పురి, మే 8 (నిఘా న్యూస్):** మల్కాజ్ గిరి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపు ఖాయమని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. సోమవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా కాప్రా డివిజన్ సాయి బాబా నగర్ బూత్ నంబర్ 35,36,37 లల్లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాల్గొని రాగిడి లక్ష్మారెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి నాలుగు నెలలు గడుస్తున్నా రాష్ట్రానికి చేసింది ఏమి లేదు అని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఐదు మాసాల్లోనే మంచినీటి కొరత, కరెంటు కోతలు మొదలయ్యాయని రైతుబంధు వేయడంలో పూర్తిగా విఫలమయ్యారని ఆరోపించారు. ఆసరా పెన్షన్లను నాలుగు వేలకు పెంచుదామని ప్రజలను మోసం చేశారని టిఆర్ఎస్ ప్రభుత్వం ఇస్తున్న 2016 రూపాయలు మాత్రమే ఇస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు బైరీ నవీన్ గౌడ్ బంక వెంకటేష్ దామోదర్, గౌస్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ లో చేరిన ఆరుట్ల లక్ష్మణ్



**కామారెడ్డి, మే 8 (నిఘా న్యూస్):** కామారెడ్డి జిల్లా తెరాస పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు ఆరుట్ల లక్ష్మణ్ బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేశారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ ఆధ్వర్యంలో లక్ష్మణ్ తెరాస కార్యకర్తలతో కలసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి మహమ్మద్ షబ్బీర్ అలీ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాధారంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా కామారెడ్డి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు ఆరుట్ల లక్ష్మణ్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా బారాస పార్టీలో అహర్నిషలు కష్టపడిన పార్టీ నాయకులు కార్యకర్తలకు కనీస మర్యాద విలువలు ఇవ్వడం లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి చేస్తున్న పథకాలను చూసి ఆకర్షితులై కామారెడ్డి మహమ్మద్ షబ్బీర్ అలీ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆరు గ్యారంటీలలో ఇప్పటివరకు ఐదు గ్యారంటీలు అమలు చేయడం జరిగిందని, చెప్పింది చెప్పినట్టుగా అమలు చేస్తున్నారని అందుకే బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందని తెలిపారు.

# గౌరారంలో కాంగ్రెస్ ప్రచారం



**మనోహరాబాద్, మే 8 (నిఘా న్యూస్):** మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలంలోని చెట్ల గౌరారంలో గడపగడపకు కాంగ్రెస్ నాయకులు మెట్టు బాలకృష్ణారెడ్డి శ్రీహరి ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. మెదక్ ఎంపీ. అభ్యర్థి నీలం మధును గెలిపించాలని మెదక్ గొంతుక ఢిల్లీ పార్లమెంటులో వినిపించాలంటే ముదిరాజ్ బిడ్డ నీలం మధుకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మెట్టు బాలకృష్ణారెడ్డి, శ్రీహరి గౌడ్, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేశారు.

# కామాక్షి పురంలో కార్పొరేటర్ ప్రచారం



**రామంతపూర్, మే 8 (నిఘా న్యూస్):** పార్లమెంటు ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా బుధవారం రామంతపూర్, కామాక్షి పురం బూత్ నంబర్స్ 313,314 బూత్ ల పరిధిలో అధ్యక్షులు కల్మ కళ్ళ లింగం, తమ్మలి రవి, వులు గొండ నారాయణ దాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో రామంతపూర్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి పాల్గొని మల్కాజ్గిరి పార్లమెంట్లో బిజెపి అభ్యర్థి ఈటల రాజేందర్ కు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో గడ్డం సాయికిరణ్ నాగరాజు దుర్గేష్ నరసింహ, కురుమూర్తి, శ్రీనివాస్, రాములు, మహిళా నాయకురాలు శీలం సుధా రాణి,రూప, పలుగుల అంజయ్య, దర్శనాల సుధాకర్, జట్టా సాయి ధీరజ్ తదితరులు పాల్గొన్నారు.



గంభీరావుపేట నర్మాల ప్రధాన రహదారి వెంట రోడ్డు పక్కనే చెత్త వేస్తున్నారు. రోడ్డు కిరువైపులా చెత్త విస్తరాకులు పాత బట్టలు చికెన్ మటన్ సెంటర్లలోని వ్యర్థాలు ఇక్కడ పారబోస్తున్నారు. పంచాయతీ సిబ్బంది ప్రతిసారి తొలగిస్తున్న కొంతమంది మళ్ళీ వేస్తున్నారు. పలుసార్లు అవగాహన కల్పిస్తున్న ఎవరు పట్టించుకోవడం లేదు. అధికారం చర్యలు తీసుకోవాలని పలువురు కోరారు.

*–గంభీరావుపేట, మే 8 (నిఘా న్యూస్):*

## పదేళ్లలో దళితులకు అన్యాయం చేసిన బిజెపి



**సిద్దిపేట, మే 8 (నిఘా న్యూస్):** మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ కు ఓటు వేసి బారి మెజారిటీతో గెలిపించాలని, సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సి సెల్ విభాగం అధ్యక్షుడు కొమ్ము విజయ్ కుమార్, ఆపార్టీ తెలంగాణ రాష్ట్ర ఇండియన్ నేషనల్ ట్రేడ్ యూనియన్ ఫెడరేషన్ అధ్యక్షుడు వడ్ల కొండ రవీందర్ గౌడ్ కోరారు. బుధవారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గం కొండపాక మండల కేంద్రంలో వారు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలసి ఇంటింటా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా కొమ్ము విజయ్ కుమార్ మాట్లాడుతూ పదేళ్లుగా కేంద్రంలో అధికారం ఉన్న బీజేపి ప్రభుత్వం హరిజన,గిరిజన కులాలకు అన్యాయం చేసి అభివృద్ధికి దూరం చేసిందని అన్నారు. అలాంటి బీజేపి పార్టీని తెలంగాణ రాష్ట్రంలో బొందపెట్టే అవకాశం ఇప్పుడొచ్చిందని అన్నారు. చేతిగుర్తుకు ఓటేసి నీలం మధు ముద్దిరాజ్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించి కేంద్రంలో రాహుల్ గాంధీని ప్రధాన మంత్రిని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎన్ ఎస్ యూ ఐ జిల్లా కార్యదర్శిలు కొమ్ము బాను చందు కుంచెం రవి, కోడెల శ్రిని వాస్ లక్ష్మణ్ ముస్తాల రఘు తదితరులు పాల్గొన్నారు.

## డబిల్పూరులో బిజేపి ఇంటింటి ప్రచారం





**మేడ్చల్, మే 8 (నిఘా న్యూస్):** మేడ్చల్ మండలం డబిల్ పూర్ గ్రామంలో బిజెపి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మల్కాజ్గిరి పార్లమెంట్ బిజెపి అభ్యర్థి ఈటెల రాజేందర్ కోడలు షమిత పాల్గొని ఈటలను భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సమస్యలు తెలిసిన నాయకుడు, ఎల్లప్పుడు ప్రజలతోనే ఉండేటటువంటి ఈటలను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. దేశంలో మరోసారి నరేంద్ర మోడీ ప్రధానమంత్రి కాబోతున్నారని వారి నాయకత్వంలో దేశం మరింత అభివృద్ధి పథంలో దూసుకెళ్తుందని దేశం బాగుండాలంటే ప్రతి ఒక్కరు బిజెపికి ఓటు వేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నందా రెడ్డి మాజీ జెడ్పిటిసి శైలజ, కార్తీక్ రెడ్డి అశోక్ ,వాణి విశ్వశాంతి పుష్పలత,కుమార్ రుమన్ ,రవి, సత్య నారాయణ, అశోక్, గిరిబాబు, తలారి బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఉరుములు మెరుపులతో వర్షం

### ఒక్కసారి చల్లబడ్డ వాతావరణం

### ఊపిరి పీల్చుకున్న జనాలు



గంభీరావుపేట, మే 8 (నిఘా న్యూస్): గంభీరావుపేట మండల కేంద్రంతో పాటు పలు గ్రామాలలో బుధవారం సాయంత్రం ఈదురు గాలులు ఉరుములు మెరుపులతో కూడిన వర్షం పడింది. ఉదయం నుండి సాయంత్రం వరకు ఎండ దంచి, సాయంత్రం ఒక్కసారిగా వర్షం పడడంతో ఒక్కసారిగా వాతావరణం చల్లబడటంతో జనాలు ఊపిరి పీల్చుకున్నారు. కొనుగోలు కేంద్రాలలో దాన్యం తడవకుండా రైతులు నానా తంటాలు పడ్డారు. టార్పాలిన్లు ధాన్యం కుప్పలపై కప్పారు. ఈ అకాల వర్షాలు రైతులకు తీవ్ర నష్టాన్ని మిగులు చుతున్నాయని తడిసిన ధాన్యాన్ని మద్దతు ధరకు కొనుగోలు చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

## భైంసాలో ఆర్ఎంపీ నూతన కార్యవర్గం



**భైంసా, మే 8 (నిఘా న్యూస్):** మండల ఆర్ఎంపీ, పీఎంపీ కార్యవర్గాన్నిపట్టణ కేంద్రంలో బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా అర్జున్ ఉపాధ్యక్షులుగా సునీల్ ప్రధాన కార్యదర్శిగా సాయికుమార్ కోశాధికారిగా తుకారం, సహాయ కార్యదర్శులుగా రాజు, శంకర్, సలహా సభ్యులుగా విజయ్ కుమార్, అశోక్, గణపతి,భోజ రెడ్డి, కపిల్,తదితరులను ఎన్నుకోవడం జరిగింది. కార్యక్రమానికి డివిజన్ అధ్యక్షులు మోహన్ కార్యదర్శి సాగర్ కుబీర్ మండల అధ్యక్షులు గంగాధర్,కార్యదర్శి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్యం గెలిపించండి

### పాలకుర్తి కాంగ్రెస్ ఇంచార్జీ ఝాన్సీ రెడ్డి



**దేవరుప్పుల, మార్చి 8 (నిఘా న్యూస్):** పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో దేవరుప్పుల మండలం,కడవెండి గ్రామంలో విస్తృతంగా పర్యటించి వరంగల్ పార్లమెంట్ ఎంపి అభ్యర్థి కడియం కావ్య గెలుపే లక్ష్యంగా ఓటునభ్యర్థించిన పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సి రెడ్డి. ఈ సందర్భంగా మహిళలు కోలాటలు ఆడుతూ ఘనంగా స్వాగతించారు. వాడవాడలా తిరిగి ఓటునభ్యర్థించింది. అనంతరం మహిళలతో కలిసి కోలాటాలు ఆడారు.పిల్లలతో కలిసి ఫోటోలు దిగారు.ఝాన్సి రెడ్డి మాట్లాడుతూ పాలకుర్తి నియోజక వర్గం అంటేనే పోరాటాల గడ్డఅని,మరి అలాంటి పోరాటాల గడ్డమీద పుట్టిన వారసత్వాలు కూడా పోరాటాలు చేస్తారని,అందుకు అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యేగా యశస్విని గెలిచి నిరూపించిందని ఆమె తెలిపారు. అందరి సహకారంతో ప్రజలకు సేవ చేసే భాగ్యం కలిగిందని,మన నియోజకవర్గన్నీ అన్ని విధాలుగా అభివృద్ధి చేసే బాధ్యత నాదని,మీ అందరికి అండగా ఉంటానని, నియోజకవర్గాన్ని అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్తానని హామీ ఇచ్చారు.కళ్ళబొల్లి మాటలు చెప్పే ప్రతిపక్షాల మాటలు నమ్మకండని, కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుకు ఓటు వెయ్యండని, రాహుల్ గాంధీని దేశ ప్రధానిగా గెలిపించే బాధ్యత మనందరిదని,కాంగ్రెస్ ప్రభుత్వంతోనే దేశ అభివృద్ధి సాధ్యమని పేర్కొన్నారు, అన్ని రకాలుగా రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకుంటున్నామని, కేంద్రంలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వమే అధికారంలోకి వస్తే దేశాన్ని కూడా అభివృద్ధి చేసుకుంటామని, కడియం కావ్య రెండో నెంబర్ చేతి గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీ అందించండని,రాబోయే ఎన్నికల్లో పల్లెపల్లెన కాంగ్రెస్ జెండా ఎగరాలని,మీరూ అందరూ కలిసికట్టుగా కష్టపడండని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నల్ల శ్రీరాములు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కాసారపు ధర్మా రెడ్డి, ఉప్పుల సురేష్ బాబు,బోనగిరి యాక స్వామి, ఓడ పెల్లి రవీందర్,తోట కూరి పాండు కృష్ణ,రెడ్డి రాజుల రమేష్,మోలుగూరి రమేష్, పులి గిల్ల వెంకన్న,బీసీ,ఎస్టీ సెల్ అధ్యక్షులు కాడబోయిన గణేష్, ఇనుముల నాగరాజు, దావేర అనిల్,గ్రామ శాఖ అధ్యక్షుడు రాంబాబు, మాసం పెల్లి మహేందర్,లీనా రెడ్డి,వరికెలా రతన్ జీ,రాజేందర్, సోమనర్సయ్య,మండల మహిళా అధ్యక్షురాలు మాలతి రెడ్డి,సీనియర్ నాయకులు,పార్టీ ముఖ్యనాయకులు, యూత్ నాయకులు మహిళ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అణగారిన ప్రజల్లో వెలుగులు బీఎస్పీ తోనే సాధ్యం

### వరంగల్ బీఎస్పీ అభ్యర్థి పంజా కల్పన



**దేవరుప్పుల, మార్చి 8 (నిఘా న్యూస్):** దేవరుప్పుల భారతదేశానికి స్వాతంత్రం లభించి 76 ఏళ్లు పూర్తవుతున్న ఇప్పటికీ బహుజనుల బ్రతుకులు మారలేదని వరంగల్ పార్లమెంట్ బీఎస్పీ ఎంపీ అభ్యర్థి పంజా కల్పన అన్నారు. దేవరుప్పుల మండలంలోని కామారెడ్డిగూడెం బస్టాప్ వద్ద డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి, షేక్ బంధగీ స్థూపానికి పూలమాలవేసి నివాళులర్పించారు.అనంతరం మండల కేంద్రంలోని ఇంటింటి ప్రచారం నిర్వహించి పోస్టల్ బ్యాలెట్ నమూనాలోని 3వ, నెంబర్ పై ఉన్న ఏనుగు గుర్తుకు ఓటేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బానిస బ్రతుకులు మారాలన్నా అణగారిన బ్రతుకుల్లో వెలుగులు ఉండాలన్నా అది బహుజన్ సమాజ్ పార్టీతోనే సాధ్యమౌతుందని,రాజ్యాంగం సరిగ్గా అమలు కావడం లేదని, ధనికులు పెత్తందారులుగా మారి పేదల కష్టాన్ని జలగల్లా పీలుస్తున్నారని,ఉపాధి, మౌలిక వసతులు కల్పించడంలో గత పాలకులు విఫలమయ్యారని, పేదల బతుకులు మారి సమాజంలో సమానత్వం ఏర్పడాలంటే మే 13న జరిగే పార్లమెంట్ ఎన్నికలలో మీ అమూల్యమైన ఓటు ఏనుగు గుర్తుపై వేసి బహుజన్ సమాజ్ పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీఎస్పీ మండల అధ్యక్షుడు చింత గణేష్,నియోజకవర్గ కోశాధికారి చింత ప్రసాద్, సీనియర్ నాయకులు భాషిపాక కుమార్, ఎడవల్లి రాము, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై పోరాడే వారిని గెలిపించాలి





### సిపిఎం మండల కార్యదర్శి ఏర్పుల నరసింహా

**అబ్దుల్లాపూర్ మెట్, మే 8 (నిఘా న్యూస్):** ప్రజా సమస్యలపై, కార్మికుల సమస్యలపై గుంతెత్తి మాట్లాడే కమ్యూనిస్టులను గెలిపించాలని, జాతీయ ఉపాధి హామీ పథకాన్ని రక్షించుకోవాలంటే బీజేపీ ప్రభుత్వాన్ని ఓడించాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఏర్పుల నరసింహ అన్నారు. బుధవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మండల పరిధిలోని లష్కర్ గూడ గ్రామంలో ఉపాధి కూలీలను సందర్శించి మాట్లాడారు .కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జాతీయ ఉపాధి హామీ పథకాన్ని ఎత్తివేయడం కోసం అనేక ప్రయత్నాలు చేస్తున్నారు. దాంట్లో భాగంగానే గతంలో పనులు ప్రారంభమైనప్పుడు ఎండకు పనిచేయకుండా టెంటు, చంటి పిల్లలను పట్టుకోవడానికి మనుషులను, గడ్డపార మోన పెట్టుకోవడానికి 60 రూపాయలు, ఎండాకాలంలో ప్రతి గ్రూపుకు 30 రూపాయలు ఇచ్చేవారు. ఇప్పుడు సౌకర్యాలను కూడా తీసివేసినా మోడీ ప్రభుత్వం కుట్ర చేస్తుంది. అందువలన యూపీఏ ప్రభుత్వం కమ్యూనిస్టుల సహకారంతో తీసుకొచ్చిన ఉపాధి హామీ పథకాన్ని తీసేయాలని చూస్తున్న బిజెపి ప్రభుత్వానీ ఓడించాలని అన్నారు.భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గంలో సిపిఎం పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మహమ్మద్ జాంగిర్ ను గెలిపించాలని చట్టసభల్లో ప్రజా సమస్యల పైన , కార్మికుల సమస్యల పైన గొంతు ఎత్తి మాట్లాడే కమ్యూనిస్టులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు గుండె శివకుమార్, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

# పదేళ్లలో రైతులను నిండా ముంచిన బిజెపి



**సిద్దిపేట, మే 8 (నిఘా న్యూస్):** నిరంతరం రైతుల సంక్షేమం కోసం పాటుపడి పని చేసే ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమేనని సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ రాష్ట్ర కో ఆర్డినేటర్ నాయిని నర్సింహారెడ్డి, మెదక్ పార్లమెంటు నియోజక వర్గ ఇంఛార్జి ముదిగొండ శ్రీనివాస్ లు అన్నారు. బుధవారం సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో నర్సింహారెడ్డి మాట్లాడుతూ అన్నారు. వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో రైతులందరూ కాంగ్రెస్ పార్టీని గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నారని, గత పది సంవత్సరాలుగా కేంద్రంలో అధికారం ఉన్న బిజెపి, తెలంగాణ రాష్ట్రంలో బీఆరెస్ పార్టీలు రైతులకు చేసింది ఏమీ లేదన్నారు. కుల రాజకీయాలను ప్రోత్సహించిన టిఆర్ఎస్ పార్టీకి గత అసెంబ్లీ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పినట్లు బీజేపి కొనసాగిస్తున్న మత రాజకీయాలకు ప్రజలు తగిన గుణపాఠం చెప్పే రోజులు దగ్గరపడ్డాయని అన్నారు. కుల మత రాజకీయాలతో అధికారంలోకి రావాలని చూస్తున్న బీజేపి, బీఆరెస్ పార్టీలకు ఓటు వేయొద్దని కోరారు. ఉమ్మడి జిల్లాలో అన్ని వర్గాల అభివృద్ధిని కాంక్షించే కాంగ్రెస్ పార్టీ మెదక్ పార్లమెంటు అభ్యర్థి నీలం మధుకు ఓటు వేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు బాల కృష్ణారెడ్డి, నాయకులు తిర్మల్ రెడ్డి, కొండము శ్రీనివాస్ రెడ్డి ఎద్దు రాజయ్య యాదవ్ , పీ. సత్యనారాయణ గౌడ్, బోయ ఎల్లయ్య, జనార్దన్ రెడ్డి, వట్టిపల్లి రాజిరెడ్డి, రాజేశం గౌడ్, మహిపాల్ రెడ్డి, మానిండ్ల రాజు, జనార్దన్ రెడ్డి.

# కాంగ్రెస్ పాలనలోనే దేశం సుభిక్షం

### జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు ఏర్పుల మల్లేశం



**సిద్దిపేట, మే 8 (నిఘా న్యూస్):** దేశం షుబిక్షంగా ఉండాలంటే కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని, సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి అనంతుల నరేందర్, జిల్లా కాంగ్రెస్ పార్టీ కమిటీ ఉపాధ్యక్షుడు ఏర్పుల మల్లేశం, కొండపాక మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వాసరి లింగారావు, అన్నారు. ఈ సందర్భంగా బుధవారం వారు కార్యకర్తలతో కలసి కొండపాక మండలంలో చేపట్టిన ఇంటింటి ప్రచారంలో ఇలా కొరినారు. రాహుల్ గాంధీని ప్రధానమంత్రిగా చేపడితే దేశప్రగతి ప్రపంచానికి ఆదర్శంగా నిలిచేందుకు కృషి చేస్తారని అన్నారు. అందుకు చెయ్యి గుర్తుకు ఓటు వేసి నీలం మధు ముద్దిరాజ్ ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు దుద్దెడ మాజీ సర్పంచ్ మహదేవ్ గౌడ్, మంచాల శ్రీనివాస్ కొమ్ము మల్లికార్జున్ కొండపాక గ్రామ ఉపసర్పంచ్ అరే భాస్కర్, పంజ అఖిల్ యాదవ్, శ్రీనివాస్ గౌడ్,సాలయ్య, శ్రీకాంత్ గౌడ్ దోమల ఐలయ్య, భాస్కర్ గౌడ్, కనకరావు,రాజ్ కుమార్,సుధాకర్ చారి మహేష్ కర్ణాకర్ రాజు, సూరి రాజేష్, తిరుపతి కృష్ణమూర్తి, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.



మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మదినం సందర్భంగా చొప్పదండి కురుమ సంఘం నేతలు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ఒగ్గు మల్లేశం,కదారి అయిలయ్య సలహాదారులు ఎల్కపెల్లి లచ్చయ్య ప్రధాన కార్యదర్శి కోరె గట్టయ్య సంయుక్త కార్యదర్శి పల్ల మల్లిక్ కోశాదికారి దానే ఓదెలు యువత ఉపాధ్యక్షులు ఎల్లమ్మల కృష్ణంరాజు తదితరులు పాల్గొన్నారు.

*–చొప్పదండి, మే 8 (నిఘా న్యూస్):*

## సుబ్రమణ్యం నగర్ లో ఎమ్మెల్యే పర్యటన



**సైనిక్ పురి, మే 8 (నిఘా న్యూస్):** డాక్టర్ ఏ ఎస్ రావు నగర్ డివిజన్ పరిధిలోని సుబ్రమణ్యం నగర్ లో బుధవారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పర్యటించారు. మంగళవారం రాత్రి కురిసిన వర్షానికి డ్రైనేజీ పొంగి ఇంట్లోకి రావడంతో ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి గారు అన్నారు. ఈ రెండు రోజులు వర్షాలు కురిసే అవకాశం ఉందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కరెంటు స్తంభాలకు దూరంగా ఉండాలని ఆయన సూచించారు.వెంటనే ఈ ఈ తో మాట్లాడి సమస్య పరిష్కారం అయ్యేలా కృషి చేయాలని అధికారులను ఆదేశించారు.డ్రైనేజీ వ్యవస్థ ద్వారా ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారని ఆయన తెలిపారు. ఉప్పల్ నియోజకవర్గ ప్రజలు రెండు రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొన్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, డివిజన్ అధ్యక్షులు కాసం మహిపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కుమార స్వామి రాజీ రెడ్డి ,రహీమ్ సాయి రెడ్డి, కాలనీ వాసులు నాగేందర్, శ్రీహరి గౌడ్ ,దాసు రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ బిజెపిపై ప్రజలకు నమ్మకం పోయింది

### మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



**దేవరుప్పుల, మార్చి 8 (నిఘా న్యూస్):** దేవరుప్పుల మండలంలోని చౌడుర్, సింగరాజు పల్లి గ్రామాలలో బీఆర్ఎస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశంలో పాల్గొని పార్టీ శ్రేణులకు దిశ నిర్దేశం చేసిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు. ఈ సందర్భంగా మాజీ మంత్రి ఎర్రబెల్లి మాట్లాడుతూ కాంగ్రెస్, బిజెపి పార్టీలపై ప్రజలకు నమ్మకం పోయిందని, రాబోయే కాలం బిఆర్ఎస్ పార్టీదే అని, బిఆర్ఎస్ ప్రభుత్వంలోనే రైతులు సంతోషంగా ఉన్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన హామీలు నెరవేర్చక కల్లబొల్లి మాటలు చెబుతున్నారని, ఎన్నికల సాకుతో కొత్త నాటకం ఆడున్నారని, బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధిని ప్రజలకు వివరిస్తూ వరంగల్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి డా.మారేపల్లి సుధీర్ కుమార్ ని భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ శాసన సభాపతి సిరికొండ మధుసూదనాచారి, జిల్లా బిఆర్ఎస్ నాయకుడు పల్లా సుందర్ రాంరెడ్డి, ఎంపిపి బస్వ సావిత్రి మల్లేశం, పిఏసిఎస్ చైర్మెన్ లింగాల రమేష్ రెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షులు మేకపోతుల నరసింహ, మాజీ సర్పంచ్ కొమ్ము రాములు, రచ్చ ఎల్లప్ప, కత్తుల. సోమిరెడ్డి, అన్నారపు యాదగిరి, ఆయా గ్రామాల అధ్యక్షులు, ప్రజా ప్రతినిధులు,బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## పిడుగు పాటుకు ఆవు మృతి



**దేవరుప్పుల, మార్చి 8 (నిఘా న్యూస్):** దేవరుప్పుల మండలం సింగరాజు పల్లి గ్రామంలో బోయిని సోమయ్య కు చెందిన ఆవు బంజర స్టేజి సమీపంలో వారి వ్యవసాయ బావి వద్ద సాయత్రం కురిసినా అకాల వర్షంతో పాటుగా పిడుగు గురై మృతి చెందింది. ప్రభుత్వం ఆర్థిక సహాయం చేసి ఆదుకోవాలని బాధితుడు కోరారు.

## కాంగ్రెస్ తోనే పేదలకు న్యాయం



**కీసర, మే 8 (నిఘా న్యూస్):** కాంగ్రెస్ తోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని కాంగ్రెస్ పార్టీ దమ్మాయిగూడ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు దుర్గ ప్రసాద్ అన్నారు. బుధవారం కాంగ్రెస్ పార్టీ మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ దమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిధిలోని 17వ వార్డులో విస్తృతంగా ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాగరాజ్ రెడ్డి,సంజీవ్ రెడ్డి చన్ద్రాయ, శ్రీనాథ్ గౌడ్, భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ జన్మదిన సందర్భంగా కరీంనగర్ లోని తన నివాసంలో కరీంనగర్ పార్లమెంట్ కో ఇంచార్జ్ కొండూరి గాంధీ కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. రానున్న రోజుల్లో ఉన్నత పదవులు చేపట్టాలని పేద ప్రజలకు అండగా ఉండాలని ఉప ముఖ్యమంత్రి కావాలని పొన్నం ప్రభాకర్ గౌడ్ ను కొండూరు గాంధీ ఆశీర్వదించారు.

*-గంభీరావుపేట, మే 8 (నిఘా న్యూస్):*

## బీజెపిలో చేరిన రజక సేవా సంఘం నేతలు

### నాగారం మున్సిపల్ చైర్మన్ చంద్రారెడ్డి



**కీసర, మే 8 (నిఘా న్యూస్):** నాగారం మున్సిపల్ చైర్మన్ చంద్రారెడ్డి ఆధ్వర్యంలో బీజేపీ అభ్యర్థి ఈటెల సమక్షంలో నాగారం లోని అన్నంరాజు రజక సేవా సంఘం సభ్యులతో బీజెపిలో చేరారు. ఈ కార్యక్రమంలో అన్నంరాజు మహేష్, అధ్యక్షుడు, అన్నంరాజు రవికుమార్ ప్రధాన కార్యదర్శి,అన్నంరాజు గణేష్, కోశాధి కారి, అన్నంరాజు రాములు, నర్సింహ వెంకటేష్ హరిబాబు,కృష్ణ,సునీల్, శ్యామ్ రఘు తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో వ్యక్తి ఆత్మహత్య



**లోకేశ్వరం, మే 8 (నిఘా న్యూస్):** అనారోగ్యంతో బాధపడుతూ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన బుధవారం లోకేశ్వరం మండలంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం లోకేశ్వరం మండలంలోని సాద్ధం గ్రామానికి చెందిన ఉమ్మేడ నగేష్ (51) కొన్నాళ్లుగా అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రులు తిరిగిన తగ్గక పోవడంతో జీవితంపై విరక్తి చెంది పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు మృతిని కుమారుడు ఉమ్మెడ రాకేష్ ఫిర్యాదు మేరకు ఏఎస్ఐ దిగంబర్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## పకడ్బందీగా భద్రతా ఏర్పాట్లు

### జిల్లా ఎస్పీ తుహీన్ సిన్హా




**అరకు వ్యాలి, మే 8 (నిఘా న్యూస్):** అల్లూరి జిల్లాలో సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు పోలీసు శాఖ అన్ని చర్యలు చేపట్టిందని జిల్లా ఎస్పీ తుహీన్ సిన్హా తెలిపారు. ప్రస్తుతం కేంద్ర పోలీసు బలగాలను సిద్ధం చేసి ప్రతి పోలింగ్ కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టామన్నారు. మరోవైపు స్థానిక పోలీసు బలగాలతో గాలింపు చేపట్టామని పోలింగ్ వద్ద ఎటువంటి అవాంఛనీయమైన సంఘటనలు జరగకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకున్నామన్నారు.

## గండిపేటలో కాంగ్రెస్ నేతల సమావేశం



**రాజేంద్రనగర్, మే 8 (నిఘా న్యూస్):** లోక్‌సభ ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ఆ పార్టీ గండిపేట మండల కీలక నాయకుల సమావేశం బుధవారం కోకాపేటలోని పిసిసి అధికార ప్రతినిధి ముంగి జయ్ పాల్ రెడ్డి కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ ఎంపి అభ్యర్థి డాక్టర్ గడ్డం రంజిత్ రెడ్డి,తెలంగాణ మైనారిటీ ఎడ్యుకేషన్ కార్పొరేషన్ చైర్మన్ మహ్మద్ ఫహిమోద్దీన్ ఖురేషి, తెలంగాణ డైరీ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ బొర్ర జ్ఞానేశ్వర్,ఓం ప్రకాష్ రెడ్డి, సాయి రెడ్డి,కౌన్సిలర్లు శివారెడ్డి, విజయబాబు, దుర్గేష్ యాదవ్,అమరేందర్ రెడ్డి,నరేశ్, మైలారం శ్రీనివాస్, ప్రవల్లిక కిరణ్,కాంగ్రెస్ పార్టీ గండిపేట మండల అధ్యక్షుడు క్యాతం అశోక్ యాదవ్,ఇతర నాయకులు పాల్గొన్నారు. ఎన్నికలు ఓటింగ్ శాతం పెంచి కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల ప్రజల్లో అవగాహన కల్పించి కాంగ్రెస్ విజయం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కలిసికట్టుగా ఏకతాటిపై నడిచి కాంగ్రెస్ విజయ పథకం ఎగరవేయాలని ఈ సందర్భంగా ఎంపీ రంజిత్ రెడ్డి కాంగ్రెస్ నాయకులను కోరారు.

## బండ్లగూడ జాగిర్ లో కాంగ్రెస్ నేతల ప్రచారం



**రాజేంద్రనగర్, మే 8 (నిఘా న్యూస్):** చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ రంజిత్ రెడ్డి కి ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ బీసీ సెల్ అధ్యక్షుడు అంకం శ్రీనివాస్ ఓటర్లను కోరారు. బుధవారం వెస్టెండ్ కాలనీలో కాలనీ అధ్యక్షులు శాంతి కుమార్ తో కలిసి ఆయన ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఓటర్లను నేరుగా కలుస్తూ చేతి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించాలని విన్నవించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరిస్తూ ఈ ప్రచారంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రాంతాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ తోనే అన్ని వర్గాలకు న్యాయం

- మోడీ మళ్లీ అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని మార్చేస్తారు
- బిఆర్ఎస్, బిజెపి రెండు పార్టీలు ఒక్కటే
- బాసరలో కేంద్రీయ విశ్వవిద్యాలయం ఏర్పాటుకు ఆమోదం
- స్త్రీ,శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క





**లోకేశ్వరం, మే 8 (నిఘా న్యూస్):** దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని అలాగే దేశం కూడా అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని స్త్రీ ,శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్నారు. అందుకే కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి ఆత్రం సుగుణను ఎంపీగా గెలిపిస్తే రాహుల్ గాంధీ ప్రధాని అవుతారని ఆమె కోరారు. బుధవారం లోకేశ్వరం మండల కేంద్రంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేవుళ్ళ పేర్లు చెప్పుకొని బిజెపి వాళ్లు ఓట్లు అడుగుతున్నారని మోది మళ్లీ అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని మార్చేస్తారని ఆరోపించారు. టి బిఆర్ఎస్, బిజెపి రెండు పార్టీలు ఒక్కటేనని వారి మధ్య అంతర్గత ఒప్పందం ఉందన్నారు. బాసరలో కేంద్రీయ విశ్వవిద్యాలయం ఏర్పాటు చేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి ఆమోదం తెలిపారని అన్నారు. జాతీయ ఉపాధి హామీ పథకాన్ని దేశంలో ప్రవేశపెట్టింది కాంగ్రెస్ పార్టీయేనని గుర్తు చేశారు. బిజెపి ప్రభుత్వం పాలించిన గత 10 ఏళ్లలో తెలంగాణలో వైద్యం ,విద్య అభివృద్ధి చెందలేదని జిఎస్టి పేరిట పన్నులు వసూళ్లు ప్రారంభించి పేదల నడ్డి విరిచిందన్నారు. వరి ధాన్యాన్ని చివరి గింజ వరకు ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని కొంతమంది మిల్లర్లు సిండికేట్ గా ఏర్పడి రైతులను దోచుకుంటున్నట్లు తమ దృష్టికి వచ్చిందని అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆగస్టు 15 లోపు రైతులకు రూ. రెండు లక్షల పంట రుణం మాఫీ చేస్తామని సీఎం హామీ ఇచ్చారని ఆయన మాట అంటే తప్పరని అన్నారు. ముధోల్ నియోజకవర్గంలో 50 ఎత్తిపోతల పథకాల నిర్మాణం పూర్తి చేసి సాగునీరు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి, మాజీ కేంద్రమంత్రి వేణుగోపాల చారి, ఎంపి అభ్యర్థి ఆత్రం సుగుణ,ముధోల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి నారాయణరావు పటేల్, మండల నాయకులు సుదర్శన్ రెడ్డి, రామచంద్రరావు,పండరి గౌడ్,ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అబ్దుల్లాపూర్ మెట్ లో పోలీసుల కవాతు



**అబ్దుల్లాపూర్ మెట్, మే 8 (నిఘా న్యూస్):** పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని బుధవారం అబ్దుల్లాపూర్ మెట్ పోలీసు స్టేషన్ పరిధి అబ్దుల్లాపూర్ మెట్ గ్రామ పరిధిలోని జేఎన్ఎన్ యుఆర్ ఎమ్ కాలనీ, బిసి కాలనీలలో బుధవారం అబ్దుల్లాపూర్ మెట్ పోలీసులు, కేంద్ర బలగాల(కర్ణాటక రాష్ట్రం)తో అబ్దుల్లాపూర్ మెట్ పోలీసుల ఆధ్వర్యంలో కవాతు నిర్వహించారు. ఈ కవాతులో అబ్దుల్లాపూర్ మెట్ పోలీసు స్టేషన్ పోలీసు సిబ్బంది, కేంద్ర బలగాలు (50) మంది పాల్గొన్నట్టు తెలిపారు. ప్రజలకు ఎన్నికలలో శాంతి భద్రతలకు ఎలాంటి విఘాతం కలిగించకుండా శాంతియుతంగా ఎన్నికలు జరిగే విధంగా పోలీసు వారికి సహకరించాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో వున్నందున అందరూ గమనించి సహకరించాలని కోరారు. ప్రజలు ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవాలని ప్రజలు ఎలాంటి భయభ్రాంతులకు లోనూ కావొద్దని భరోసా కల్పించారు. మీ భద్రతకు మా భరోసా అని అబ్దుల్లాపూర్ మెట్ పోలీసులు హామీ ఇచ్చారు.

## నిజాంపేట్ మండలంలో సంజీవ్ రెడ్డి రోడ్డు షో




**నిజాంపేట్, మే 8 (నిఘా న్యూస్):** రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బీర్ ఎస్ బీజేపీ పార్టీ నమ్మి ఓటు వేయొద్దు. పార్లమెంట్ ఎన్నికల పురస్కరించుకొని బుధవారం నిజాంపేట్ మండలంలోని జాల శంకర్ ఇంటి నుండి గ్రామ పంచాయతీ వరకు ర్యాలీ నిర్వహించి ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే అభ్యర్థి సంజీవరెడ్డి మాట్లాడుతు మా తండ్రి మాజీ ఎమ్మెల్యే కృష్ణారెడ్డి నిజాంపేట్ కు కరెంటు తెచ్చింది .మా నాన్న సబ్ స్టేషన్ స్కూల్ బిల్డింగ్స్ మా నాన్న హయంలోనే అభివృద్ధి చేశారు. మా నాన్న మరణాంతరం బై ఎలక్షన్ లో హరీష్ రావు నారాయణఖేడ్ ప్రాంతం నా రెండు కళ్ళ లాంటిదని మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చారు. కులాల మధ్య చిచ్చుపెట్టి ఓట్లు దండుకున్నారు. బీర్ ఎస్ పదేళ్ల పాలనలో ఎక్కడ చూసిన అవినీతి దళిత బందు పేరుతో కమిషన్లు దండుకున్న పార్టీ బీఆర్ఎస్ అని ఆరోపించారు. అసెంబ్లీ ఎన్నికల్లో నాకు ఇచ్చినటువంటి మెజార్టీ రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో అభ్యర్థి సురేష్ కుమార్ శెట్కార్ ని నారాయణఖేడ్ నియోజకవర్గంలో 50 వేల మెజార్టీ ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే అసెంబ్లీ ఎన్నికల్లో గెలవగానే నా ప్రాంత ప్రజల పిల్లల చదువుకొని ఉపాధి లేక హైదరాబాద్ వెళ్తున్నారు. కాబట్టి ఈ ప్రాంతంలో ఫార్మా ఇండస్ట్రియల్ కావాలని సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. అలాగే పీజీ కాలేజ్ అగ్రికల్చర్ కాలేజ్ ఐటిఐ కాలేజ్ ఫార్మా ఇండస్ట్రియల్ మీరు అడిగినవన్నీ మంజూరు చేస్తానని మాట ఇవ్వడం జరిగింది.ఎమ్మెల్యే కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన వంటి సంక్షేమ పథకాలు గడపగడపకు చేరాలని ఆరు గ్యారెంటీ పథకాలు ప్రతి పేదవారికి అందాలని కొనియాడారు. రాష్ట్ర కాంగ్రెస్ యూత్ కార్యదర్శి రాకేష్ శెట్కార్ మాట్లాడుతూ శెట్కార్ అకోలా జాతీయ రహదారి జహీరాబాద్ నుండి ముంబై వరకు మా నాన్న కృషివల్లే రోడ్లు గాని అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ యూత్ కార్యదర్శి రాకేష్ శెట్కార్ శశికళ యాదవ్ నిజాంపేట్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు శంకర్ గౌడ్ ఎంపీటీసీ లింగారెడ్డి తాహిర్ కాంగ్రెస్ సీనియర్ రాధాకృష్ణ రఘుపతి రెడ్డి కాంగ్రెస్ సినియర్ నాయకుడు చరణ్ ఎంపీటీసీ మల్లేశం ముషీకిన్ రమేష్ చౌహాన్ మాజీ ఎంపీటీసీ మోహన్ ఎంపీటీసీ కృష్ణ జలా శంకర్ నారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### జైస్వాల్ గార్డెన్ మీదుగా..

## వాహనాల రాకపోకలను నిలిపివేయండి

### ట్రాఫిక్ సీఐకు వినతి పత్రం సమర్పించిన జైస్వాల్ గార్డెన్ అసోసియేషన్



**గోల్నాక, మే 8 (నిఘా న్యూస్):** అంబర్ పేట ఫ్లైఓవర్ నిర్మాణం కారణంగా జైస్వాల్ గార్డెన్ కాలనీ మీదుగా వాహనాలు పెద్ద సంఖ్యలో రాకపోకలు సాగిస్తుండడంతో తాము తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, ప్రమాదాలు జరుగుతున్నాయని కాలనీవాసులు ఆందోళన వ్యక్తం చేశారు. వాహనాలు రాకపోకలు సాగించకుండా కాలనీకి ఇరువైపులా బ్యారికేడ్లను ఏర్పాటు చేయాలని, ట్రాఫిక్ కానిస్టేబుల్ ను నియమించాలని జైస్వాల్ గార్డెన్ రెసిడెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు చింతల శ్రీనివాస్ ముదిరాజ్ ఆధ్వర్యంలో కాలనీవాసులు బుధవారం అంబర్ పేట ట్రాఫిక్ సీఐ లెనిన్ బాబును కలిసి వినతిపత్రం సమర్పించారు. ఫ్లైఓవర్ నిర్మాణం కారణంగా గత 8 నెలలుగా జైస్వాల్ గార్డెన్ మీదుగా ట్రాఫిక్ ను మళ్ళించారని, అప్పటినుంచి తమకు కష్టాలు ప్రారంభమయ్యాయని తెలిపారు. కాలనీలోని ఇరుకైన రోడ్లపై కార్లు, ఆటోలు, ద్విచక్ర వాహనాలు పెద్ద సంఖ్యలో రాకపోకలు సాగించడంతో, తాము ఇంట్లో నుంచి బయటకు వెళ్లలేని పరిస్థితులు నెలకొన్నాయని కాలనీవాసులు తెలిపారు. వాహనాలను అతివేగంగా నడపడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని వారు తెలిపారు. ఈ విషయంలో ట్రాఫిక్ పోలీస్ అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

## మీర్పేట్ లో బిజెపి నేతల ప్రచారం



**బాలాపూర్, మే 8 (నిఘా న్యూస్):** చేవెళ్ల పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డికి మద్దతుగా బుదవారం సాయంత్రం మీర్పేట్ కార్పొరేషన్ లోని జిల్లెలగూడ చందన చెరువు, లేక్ పార్క్ లో మహేశ్వరం నియోజకవర్గ బీజేపీ ఇంచార్జ్ అందెల శ్రీరాములు యాదవ్ పర్యటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డికి ఓటు వేయాలని పార్క్ లో సేద తీరడానికి వచ్చిన వారిని కలిసి, వారికి కరపత్రాలు అందజేసి నరేంద్ర మోడీ పథకాలను, దేశం అభివృద్ధిని గురించి వారికి చెప్పి బిజెపికి ఓటు వేయాలని కోరారు. అలాగే ప్రజలలో కూడా మోడీ గురించి మంచి ఆదరణ లభిస్తుంది అని, మూడవసారి కూడా కేంద్రంలో నరేంద్రమోడీ ప్రధానమంత్రి అవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మీర్పేట్ మున్సిపల్ అధ్యక్షులు పెండ్యాల నరసింహ, ప్రధాన కార్యదర్శి గాజుల మధు, మద్ది రాజశేఖర్ రెడ్డి, కార్పొరేటర్లు నీల రవి నాయక్, వేముల నరసింహ అనిత ప్రభాకర్ రెడ్డి, బాలకృష్ణ, కరుణానిధి, రాజు విజయలక్ష్మి, గౌరీ శంకర్, ఎడ్ల మల్లేష్ ముదిరాజ్, ఇంద్రావత్ రవి నాయక్, తిరుపతి రెడ్డి, చెల్లంపల్లి రాజశేఖర్, బీజేవైఎం నాయకులు రాఘవేందర్ ముదిరాజ్, రాజేష్, మనీష్, భారతీయ జనతా పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## పర్యావరణ భావజాల పార్టీలను ఎన్నుకోవాలి



**బాగ్ లింగంపల్లి, 8 (నిఘా న్యూస్):** పర్యావరణం పట్ల బాధ్యతగా వ్యవహరించే పార్టీలకు మాత్రమే రానున్న ఎన్నికల్లో ఓటు వేసి గెలిపించాలని ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ డెవలప్మెంట్ కౌన్సిల్ ఓటర్లకు విజ్ఞప్తి చేసింది. బుధవారం కౌన్సిల్ అధ్యక్షుడు రంగయ్య బాగ్ లింగం పల్లిలో మీడియాతో మాట్లాడుతూ దశబ్దాలుగా రాజకీయపార్టీలు పర్యావరణ పరిరక్షణ ఊసు ఎత్తడం లేదన్నారు. దీంతో ప్రకృతి విపత్తులు సమాజాన్ని ఇబ్బందులకు గురిచేస్తున్నాయని పేర్కొన్నారు. పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత నుంచి ప్రభుత్వాలు తప్పుకున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. దశాబ్దాల క్రితమే ఐక్యరాజ్య సమితి పర్యావరణ పరిరక్షణ గురించి హెచ్చరించినా పాలకులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహారించారని ఆరోపించారు. ప్రకృతి పై ఉదాసీనత ప్రమాదం అని తెలిసినా పట్టించుకోని రాజకీయ పార్టీలను ఈ ఎన్నికల్లో తరిమి కొట్టాలని పిలుపునిచ్చారు.

## అంబర్ పేటలో హోటల్ కేంద్రంగా రాజకీయాలు




**అంబర్ పేట, మే 8 (నిఘా న్యూస్):** లోక్ సభ ఎన్నికల సందర్భంగా అంబర్ పేట బతుకమ్మ కుంట లోని ధృవ్ ఎలెట్ హోటల్ హైలెట్ గా నిలుస్తుంది. ఈ ఎన్నికల సందర్భంగా బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల అగ్ర నేతలు ఈ హోటల్ ను అడ్డాగా చేసుకుని ఇక్కడి నుండి పార్టీ కార్యకర్తలకు ఎన్నికలకు సంబంధించిన దిశా నిర్దేశం చేస్తున్నారు. గత పది రోజులుగా ఈ హోటల్లోని రూములను నేతలు అద్దెకు తీసుకుని అక్కడికే కార్యకర్తలను పిలిపించుకుని మాట్లాడుతున్నారు. బిఆర్ఎస్ నేతలైతే ఈ హోటల్లోనే డివిజన్ పార్టీ కార్యకర్తల సమావేశాలు నిర్వహిస్తున్నారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలకు సంబంధించిన బూత్ లా పంపిణీ కూడా ఇక్కడి నుండే కొనసాగుతుంది. దీంతో ఇరు పార్టీల కార్యకర్తలతో హోటల్ కళకళ లాడుతుంది. ఇటీవల రోడ్ షో కు వచ్చిన బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఈ హోటల్లో కొద్దిసేపు బస చేశారు.

## వైసీపీకి మాల మహానాడు మద్దతు



**ఎటపాక, మే 8 (నిఘా న్యూస్):** అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు డివిజన్ లో దళితుల మద్దత్తు రాష్ట్ర మాలమహానాడు ఆదేశాలు మేరకు,వై ఏస్ జగన్ మోహన్ రెడ్డికే మా సంపూర్ణ మద్దతని చింతూరు మాల మహానాడు డివిజన్ అధ్యక్షులు దేగల వంశీ బుధవారం ఒక ప్రకటన లో తెలిపారు. చంద్రబాబు దళిత ద్రోహి అనీ, కులాలు మధ్య చిచ్చు పెట్టడం చంద్రబాబుకే సాధ్యం అనీ, రానున్న ఎన్నికల్లో కూటమినీ ఓడించడమే మా బాధ్యత అనీ ఈ సందర్భంగా అన్నారు.చంద్రబాబు కు అధికారం ఉన్నాక రాష్ట్రము లో దళితులు గుర్తుకు రాలేదని, అధికారం పోయాక దళితులు గుర్తుకు వస్తున్నారని ఎద్దేవా చేశారు.భారత రాజ్యాంగాన్ని మారస్తానంటున్న మోడీతో జత కట్టి దళితుల ఆత్మ గౌరవాన్ని మోడీ దగ్గర తాకట్టు పెట్టడం అని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో చింతూరు డివిజన్ మాల మహానాడు అధ్యక్షుడు దేగల వంశీ, మాచర్ల సురేష్, అల్లాడి సంతోష్, పిన్నబోయిన సుధీర్,దేగల శివయ్య, వెంకటేశ్వర్లు, దేగల సాయి, ప్రశాంత్ దేగల చిన్న వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



చేవెళ్ల పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్, మాజీమంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, మాజీ మండలి ఛైర్మెన్ స్వామి గౌడ్ లు ఎన్నికల బిజీ షెడ్యూల్ ఉన్నా మీర్పేట్ కార్పొరేషన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు ఆర్కల కామేష్ రెడ్డి ఆహ్వానం మేరకు తేనీటి విందు కోసం ఆయన నివాసానికి వెళ్లి ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులతో కాసేపు ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు బొక్క రాజేందర్ రెడ్డి, సిద్దాల లావణ్య, 20వ డివిజన్ అధ్యక్షుడు వంటేరు నర్సింహారెడ్డి, దీప్ లాల్ చౌహాన్ తదితరులు పాల్గొన్నారు.

*-బాలాపూర్, మే 8 (నిఘా న్యూస్):*

# జన వాదానికి, మను వాదానికి మధ్య పోటీ

## పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపిని ఓడించండి: ఏఐటియుసి





**గోదావరి ఖని, మే 8 (నిఘా న్యూస్):** మే 13 న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపిని ఓడించాలని, ఏఐటియుసి బలపరుస్తున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం వంశీ క్రిష్ణను గెలిపించాలని కోరుతూ మే 9న గోదావరిఖనిలో సాయంత్రం 5 గంటలకు ఏఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి ఆద్వర్యంలో బైక్ ర్యాలీ ఏర్పాటు చేయడం జరిగిందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లాగౌడ్, కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి పేర్కొన్నారు. బుధవారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఎన్నికలు ప్రజాస్వామ్యానికి, నియంతృత్వానికి, జనవాదానికి, మనువాదానికి మధ్య జరుగుతున్న ఎన్నికలని, ఈ ఎన్నికల్లో బిజెపిని ఓడించి ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవడానికి, రాజ్యాంగాన్ని రక్షించుకోవాలని వారు పేర్కొన్నారు. కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం పదేండ్లు అధికారంలో ఉండి ప్రజలకు, కార్మికులకు చేసిందేమీ లేదని, కేవలం ఆదాని అంబానీలకు లక్షల కోట్లు దేశ సంపదను దోచి పెట్టిందని వారు ఆరోపించారు. అధిక ధరలను కంట్రోల్ చేయకుండా ప్రజలను ఆర్థిక దోపిడీ చేసిందని, కార్మిక చట్టాలను మార్చిందని, ప్రభుత్వ రంగ సంస్థను బడా పారిశ్రామిక వేత్తలకు కట్టబెట్టారని వారు విమర్శించారు. బొగ్గు గనులను ప్రైవేటుకు ఇచ్చేందుకు టెండర్ లను పిలుస్తుందని వారు ఆరోపించారు. గత కొన్ని నెలల క్రితం జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలో అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ను ఓడించిన విధంగా, దుర్మార్గమైన పాలనను అంతమొందించేందుకు బిజెపిని ఓడించేందుకు, ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాలని ఏఐటియుసి నిర్ణయం తీసుకుందని, అందులో భాగంగానే పెద్దపల్లి ఎంపీగా పోటీ చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణను గెలిపించేందుకు సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి ఆద్వర్యంలో గనులపై ప్రచారంతో పాటు ఈ నెల 9న సాయంత్రం గోదావరిఖని భాస్కర్ రావు భవన్ నుండి బైక్ ర్యాలీ ఏర్పాటు చేయడం జరిగిందని, ఇట్టి ర్యాలీని జయప్రదం చేయాలని వారు సింగరేణి కార్మికులను, కాంట్రాక్టు కార్మికులను, ఏఐటియుసి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనాలని వారు కోరారు. ఈ సమావేశంలో ఏఐటియుసి నాయకులు ఎం.ఎ.గౌస్, సిర్ర మల్లికార్జున్, వొన్నాల లక్ష్మి నారాయణ జెరిపోతుల దేవయ్య, బండారి శ్రీనివాస్, ఏ.వి.ఎస్ ప్రకాశ్, జైపాల్ రెడ్డి, వినయ్, ఆఫీసు కార్యదర్శి తొడుపునూరి రమేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రశ్నించే గొంతుకకు పట్టం కట్టండి

### బిఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్



**గోదావరి ఖని, మే 8 (నిఘా న్యూస్):** ప్రజా సమస్యలపై పార్లమెంటులో ప్రజల తరపున గొంతెత్తాలంటే రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేయాలని జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు, రామగుండం మాజీ శాసనసభ్యులు కోరుకంటి చందర్ తో కలిసి పెద్దపల్లి బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ అభ్యర్థించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం స్థానిక ప్రధాన చౌరస్తాలో పారిశుద్ధ్య కార్మికులను కలిసి కాంగ్రెస్ ప్రభుత్వం మాటలు నమ్మి మోసపోవద్దని వారు పిలుపునిచ్చారు. గత ఎన్నికల్లో చేసిన పొరపాటును సరిదిద్దుకొని, రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కేసిఆర్ కు మద్దతుగా నిలిచి భారీ మెజార్టీతో గెలిపించాలని వారు కోరారు.

## నిజామాబాద్ నుండి స్వతంత్ర అభ్యర్ధులను గెలిపించండి



**జగిత్యాల, మే 8 (నిఘా న్యూస్):** పార్టీల అభ్యర్థులు పోటీలో ఉన్నట్టు కాదని తాము కూడా పోటీలో ఉండి ప్రజల మెప్పు పొంది గెలుపు సొంతం చేసుకునేందుకు తీవ్ర కృషి చేస్తున్నామని నిజామాబాద్ ఎంపి అభ్యర్థులు వేముల విక్రమ్ రెడ్డి వేముల,సాయి కృష్ణ యాదవ్, ప్రశాంత్ చారి లు అన్నారు. బుధవారం జగిత్యాల జిల్లా కేంద్రంలో పత్రికా సమావేశం నిర్వహించారు. మాట్లాడుతూ ఐదు సంవత్సరాలు ఎంపిగా సేవచేసేందుకు వచ్చే వారు కోట్లకు కోట్లు ఖర్చుపెట్టాల్సిన అవసరం ఏముందని వారి స్వార్థం ఏమిటో ప్రజలు గమనించాలని కోట్లాది రూపాయలు పెట్టి అక్రమంగా గెలిచి మరిన్ని కోట్లు దోచుకోవడం పరిపాటిగా మారిందని అందుకు విజ్ఞులయిన నిజామాబాద్ ఓటర్లు బుద్ధి చెప్పేందుకు స్వతంత్ర అభ్యర్థులను గెలిపించాలని తమకు గుర్తులు కేటాయించిన తరవాత సమయాభావం వల్ల ప్రతి ఓటరుకు చేరువ కాలేకపోతున్నాం. అని తమకు వనరులు సౌకర్యాలు మాత్రమే తక్కువ అని, ఎంపిగా ఎన్నుకునేందుకు అర్హత విషయంలో పూర్తిగా ఉందని తమకు అన్ని వర్గాల పట్ల అవగాహన సమస్యలు పరిష్కరించే నైపుణ్యం అభివృద్ధి చేసే నేర్పరితనం ఉందని తమలో ఒకరిని గెలిపించి నూతన అధ్యాయాన్ని లిఖించాలని వారు ఉమ్మడిగా నిర్వహించిన సమావేశంలో ముక్తకంఠంతో అన్నారు. వేముల విక్రమ్ రెడ్డి 28 వరుస సంఖ్య రెండవ మిషన్ లో క్రింది నుంచి రెండవ గుర్తు అయిన క్యాలి ఫ్లవర్(గోబీ పువ్వు)గుర్తు, గయ్య సాయి కృష్ణ యాదవ్ గుర్తు రోడ్డు రోలర్,కత్రాజి ప్రశాంత్ గుర్తు బెలూన్(గాలి బుగ్గలు)గుర్తు అని వీటిలో ఏదేని దానికి అయిన ఐదు సంవత్సరాలు భవిష్యత్తు నిర్ణయించే ఓటును నిజామాబాద్ పార్లమెంట్ ప్రజలు వేసి స్వతంత్ర అభ్యర్థిని గెలిపించి నూతన అధ్యాన్ని సృష్టించాలని కోరారు.



చిలుకా నగర్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఇందునూరి రవీందర్ గౌడ్ జన్మదినాన్ని పురస్కరించుకొని బుధవారం ఉప్పల్ నియోజకవర్గ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ గీత శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డివిజన్ బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

*-చిలుకా నగర్, మే 8 (నిఘా న్యూస్):*

## ప్రధాని మోడీది అరాచక పాలన

### బీజేపీ కి ఓటేస్తే మన పిల్లలకు భవిష్యత్తు ఉండదు

### రాజ్యసభ సభ్యురాలు రేణుక చౌదరి

**ఖమ్మం, మే 8 (నిఘా న్యూస్):** కేంద్రంలో బీజేపీ ప్రభుత్వాన్ని నడిపిస్తున్న మోదీ అరాచక పాలన సాగిస్తున్నారని రాజ్యసభ



సభ్యురాలు రేణుక చౌదరి విమర్శించారు.బుధవారం నగరంలోని శ్రీశ్రీ హోటల్‌లో జరిగిన ఏఎస్ఆర్ వృక్షం ఇన్ఫ్రా డెవలపర్స్ ఆత్మీయ సమ్మేళనానికి కాంగ్రెస్ ఖమ్మం లోక్ సభ అభ్యర్థి రామసహాయం రఘురాం రెడ్డితో కలిసి హాజరై ప్రసంగించారు. ఈసారి కేంద్రంలో కాంగ్రెస్ వస్తే హిందువుల తాళిబొట్లు తీసి ముస్లింలకు ఇస్తారని దిగజారిన వ్యాఖ్యలు చేస్తున్నారని అన్నారు. కేవలం మత విద్వేషాలు రెచ్చగొడుతూ దుర్మార్గపు పాలన సాగిస్తున్నారని తెలిపారు. రాజ్యాంగం మారుస్తారంట అన్ని వర్గాల ప్రజలకు మేలు చేసే పరిపాలన దిక్సూచిగా నిలిచే భారత రాజ్యాంగాన్ని మార్చే కుట్ర బీజేపీ చేస్తోందని, సామాన్యుడు బతకలేని దుస్థితిని తీసుకురాబోతోందని అన్నారు. రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేసుకుందామని, ఇక్కడ మన రఘు రాం రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించుకుందామని అన్నారు. అందు కోసం ప్రతి ఒక్కరు హస్తం గుర్తుపై ఓటేసేలా విస్తృత ప్రచారం చేయాలని విజ్ఞప్తి చేశారు.కాంగ్రెస్ నేత దొడ్డ నగేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, సీనియర్ నాయకులు మద్దినేని స్వర్ణకుమారి, టీపీసీసీ నేత మద్ది శ్రీనివాసరెడ్డి, వడ్డే బోయిన నరసింహారావు, ఏఎస్ఆర్ వృక్షం ఇన్ఫ్రా డెవలపర్స్ చైర్మన్ ఆవుల సైదేశ్వర రావు,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాను కొండ రాధా కిషోర్, నాయకులు ఎండీ.ముస్తఫా పాల్గొన్నారు.

## మతోన్మాద బీజేపీని ఓడిస్తేనే దేశానికి రక్షణ



### యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు అద్దంకి రవికుమార్

**మధిర, మే 8 (నిఘా న్యూస్):** మతోన్మాద కార్పొరేట్ బీజేపీ ప్రభుత్వాన్ని గద్దెదించితేనే దేశానికి,దేశ సంపదకు రక్షణ ఏర్పడుతుండం, ప్రజాస్వామ్యం పరిరక్షించ బడుతుందని యువజన కాంగ్రెస్ పార్టీ మధిర మండల అధ్యక్షులు అద్దంకి రవికుమార్ అన్నారు.బుధవారం మండల పరిధిలోని సాయిపురం, తోర్లపాడు తదితర గ్రామాలలో ఖమ్మం పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రామ సహాయం రఘురామిరెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ మతోన్మాద, కార్పొరేట్ బీజేపీ ప్రభుత్వాన్ని గద్దెదించితేనే దేశానికి,దేశ సంపదకు రక్షణ ఏర్పడుతుండం, ప్రజాస్వామ్యం పరిరక్షించబడుతుందని రవికుమార్ అన్నారు.పదేళ్ల మోడీ నేతృత్వంలోని బిజెపి పాలన ప్రజల సంక్షేమాన్ని గాలికొదిలేసి కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తూనే కొనసాగిందని, రైతులు మొదలు సామాన్య ప్రజలు కష్టాలతోనే కాలం వెళ్లదీశారని అన్నారు. మళ్లి బీజేపీ గద్దెనెక్కితే దేశం అదోగతి పాలవుతుందని, విచ్చలవిడిగా ప్రజా,కార్మిక, రైతు,ఉద్యోగ చట్టాలని తీసుకువచ్చి బ్రతుకు లేకుండా చేస్తారని అన్నారు.ఈ పార్లమెంటు ఎన్నికలను ఆయుదంగా మలుచుకొని బీజేపీని ఓడించాలని పిలుపునిచ్చారు.కాంగ్రెస్ పార్టీపై నమ్మకంతో తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అధికారం ఇచ్చారని,అలాగే ఈ పార్లమెంటు ఎన్నికల్లో రాహుల్ గాంధీ ప్రధాని అయితేనే దేశం అభివృద్ధి పదంలో నడుస్తుందని రాహుల్ ప్రధాని కావాలంటే ఖమ్మం పార్లమెంటు అభ్యర్థి రామ సహాయం రఘురామిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం నరేడ్ల వెంకటరెడ్డి చేబ్రోలు కృష్ణ, షేక్ కన్నం సాహెబ్, కాశీబోయిన లక్ష్మణ్, వేల్పుల సత్యం నారాయణ, వేల్పుల సాంబయ్య, కాశీబోయిన శేషు,సుంకర రామారావు, బొబ్బిళ్ళ రాంబాబు,కాశీబోయిన శ్రీనివాస్ రావు,పెసరమల్లి వెంకటేశ్వర్లు,ఐలపోగు దాసు, నాగేశ్వరరావు, మామిళ్ళ నరేష్, సురేష్,ఆకాష్,రామకృష్ణారెడ్డి, దర్శనాల వెంకటేశ్వరరావు, గిన్నెపల్లి శ్రీనివాస్ రావు, తదితరులు పాల్గొన్నారు.

## నామా గెలుపు కోసం...

### మెచ్చా, తాటి విస్తృత ప్రచారం



**దమ్మపేట, మే 8 (నిఘా న్యూస్):** బిఆర్ఎస్ అభ్యర్థి నామా నాగేశ్వరరావు గెలుపు కోసం అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యేలు మెచ్చ నాగేశ్వరరావు, తాటి వెంకటేశ్వర్లు, విస్తృత ప్రచారం చేపట్టారు. ప్రచారంలో భాగంగా బుధవారం మందలపల్లి, దమ్మపేట గ్రామాలలో ఉపాధి హామీ కూలీల వద్దకు వెళ్లి బూటకపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ, తెలంగాణకు అన్యాయం చేస్తున్న బీజేపీ పార్టీలకు బుద్ధి చెప్పి ప్రజాప్రక్షాన తెలంగాణ వాణి వినిపించాలి అంటే కారు గుర్తుపై ఓటు వేసి నామా నాగేశ్వరరావును భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు గారపాటి సూర్యనారాయణ, రావు జోగేశ్వరరావు, ధారా యుగంధర్, దేవరపల్లి అజయ్ కుమార్, షేక్ బుడే, పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఇంటింటి ప్రచారంలో బిఆర్ఎస్ నేతలు



**వలిగొండ, మే 8 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని రెడ్ల రేపాక గ్రామంలో బుధవారం బిఆర్ఎస్ పార్టీ గ్రామ ఇన్చార్జి బొడ్డుపల్లి కృష్ణ, మాద శంకర్ గౌడ్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ భువనగిరి పార్లమెంటు నియోజకవర్గం అభ్యర్థి క్యామ మల్లేష్ గెలుపు కొరుతూ ఇంటింటి ప్రచారంలో భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి క్యామ మల్లేష్ ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని రెడ్ల రేపాక గ్రామంలో ఇంటింటి ప్రచారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు జువ్వగాని సుమన్ గౌడ్. సందీప్ రెడ్డి, ఉపాధ్యక్షులు గణేష్ జాని యూత్ అధ్యక్షులు సాంబశివుడు రఘునాదం, నర్సింహ సత్యనారాయణ, అశోక్. భిక్షపతి కిష్టయ్య హైమద్. సంజీవ. శ్రావణ్ రెడ్డి,కృష్ణమూర్తి. మత్స్యగిరి మహేందర్ రెడ్డి బి.నగేష్, శ్రీకాంత్. సాయినాథ్ మున్ను వెంకటేష్ నర్సింహ రమేష్ గణేష్ రాజశేఖర్ అనిల్ జంగులు. శివ నవీన్ తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీజేపీ గెలుపుతోనే అభివృద్ధి సాధ్యం

### బిజెపి జిల్లా కార్యదర్శి చిలివేరు సాంబశివరావు



**మధిర, మే 8 (నిఘా న్యూస్):** ఖమ్మం లోక్‌సభ నియోజకవర్గంలో బీజేపీ అభ్యర్థి తాండ్ర వినోద రావు గెలుపుతోనే జిల్లా అభివృద్ధి జరుగుతుందని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి చిలివేరు సాంబశివరావు అన్నారు. బుధవారం పట్టణంలో ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని మోదీ పదేళ్ళ పాలనలో అందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా పనిచేశారన్నారు. పేద ప్రజలకు ఉచిత బియ్యం,వీధి వ్యాపారులకు పీఎం సమ్మాన్ నిధి రుణాలు,రైతులకు కిసాన్ సమ్మాన్ నిధి, పీఎం ఆవాస్ యోజన ద్వారా పేదలకు ఇండ్లు,ఉచిత కరోనా టీకాల వంటి అనేక పథకాలను అమలు చేశారన్నారు.కేంద్రం నిధులతోనే రోడ్లు, శ్మశాన వాటికలు, రహదారులు, డంపింగ్‌యార్డులు నిర్మాణమవుతున్నాయన్నారు.ఖమ్మం జిల్లా అభివృద్ధికి ప్రజలంతా సహకరించాలన్నారు. మే 13న జరిగే పార్లమెంటు ఎన్నికల్లో కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి అభివృద్ధికి మద్దతుగా నిలవాలన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు పాపట్ల రమేష్,మధిర అసెంబ్లీ ఫుల్ టైమర్ ప్రభాకర్,సిరపంగి అను బాబు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మూడు వేల మందితో..

## కాంగ్రెస్ లో చేరిన బిఆర్ఎస్ ఎంపీపీ లోయపల్లి

- 23 మంది మాజీ సర్పంచులు, 21మంది ఎంపీటీసీలు
- రైతుబంధు, పంట నష్ట పరిహారం అందించాం
- తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ



**కామారెడ్డి, మే 8 (నిఘా న్యూస్):** కామారెడ్డి జిల్లా మాచారెడ్డి మండల ఎంపీపీ లోయపల్లి నర్సింగ్ రావుతో పాటు 23 మంది మాజీ సర్పంచులు ,21మంది ఎంపీటీసీలు, పాల్వంచ మాచారెడ్డి రెండు మండలాల అధ్యక్షులతో పాటు, మూడు వేల మందితో బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి బుధవారం కాంగ్రెస్ పార్టీలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ షబ్బీర్ అలీ, జహీరాబాద్ ఎంపీ అభ్యర్థి సురేష్ షట్కర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. రాజంపేట మండల జెడ్పిటిసి హన్మాండ్లు, కామారెడ్డి మండల వైస్ ఎంపీపీ ఊరదొండ నరేష్ బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా కాంగ్రెస్ పార్టీలో చేరారు.వారికి ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మీడియా సమావేశంలో ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, జహీరాబాద్ ఎంపీ అభ్యర్థి సురేష్ షట్కర్ లు మాట్లాడుతూ మాచారెడ్డి మండల ఎంపీపీ నర్సింగరావుతో పాటు వివిధ గ్రామాల మాజీ సర్పంచులు ఎంపీటీసీలు రాజంపేట జెడ్పిటిసి హ్యన్మాండ్లు, కామారెడ్డి మండల వైసీపీ ఉరుదొండ నరేష్ పార్టీలో చేరారని ఇక జహీరాబాద్ ఎంపీ సీటు కాంగ్రెస్దే అన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో కేసీఆర్ కు ఢిల్లీలో ఏ పెద్దల పరిచయం లేదని ఆ సమయంలో ఢిల్లీలోని సురేష్ శంకర్ ఇంటికి వచ్చి కింద హాల్లో కూసోని మా కోసం వెయిట్ చేసిన వ్యక్తి నేడు కాంగ్రెస్ పార్టీ ఏమి చేయలేదని అంటున్నాడన్నారు. కెసిఆర్ ను తీసుకువెళ్లే ఢిల్లీ పెద్దలను పరిచయం చేసింది మేమే అన్నారు. ఇప్పటివరకు రైతులకు రైతుబంధు మొన్న కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా వడగళ్ల వానకు పదివేల ఎకరాలలో పంట నష్టం జరిగితే 9100 మంది రైతులకు పంట నష్టపరిహారం అందజేయడం జరిగిందన్నారు. బిజెపి పార్టీ 10 సంవత్సరాల కాలంలో చేసిందేమీ లేదని కేవలం మాటలు చెబుతూ కాలం వెళ్ళదీస్తుందన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీలో చేరిన లోయపల్లి నర్సింగ్ రావు,కామారెడ్డి వైస్ ఎంపీపీ ఉరుదొండ నరేష్ లు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజలకు అందిస్తున్న పథకాలను చూసి తిరిగి సొంత పార్టీకి రావడం జరిగిందని, వచ్చే పార్లమెంటు ఎన్నికలలో జహీరాబాద్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి సురేష్ షెట్కర్ ను భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని ధీమా వ్యక్తం చేశారు.

## ఏపీకి పట్టిన శనిని వదిలించండి

- కూటమి అభ్యర్థులను గెలిపించండి


### పాడేరులో మహిళా నేతల ఇంటింటి ప్రచారం

### పాడేరు మాజీ జెడ్పిటిసి బొర్రా విజయ రాణి

**పాడేరు, మే 8 (నిఘా న్యూస్):** అల్లూరి జిల్లా పాడేరులో కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ మాజీ జెడ్పిటిసి బొర్రా విజయ రాణి నేతృత్వంలో బిజెపి జనసేన టిడిపి నేతలు బుధవారం విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి అభ్యర్థులను గెలిపిస్తే రాష్ట్రానికి పట్టిన శని వదులుతుందని పేర్కొన్నారు. కూటమి అధికారంలోకి వస్తే కేంద్ర ప్రభుత్వ సహకారంతో ప్రాజెక్టులన్నింటినీ పూర్తి చేయవచ్చని, నిరుద్యోగ నిర్మూలనకు పరిశ్రమలు స్థాపించి ఆంధ్ర రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపించే అవకాశం కలుగుతుందని వారు వివరించారు. పాడేరు పరిధిలోని సలుగు ఐనాడ, దేవాపురం కే.వల్లంగపాడు ఈదులపాలెం తదితర గ్రామాలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగు నాడు ట్రేడ్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మర్ల మణి, మాజీ జెడ్పిటిసి బొర్రా విజయ రాణి, డి.వెంకట కుమారి, డి.వరలక్ష్మి, ఎల్లపు లక్ష్మి బి. మణికంఠ రాజు, డి.విశ్వనాథం శెట్టి ఆనంద్, సెల్లంగి కేశవ డి.బుజ్జి, జి.కేశవ తదితరులు పాల్గొన్నారు.



## అనారోగ్యంతో ఏఎస్సై మృతి



**చింతూరు, మే 8 (నిఘా న్యూస్):** చింతూరు పోలీస్ స్టేషన్లో ఏఎస్సైగా విధులు నిర్వహిస్తున్న ఎన్ కుసులన్న దొర అనారోగ్యంతో మృతి చెందారు. ఏప్రియల్ 29 వ తేదిన ఫిట్స్ రావడంతో కాకినాడ మెడిలైఫ్ ఆసుపత్రికి తీసుకెళ్లారు. చికిత్స పొందుతూ బుధవారం ఆసుపత్రిలో మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు. ప్రస్తుతం ఈయన చింతూరు పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తుండుగా ఈ విషాదకర చూఘటన చోటు చేసుకుంది. ఈయనది ఏజెన్సీ గంగవరం మండలం లొద్దుపాలెం గ్రామం ప్రస్తుతం అన్నవరంలో స్థిర పడ్డారు.

## అక్రమ దందాలు, భూ కబ్జాలు..

# మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి కుటుంబం

### బిఆర్ఎస్ నాయకులను హెచ్చరించిన కాంగ్రెస్



**తాండూరు, మే 8 (నిఘా న్యూస్):** టిఆర్ఎస్ నాయకులు శ్రీశైల్ రెడ్డి గతంలో బషీరాబాద్ మండలం నుండి జడ్పిటిసి గా ఎన్నికల బరిలో ఉండి, చిత్తుచిత్తుగా ఓడిపోయిన విషయాన్ని విస్మరించారని, వారికి వార్డ్ మెంబర్ గెలవడానికి చేతకాదని బషీరాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీశైల్ రెడ్డి పై మండిపడ్డారు. మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి తండ్రి విట్టల్ రెడ్డి తో పాటు కుటుంబ సభ్యులంతా అక్రమ దందాలు చేస్తేనే, తాండూరు ప్రజలు ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి ని ఓడించారని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. బషీరాబాద్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు జడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి, సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సత్యనారాయణ రెడ్డి, వెంకటేష్ మహారాజ్, మాజీ జెడ్పిటిసి రాకేష్ మహారాజ్, మాధవరెడ్డి, రాము నాయక్, శంకర్ రెడ్డి తదితర కాంగ్రెస్ మండల నాయకులు కలిసి విలేకరులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బషీరాబాద్ మండల కేంద్రంలోని నావంద్గి కాగ్నానది నుండి పట్టపగలే అక్రమ ఇసుక దందా చేసింది మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి కుటుంబ సభ్యులే అని, తాండూరు నది నుండి రాత్రింబవళ్లు అక్రమ ఇసుక వ్యాపారం చేసింది మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి కుటుంబ సభ్యులే అని మండిపడ్డారు. భూకబ్జాలు చేయడం, అక్రమంగా కమిషన్లు తీసుకోవడం రోహిత్ రెడ్డి కుటుంబ సభ్యులకే అలవాటని, దీంతో ప్రజలు గత ఎమ్మెల్యే ఎన్నికలలో రోహిత్ రెడ్డికి ఓడించిన సిగ్గు రావడంలేదని మండిపడ్డారు. మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి కుటుంబ సభ్యులు అక్రమ దారులుగా ఉంటూ, కాంగ్రెస్ నాయకులపై లేనిపోని ఆరోపణలు చేయడం ఎంతవరకు సమంజసం అని వారు ప్రశ్నించారు. శ్రీశైల్ రెడ్డి చేసిన అనుచిత వాక్యాలను ఖండించారు. ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి జోలికి, కాంగ్రెస్ నాయకుల జోలికి మరోసారి వస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఖబర్దార్ శ్రీశైల్ రెడ్డి అని శ్రీశైల్ రెడ్డి పై మండిపడ్డారు. తాండూర్ లో మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి కుటుంబ సభ్యులు చేసిన అక్రమ వ్యాపారాలతో తాండూరు నియోజకవర్గం ప్రజలు వారికి చీ కొట్టిన సిగ్గు రావడంలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి కుటుంబ సభ్యులు అక్రమ వ్యాపారాలు చేస్తుండడంతోనే టిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని అది మింగుడు పడడం లేదని ఆరోపించారు. అక్రమ వ్యాపారాలు కొనసాగకపోవడంతోనే, మతిభ్రమించి కాంగ్రెస్ నాయకులపై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## విశాఖను ఐటి రాజధాని చేస్తాం

### మేనిఫెస్టో విడుదల చేసిన ఉమ్మడి అభ్యర్థి గంటా



**విశాఖపట్నం, మే 8 (నిఘా న్యూస్):** భీమిలిని మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దే ప్రయత్నంలో భాగంగా ప్రధాన అంశాలను ప్రస్తావిస్తూ భీమిలి మేనిఫెస్టోను తయారు చేశామని భీమిలి అసెంబ్లీ ఉమ్మడి అభ్యర్థి గంటా శ్రీనివాసరావు వెల్లడించారు. ఇతర ప్రాంతాల నుంచి విశాఖకు వలస వచ్చేవారిలో 90 శాతం మంది భీమిలి నియోజకవర్గంలోనే నివాసం ఏర్పరుచుకుంటున్నారని తెలిపారు. ఎం.వి.పి.కాలనీలోని తన నివాసంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజల నుంచి వస్తున్న వినతులను దృష్టిలో ఉంచుకుని లోకల్ మేనిఫెస్టోకు రూపకల్పన చేశామన్నారు. హైదరాబాద్‌లోని మాదాపూర్, గచ్చిబౌలిలా భీమిలి కూడా శరవేగంగా అభివృద్ధి చెందడానికి పుష్కలమైన అవకాశాల ఉన్నాయని చెప్పారు. భోగాపురం గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్టు అందుబాటులోకి వస్తే భీమిలి అభివృద్ధి కేంద్రంగా తయారవుతుందని అన్నారు. పేద, మధ్యతరగతి వర్గాల కల సాకారమయ్యేలా భోగాపురం – భీమిలి మధ్య ఎం.వి.పి. కాలనీ లాంటి ఒక భారీ హౌసింగ్ ప్రాజెక్ట్ చేపడతామని ప్రకటించారు. 20 ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న పంచ గ్రామాల భూ సమస్యకు అన్ని వర్గాలకు ఆమోదయోగ్యమైన శాశ్వత పరిష్కారం చూపిస్తానని చెప్పారు. టిడిపి హయంలో ఇచ్చిన 578 జీఓ వల్లవేలమంది లబ్ధిపొందారని, దీనికంటే మంచి జీఓ తీసుకువస్తానని 2004లో అప్పటి ముఖ్యమంత్రి 578 జీఓ రద్దు చేసి సమస్యను సంక్లిష్టం చేశారని వివరించారు. భీమిలి, ఆనందపురం, పద్మనాభం మండలాల్లో అనేక ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న ఇనాం భూ సమస్యను పరిష్కరిస్తానని తెలిపారు. విశాఖ నుంచి భోగాపురం వరకు ఉన్న సముద్ర తీర ప్రాంతం టూరిజం అభివృద్ధికి అత్యంత అనుకూలమైన ప్రదేశమని గంటా చెప్పారు. వివిధ టూరిజం ప్రాజెక్టుల ద్వారా వేలాది మంది స్థానికులకు ఉపాధి కలుగుతుందని ఆయన తెలిపారు. ఐ.ఐ.ఎం, పెట్రోలియం యూనివర్సిటీలను విశాఖకు తీసుకువచ్చినట్టే ప్రతిష్టాత్మకమైన ఏవియేషన్ అండ్ టూరిజం యునివర్సిటీ ఏర్పాటు చేస్తామనివివరించారు. బీచ్‌ఐ.టి.కాన్సెప్ట్‌తో ప్రముఖ ఐ.టి. కంపెనీలను ఆకర్శిస్తామని, విశాఖను ఆంధ్రకు ఐటి రాజధాని చేస్తామన్నారు. 160కి పైగా సీట్లతో జూన్ 9నచంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయడం ఖాయమన్నారు. రాజకీయ సమీకరణాల బట్టి పార్టీలు కలవడం, విడిపోవడం ఉంటాయని ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. జీతాలు కూడా ఇవ్వలేని పరిస్థితిలో ఉన్న ఆంధ్రప్రదేశ్ గాడిలో పడాలంటే కేంద్రం మద్దతు అవసరమన్నారు. విశాఖలో రాజధాని ఏర్పాటు చేస్తామని అన్ని పండుగల పేర్లు చెప్పి, ఇంకా మీనమేషాలు లెక్కపెడుతున్న జగన్ ను ప్రజలు నమ్మాలా అని మండిపడ్డారు. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణపై జగన్ ది ఎన్నికల డ్రామా అని విమర్శించారు. అనేక నెలలుగా ఆందోళన చేస్తున్న ప్లాంట్ కార్మికుల శిబిరాన్ని ఏ రోజైనా సందర్శించి సంఘీభావం తెలిపారా అని ప్రశ్నించారు. అఖిలపక్షం కార్యక్రమంలో టిడిపి భీమిలి ఇంచార్జ్ కోరాడ రాజబాబు, జనసేన నాయకుడు శాఖారి శ్రీనివాస్, బీజేపీ ఇంచార్జ్ రామానాయుడు, చిక్కాల విజయ్ బాబు పాల్గొన్నారు.

## కెసిఆర్ రుణం తీర్చుకునే సరైన సమయం



- నిజానికి అబద్దానికి మధ్య పోరులో నాదే విజయం
- కేసీఆర్ కావాలా కరవు కారక కాంగ్రెస్ కావాలా
- ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు, సండ్ర వెంకట వీరయ్య వద్దిరాజు రవిచంద్ర

**ఖమ్మం, మే 8 (నిఘా న్యూస్):** ఎంతో అభివృద్ధి చేసిన కేసీఆర్ రుణం తీర్చుకోవాలంటే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థినైన తనను గెలిపించి మద్దతుగా నిలవాలని ఎంపీ అభ్యర్థి నామ అన్నారు. సత్తుపల్లి, కల్లూరు,పెనుబల్లి, బోనకల్, నాగులవంచ తదితర ప్రాంతాల్లో బుధవారం జరిగిన బూత్, ఆత్మీయ సమావేశాల్లో నామ మాట్లాడారు. ప్రజలు మార్పు కోరుకుంటున్నారని, నిశ్శబ్ద విప్లవాన్ని ప్రజలు ఛేదించడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు.ప్రతి క్షణం ఈ జిల్లా ప్రజల బాగు కోసం పరితపించే రైతు బిడ్డను గెలిపించే బాధ్యతను ప్రతి ఒక్కరూ తీసుకోవాలని పేర్కొన్నారు. ఖమ్మం జిల్లా మళ్లీ అన్నింటా పచ్చగా కళకళ లాడాలంటే తాను గెలవాలన్నారు. నిజానికి అబద్దానికి మధ్య జరుగుతున్న ఈ పోరాటంలో విజయం తనదేనని అన్నారు. తాను గెలిస్తే కాంగ్రెస్ హామీల అమలుకు కొట్లాడతానని అన్నారు. రెండు సార్లు పార్లమెంట్ సభ్యునిగా ఎంతో అభివృద్ధి చేశానని తెలిపారు. మళ్లీ గెలిపిస్తే ఖమ్మం జిల్లా ప్రజల గొంతుకనై పార్లమెంట్‌లోఖమ్మంగడ్డ కోసం పోరాడతానని చెప్పారు.కరోన సమయంలో ప్రాణాలు లెక్క చేయకుండా ప్రజలకెంతో సేవ చేశానని, కరోన బాధిత కుటుంబాల ఇళ్లకు వెళ్లి, వారిని కలిసి బతుకు భరోసా ఇవ్వడమే కాకుండా 5 జిల్లాల్లో పెద్ద ఎత్తున శానిటైజర్, మాస్కులు పంపిణీ చేయడం జరిగిందన్నారు. పెద్ద ఎత్తున భోజనాలు పెట్టి, పేదలను అదుకున్నామని చెప్పారు.తెలంగాణపై కుట్రలను తిప్పికొట్టాలంటే పార్లమెంట్ లో బీఆర్ఎస్ఎంపీలుండాలనిఅన్నారు.ఓటు అనే ఆయుధంతో కాంగ్రెస్, బీజేపీకి తగిన గుణపాఠం చెప్పాలని అన్నారు. ఎవరికి ఓటు వేస్తే ప్రయోజనం ఉంటుందో ఆలోచించి నిర్ణయం తీసుకోవాలన్నారు. రంగుల సినిమా చూపించి, అధికా రంలోకి వచ్చిన ఈ 5 నెలల్లో కాంగ్రెస్ గురించి పూర్తిగా ప్రజలకు అర్థమైందన్నారు. అందుకే ఎన్నికల్లో ఆ పార్టీకి కర్రు కాల్చి వాత పెట్టడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. రైతుల పరిస్థితి చూస్తే గుండె తరుక్కుపోతుందని అన్నారు.ఇంత వరకు రైతు బంధు పూర్తిగా పడలేదని అన్నారు. దండగ అన్న వ్యవసాయాన్ని పండుగ జేసిన ఘనత కేసీఆర్ ది అన్నారు. కేసీఆర్ కావాలో కరవు తెచ్చిన కాంగ్రెస్ కావాలో తేల్చుకోవాలని పేర్కొన్నారు. ఈ ఎన్నికలు జిల్లా భవిష్యత్ ను, ప్రజల తలరాతను మార్చే ఎన్నికలని అన్నారు. అరచేతిలో వైకుంఠం చూపించి, ప్రజల్ని మోసం చేసిన కాంగ్రెస్ ను ఎక్కడపడితే అక్కడ నిలదీయాలన్నారు. తెలంగాణా, జిల్లా ప్రయోజనాలు నెరవేరాలంటే తాను పార్లమెంట్ లో ఉండాలన్నారు. ఈ కార్యక్రమాల్లో మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, జెట్పీ చైర్మన్ లింగాల కమలరాజ్, ఆయా మండలాల నాయకులు పాల్గొన్నారు.

## 200 రోజులు ఉపాధి.. కనీస వేతనం రూ.600 ఇవ్వాలి



**వై రామవరం, మే 8 (నిఘా న్యూస్):** వై రామవరం మండలం ఉపాధి కార్మికులకు 200 రోజులు పనులు, కనీస వేతనం 600 రూపాయలు ఇవ్వాలని సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. అరకు పార్లమెంట్ నియోజకవర్గానికిపి.అప్పలనరస,రంపచోడవరంఅసెంబ్లీ నియోజకవర్గానికి లోత రామారావు పోటీ చేస్తున్న నేపథ్యంలో సిపిఎం ప్రచార బృందం ఉపాధి పనులను చేస్తున్న కార్మికుల వద్దకు వెళ్లి ఓట్ల నభ్యర్థిస్తూ మాట్లాడారు. ఈ సందర్భంగా సీపీఎం పార్టీ మండల కార్యదర్శి కంభం, శాంతిరాజు, సీపీఎం పార్టీ జిల్లా నాయకులు రామకృష్ణ మాట్లాడుతూ ఉపాధి హామీ చట్టం ప్రకారంగా సంవత్సరం అంతా పనులు చూపించాల్సి ఉందని, కనీస వేతనాలు ఇవ్వాలని దాంతోపాటు పని ప్రదేశాలలో సౌకర్యాలు కల్పించడం వంటి పనులు ప్రభుత్వం చేపట్టాలని కానీ ఎక్కడా ఇవి అమలు జరగడం లేదని అన్నారు. ఉపాధి హామీ చట్టాన్ని తీసుకు రావడంలో సిపిఎం కీలక పాత్ర పోషించిందని తెలియజేశారు. దాని అమలు కోసంకూడాసిపిఎం పార్టీ విస్తృతంగా పోరాటాలు నిర్వహిస్తుందని తెలియజేశారు. యూపీఏ వన్, టూ ప్రభుత్వాల హయాంలో అనేక చట్టాలను సిపిఎం పోరాటాల ఫలితంగా ఆనాటి ప్రభుత్వం తీసుకు వచ్చిందని కానీ నేడున్న ప్రభుత్వాలు ఆ చట్టాలను తుంగలో తొక్కుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలకు ఉపయోగపడే చట్టాలను కాపాడే సిపిఎం అభ్యర్థుల్ని గెలిపించుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా కార్మికులతో పాటు సిపిఎం కార్యకర్తలు కొద్దిసేపు శ్రమ చేశారు. ఈ కార్యక్రమంలో ఆంజనేయులు, దుర్గ, వెంకన్న, ప్రసాదు, సత్యనారాయణ నాగేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం



**వలిగొండ, మే 8 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం ఆరూరు గ్రామానికి చెందిన కాసేపాక యాదయ్య గ్రామపంచాయతీ సిబ్బంది గా పనిచేయుచున్నాడు వడదెబ్బ కారణంగా మరణించడం జరిగింది. వారి కుటుంబానికి తుమ్మల నరసయ్య సేవా సమితి తరపున ఆర్థిక సహాయాన్ని తుమ్మల శ్రీనివాస్ అందజేశారు. అలాగే కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి అతని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేశారు. బిజెపి పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సీఎం రెడ్డి ఆర్థిక సాయం అందజేశారు అలాగే మాజీ ఎంపీపీ చిట్టెడి జనార్దన్ రెడ్డి వారి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బుర్ర నరసింహ తాజా మాజీ ఉపసర్పంచ్ సుక్క ముత్యాలు నర్సాయిగూడెం మాజీ సర్పంచ్ తుమ్మల దామోదర్ కిసాన్ సేల్ జిల్లా నాయకులు బండారు నరసింహారెడ్డి సింగల్ విండో డైరెక్టర్ ఆవుల స్వామి సేవాదళ్ జిల్లా కార్యదర్శి కొప్పుల బాలరాజ్ జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు సుంకిశాల పరమేష్ మాజీ ఎంపీటీసీ పోలేపాక చంద్రయ్య మండల ఓబీసీ అధ్యక్షులు చిలకమర్రి కనకాచారి మాచి సర్పంచ్ చినుకుల దానయ్య పోలేపాక చెమ్మయ్య తుమ్మల మధు బండి రవి గౌడ సంఘం అధ్యక్షులు కళ్లెం బాల శంకర్ మాజీ వార్డు సభ్యులు సత్యనారాయణ ఆవుల చంద్రకళ వేముల శాంతమ్మ కృష్ణ సంజీవ కార్యకర్తలు సాయి రెడ్డి సత్తయ్య నరేష్ శీను యాదయ్య కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### జమాల్ ఖాన్ నేతృత్వంలో టిడిపిలో చేరికలు


**కూనవరం, మే 8 (నిఘా న్యూస్):** కూనవరం మండలంలోని అయ్యవారిగూడెం గ్రామానికి చెందిన 36, రేగులపాడు గ్రామంలో 27 గిరిజన కుటుంబాలు ప్రముఖ ఆయుర్వేద వైద్యులు జమాల్ ఖాన్ సమక్షంలో టిడిపి కండువాను కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా జమాల్ ఖాన్ మాట్లాడుతూ కష్టాల్లో ఉన్నప్పుడే ప్రజలను కలుసుకొని ఆదుకోవాలని వరదలు అగ్ని ప్రమాదాలు అంటే ప్రకృతి విపత్కర సమయాల్లో ప్రజలను ఆదుకుంటేనే చిరకాలం గుర్తుంచు కుంటారని ప్రతి ఒక్కరూ గ్రహించారన్నారు. రాబోయే తెలుగుదేశం ప్రభుత్వంలో తన సహాయ శక్తుల ప్రభుత్వం ద్వారా కానీ తన ట్రస్ట్ ద్వారా కూడా ప్రజలను అన్ని విధాలఆదుకుంటానని వైద్య పరంగా రాజకీయపరంగా స్వచ్ఛందసంస్థపరంగాకూడాతానుసహాయపడేందుకు ముందుంటానని ఈ సందర్భంగా తెలియజేశారు. కూటమి అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మన్య ప్రాంతా అభివృద్ధికి ఎంతో కృషిచేసిన నారా చంద్రబాబు నాయుడు సారధ్యంలో మరల పూర్వవైభవం తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం సీనియర్ నాయకులు ఎడవల్లి భాస్కర్,బరపటి ప్రకాష్,రమణ,సూఫీ, గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

### ఎమ్మెల్యే సమక్షంలో.. కాంగ్రెస్ లో చేరికలు

**పాలకుర్తి, మే 8 (నిఘా న్యూస్):** పాలకుర్తి మండలంలోని మల్లంపల్లి గ్రామంలో బిఆర్ఎస్ పార్టికి చెందిన ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టిలో చేరారు. అసెంబ్లీ ఎన్నికల ముందే గ్రామానికి చెందిన కొంతమంది బిఆర్ఎస్ కీలక నాయకులు కాంగ్రెస్ లో చేరగా బుధవారం మిగిలిన ముఖ్య కార్యకర్తలు, నాయకులంతా కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టిని నమ్ముకున్న కార్యకర్తలు ఇంతకాలం అణచివేతకు గురయ్యారని, ఇప్పుడు ఆ పార్టిలో నుంచి విముక్తి పొందేందుకు కాంగ్రెస్ పార్టిలో చేరుతున్నారని అన్నారు. సంక్షేమ పథకాలను అందిస్తామని ఇంతకాలం బిఆర్ఎస్ కార్యకర్తలను వాడుకొని వారిని మోసం చేసారని చెప్పారు. కొత్త, పాత లేకుండా కాంగ్రెస్ పార్టి కార్యకర్తలందరినీ కంటికి రెప్పలా కాపాడుకుంటానని హామీ ఇచ్చారు. చేరిన వారిలో బిఆర్ఎస్ మండల నాయకులు తాళ్ళపల్లి సమ్మయ్య, మేరుగు వెంకన్న, కోరుకొప్పుల కొండల్, అత్తి సోమయ్య, గర్వవందుల వెంకన్న, తాళ్ళపల్లి విజయ్ కుమార్ తో పాటు మరో వందమంది కార్యకర్తలు ఉన్నారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షులు రాపాక సత్యనారాయణ, మండల అద్యక్షులు గిరగాని కుమారస్వామి గౌడ్, నాయకులు చింతం వెంకన్న, గరువందులవీరస్వామి, దేవరాయ వెంకన్న, చింతం సురెందర్, సంపతి మల్లయ్య, పుర్మ సంజీవ తదితరులు ఉన్నారు.

# మెదక్ లో బిజెపిని గెలిపించేందుకు కాంగ్రెస్ కుట్రలు

### వెంకట్ రామ్ రెడ్డి గెలుపు ఖాయం: ఎమ్మెల్యే చింతా ప్రభాకర్



**సంగారెడ్డి, మే 8 (నిఘా న్యూస్):** మెదక్ పార్లమెంట్ నియోజక వర్గం లో బి అర్ ఎస్ ఎంపి అభ్యర్థి వెంకట్ రామ్ రెడ్డి గెలువడం ఖాయమని స్థానిక ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ అన్నారు. బుదవారం క్యాంప్ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్ని కుట్రలు చేసినా బి అర్ ఎస్ అభ్యర్థి రెండు లక్షల మెజారిటీతో గెలువనున్నారని తెలిపారు. బి అర్ ఎస్ పార్టీ కార్యకర్తలను బైండోవర్ల వేధింపులు చేస్తున్నారని వెంటనే ఆపాలని డిమాండ్ చేశారు. లేదంటే కాంగ్రెస్ ప్రభుత్వ అనైతిక చేర్యాల పై ప్రజా పోరాటం చేస్తామని తెలిపారు. కాంగ్రెస్ ఓడిన సరే బిఆర్ఎస్ గెలువోద్దని అక్కసు తో ఈ చర్యలకు పూనుకుందని అన్నారు.కాంగ్రెస్ బిజెపితో లోపాయికారి ఒప్పందం చేసుకొని కాంగ్రెస్ పార్టీ ఓట్లను బిజెపికి వేయిస్తున్నారని పేర్కొన్నారు.రాష్ట్రంలో బలమైన ప్రాంతీయ పార్టీ ఐయిన బిఆర్ఎస్ ను దెబ్బతీసేందుకు కాంగ్రెస్ కుట్రలు చేస్తోందని తెలిపారు.ఎనిమిది చోట్ల బిజెపి, ఎనిమిది చోట్ల కాంగ్రెస్ గెలవాలని రెండు పార్టీలు ఒప్పందంతో ప్లాన్ అమలు చేస్తున్నాయన్నారు.ఇందులో భాగంగా మెదక్ లోకసభ నియోజకవర్గంలో చాలా బలహీనంగా ఉన్న కాంగ్రెస్ పార్టీ ఓటమిని ముందే పసిగట్టిందన్నారు. మెదక్ లో బిజెపికి మద్దతు ఇవ్వాలని నిర్ణయించిందన్నారు.బిఆర్ఎస్ పార్టీని ఓడించడమే లక్ష్యంగా కాంగ్రెస్ ఓట్లను బిజెపికి. వేయాలని సూచాలను చేస్తుందని తెలిపారు. బిజెపికి ఖచ్చితంగా ఓటు వేయరు అని భావిస్తున్న మైనారిటీ ఓట్లు, సెక్యులర్ వాదుల ఓట్లను మాత్రమే కాంగ్రెస్ అడుగుతున్నదని పేర్కొన్నారు.బిఆర్ఎస్ పార్టీ నుంచి మైనారిటీలను దూరం చేసి, పరోక్షంగా బిజెపిని గెలిపించాలని చూస్తున్నదనీ తెలిపారు. కాంగ్రెస్ పార్టీ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు.మెదక్ లోకసభ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ మొత్తం అన్ని ఓట్లపై దృష్టి పెట్టడంలేదనీ ఆరోపించారు. కేవలం మైనారిటీ ఓట్లను మాత్రమే చేతి గుర్తుకు వేయాలని సూచిస్తున్నారని అన్నారు.మిగతా ఓట్లను బిజెపికి వేయాలని చూపటం ప్రజలు గమనిచారని పేర్కొన్నారు. కాంగ్రెస్ డ్రమాలు సాగవని తెలిపారు. కాంగ్రెస్ కుతంత్రాలను మైనారిటీలు, సెక్యులర్ వాదులు అర్థం చేసుకోవాలని సూచించారు. కాంగ్రెస్, బిజెపి వత్తిడితో పోలీసుల అక్రమ బైండోవర్లు జరుగుతున్నవని తెలిపారు. సంగారెడ్డి నియోజకవర్గంలో బైండోవర్ల పేరుతో పోలీసులు బిఆర్ఎస్ కార్యకర్తలను వేధించడం మానుకోవాలని పేర్కొన్నారు. గతంలో ఎన్నికల కేసులున్నాయనే నెపంతో నియోజకవర్గంలోని అన్ని పోలీస్ స్టేషన్లలో పదుల సంఖ్యలో బిఆర్ఎస్ కార్యకర్తలను ఉదయం నుంచి సాయంత్రం దాకా కూర్చోపెడుతున్నారు. అదే ఎన్నికల కేసులున్న కాంగ్రెస్, బిజెపి కార్యకర్తలను మాత్రం పిలిపించడం లేదన్నారు.కాంగ్రెస్, బిజెపి కార్యకర్తలను లేని బైండోవర్లు, నిర్బంధాలు బిఆర్ఎస్ కార్యకర్తలకు ఎందుకు? మేము జిల్లా ఎస్పీ పృశ్నించారు.బి అర్ ఎస్ పార్టీ అభ్యర్థి వెంకట్ రామ్ రెడ్డి భారీ మెజారిటీ తో ప్రజలు గెలిపించనున్నరని పేర్కొన్నారు. పోలీసులు నిస్పక్షపాతంగా వ్యవహరించాలి. మేము అధికారంలో ఉన్నప్పుడు ఏ ఒక్క ప్రతిపక్ష కార్యకర్తను ఇలా వేధించాలేదని అన్నారు. ప్రతి పార్టీ కార్యకర్తలను బి అర్ ఎస్ ప్రభుత్వం గౌరవించిందనీ తెలిపారు. కాంగ్రెస్ పార్టీ లో విచక్షణ లేదన్నారు. ఒక్క వర్షంతోనే కాంగ్రెస్ అసమర్థత బయటపడిందన్నారు. అకాల వర్షాలకు రైతులకు అపార పంట నష్టం జరిగిన ఆదుకొనే చర్యలు లేవన్నారు.సిద్ధిపేట, గజ్వేల్, దుబ్బాక నియోజకవర్గాల్లోనే బిఆర్ఎస్ పార్టీకి లక్షన్నర మెజారిటీ వస్తుందన్నార.ు సంగారెడ్డిలో నియోజక వర్గంలో కనీసం 20 వేల మెజారిటీ ఇస్తామని తెలిపారు. అన్ని సర్వేల్లో కూడా మెదక్ లో బిఆర్ఎస్ విజయం ఖాయమని తేలిపోయిందనీ తెలిపారు.

## బిఆర్ఎస్ లో చేరిన కాంగ్రెస్ నాయకుడు

**మేడిపల్లి, మే 8 (నిఘా న్యూస్):** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 14వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బెంజుమన్ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో డివిజన్ అధ్యక్షులు జావీద్ ఖాన్ ఆధ్వర్యంలో మేయర్ జక్క వెంకట్ రెడ్డి, నగర అధ్యక్షులు బండారి రవీందర్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు అభివృద్ధి సంక్షేమ పథకాలు అందాలంటే మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తోనే సాధ్యమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలకు ఆరు నెలలకే వారేంటి అయిపోయిందని, ప్రజలకు అబద్ధపు హామీలు ఇచ్చి ఇప్పుడు హామీలు అమలు చేయకుండా చేతులెత్తశారని ఏద్దేవా చేశారు. మైనార్టీలకు అన్ని రంగాలలో అభివృద్ధి సంక్షేమ పథకాలు అందాలంటే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకే ఓటువేసి రాగిడి లక్ష్మారెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు దొంతిరి హరిశంకర్ రెడ్డి, కౌడే పోచయ్య, బీఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు నిర్మల, 14వ డివిజన్ వైస్ ప్రెసిడెంట్ అక్కల శ్రీనివాస్, ఆకుల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



బిఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపుకోసం శ్రీ వెంకటేశ్వర స్వామీ దేవాలయంలో మేయర్ జక్క వెంకట్ రెడ్డి, అధ్యక్షులు బండారి రవీందర్, ప్రధాన కార్యదర్శి ఏడవల్లి రఘువర్ధన్ రెడ్డి కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శంకరయ్య, సత్యనారాయణ, లావణ్య, ఉమ, ఎస్.లక్ష్మి, కోటేశ్వరమ్మ, నవ్య, మమత, పి.లక్ష్మి, సునీత, మౌనిక తదితరులు పాల్గొన్నారు.

*- మేడిపల్లి, మే 8 (నిఘా న్యూస్):*

## ఆన్‌లైన్ బుకింగ్ ద్వారా... రోజుకు 80 వేల మందికి దర్శనం

### ట్రావెన్కోర్ దేవ స్థానం బోర్డు చర్యల పట్ల నిరసనలు



**హైదరాబాద్, మే 8(నిఘా న్యూస్):** శబరిమలలోని స్పాట్ బుకింగ్ సదుపాయాన్ని నిలిపివేసేందుకు ఆన్‌లైన్ బుకింగ్ ద్వారా రోజుకు 80 వేల మందిని పరిమితం చేసిన ట్రావెన్కోర్ దేవ్‌స్వామ్ బోర్డు (టిడిబి)చర్యల పట్ల సర్వత్ర నిరసనలు వ్యక్తమవుతున్నాయి. దేవస్థానం బోర్డు చర్యను అఖిల భారతీయ అయ్యప్పధర్మ ప్రచార సభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు బేతి తిరుమల రావు తీవ్రంగా ఖండించారు. అయ్యప్ప భక్తసంస్థలు, స్వాములతో ఆయన సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొన్ని సంవత్సరాల క్రితం పోలీసుల ఆధ్వర్యంలో శబరిమల వర్చువల్ క్యూ వ్యవస్థ ప్రారంభమైందని, పెద్దగా సమస్యలు లేకుండా ముందుకు పోయిన వర్చువల్ క్యూ రెండు సంవత్సరాల క్రితం పోలీసుల నుండి ట్రావెన్ కోర్ దేవస్థానం బోర్డు ఆధ్వర్యంలోకి తీసుకుందని తెలిపారు. అప్పటి నుండి సమస్యలు ప్రారంభమయ్యాయని, పోలీసులలో ఈగో సమస్య తీవ్రమైందన్నారు. అందువల్ల గత శబరిమల సీజన్‌లో అయ్యప్ప స్వాములు, భక్తులు దర్శనం కోసం 12నుండి 18గంటల వరకు క్యు లైన్లలోనే వేచి ఉండడం జరిగిందన్నారు.గత సంవత్సర కాలం పాటు భక్తులు వచ్చిన సీజన్‌లో కూడా ఇంతకంటే ఎక్కువ సమయం దర్శనం కోసం వేచి ఉండాల్సిన అవసరం లేదని, స్పాట్ బుక్కింగ్ నిలిపివేయబడటానికి అదనంగా ఆన్‌లైన్ బుకింగ్ మండల కాలం ప్రారంభమయ్యే ముందు మూడు నెలల్లోపు ప్రారంభం కాబోతుందన్నారు. తిరుమల తిరుపతి నమూనా అమలు గురించి దేవాదాయ శాఖ బోర్డు చెబుతోందని, తిరుపతిలో భక్తులకు అవసరమైన అన్ని సౌకర్యాల బోర్డులు అందజేస్తున్నాయని ఆయన గుర్తు చేశారు. క్యూ లో నిలబడిన భక్తులకు ఆహారం అందుతుందని, ఇక్కడ నీరు కూడా ఇవ్వడానికి వ్యవస్థ లేదని ఆయన ఆరోపించారు.

## బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షునిగా మల్లేశ్ యాదవ్



**సిద్దిపేట, మే 8 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్‌గా సిద్దిపేట పుల్లూరు గ్రామానికి చెందిన ఉడుత మల్లేష్ యాదవ్ నియమాక మయ్యారు. ఈ మేరకు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్య సభ సభ్యులు అర్ కృష్ణయ్య ఉడుత మల్లేష్ యాదవ్‌కు నిమాయక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మల్లేష్ యాదవ్ మాట్లాడుతూ తనను బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమించిన అర్ కృష్ణయ్యకు కృతజ్ఞతలు తెలిపారు.తెలంగాణలో బీసీల సంక్షేమ కోసం కృషి చేస్తానన్న నమ్మకంతో బాధ్యతను అప్పగించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. బీసీ బిడ్డల ఐక్యతకు అనుగుణంగా సంఘం బలోపేతానికి తన శక్తి మేరకు పని చేస్తానని అన్నారు. జాతీయ అధ్యక్షులు, రాజ్య సభ సభ్యులు కృష్ణయ్య ఆదేశాలతో సలహాలు సూచనలు బీసీ సంక్షేమ సంఘాన్ని ముందుకు తీసుకెళ్తామని తెలిపారు. బీసీ బిడ్డల సంక్షేమం విద్యార్థులు కోసం కృషి చేయడంతో పాటు, బీసిలకి ప్రభుత్వ పరంగా అందాల్సిన సంక్షేమ అభివృద్ధి పథకాల్ని అందేలా పోరాటం చేస్తానని చెప్పారు. కృష్ణన్న నాయకత్వంలో బీసీ బిడ్డల హక్కుల కోసం, సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తానని అన్నారు.

### కాశీకి ఐదు వేల కోట్లు...

## దక్షిణ కాశీకి ఎన్ని నిధులిచ్చారు..!

- దేశంలో అతిపెద్ద అబద్దాల కోరు నరేంద్ర మోదీ
- ప్రజల సొమ్మును అంబానీ, అదానీలకు దారాదత్తం చేశాడు
- కరీంనగర్ కాంగ్రెస్ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు
లివేములవాడ పట్టణంలో భారీ రోడ్ షో



**వేములవాడ, మే 8 (నిఘా న్యూస్):** వారణాసి ఎంపీగా పోటీ చేస్తున్న మోడీ ఉత్తర కాశీగా పేరుగాంచిన వారణాసికి ఐదు వేల కోట్లు కేటాయించాడని, దక్షిణాది కాశీగా పేరొందిన వేములవాడ రాజన్నకు ఎన్ని నిధులిచ్చాడో చెప్పాలని కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు డిమాండ్ చేశారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం వేముల నియోజకవర్గ కేంద్రంలో స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌తో కలిసి భారీ రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా వేములవాడ జూనియర్ కాలేజ్ సెంటర్లో నిర్వహించిన కార్నర్ మీటింగ్‌లో రాజేందర్ రావు మాట్లాడుతూ బుధవారం వేములవాడలో పర్యటించిన నరేంద్ర మోడీ ఇక్కడ ఆలయాల అభివృద్ధికి ఎన్ని నిధులు కేటాయించాడో చెప్పాలని, స్థానిక ఎంపీగా, బిజెపి రాష్ట్ర అధ్యక్షునిగా ఉన్న దద్దమ్మ బండి సంజయ్ వేములవాడ రాజన్నకు, కొండగట్టు అంజన్న ఆలయాల అభివృద్ధికి నిధులు తేలేక పోయిన చవట అని ఎద్దేవా చేశారు. దేవాలయాల అభివృద్ధికి ప్రసాద్ స్కీం కింద 3000కోట్ల రూపాయల నిధులు ఉంటే జోగులాంబ, యాదగిరిగుట్ట, భద్రాద్రి రామాలయాలకు ఎలా 100కోట్లు కేటాయించిన బిజెపి కరీంనగర్ ప్రాంతంలోని ప్రముఖ ఆలయాల పట్ల ఎందుకు నిర్లక్ష్యం వివరించిందని నిలదీశారు. నియోజకవర్గానికి ఒక్క రూపాయి కూడా నిధులు తేలేని, జేబులోని ఎంపీ లాడ్స్ నిధులను మురగబెట్టి, కనీసం జనరల్ బాడీ సమావేశంలో కూడా హాజరు కాలేని, చివరకు సమస్యల గురించి మాట్లాడదామని ఫోన్ కూడా ఎత్తలేని బండి సంజయ్ ఏ ముఖం పెట్టుకొని ఇప్పుడు ఓట్లు అడుగుతున్నారని ప్రశ్నించారు. కెసిఆర్ ఒక అబద్దాలకోరని, బండి సంజయ్ డబ్బులు అబద్దాల కోరని విమర్శించారు. 2014లో బిజెపి అధికారంలోకి రాగానే నల్లధనాన్ని వెలికి తీసి జన్దన్ ఖాతాలో వేస్తానన్న 15లక్షలు ఏమయ్యాయని, ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఎక్కడికి పోయాయని, రెట్టింపు చేస్తానన్న రైతుల ఆదాయం ఏమైందని ప్రశ్నించారు. చేసిన తప్పుదాలని చేసి ఇప్పుడు మళ్ళీ రాజ్యాంగాన్ని రద్దు చేస్తాం,అంబేద్కర్ విగ్రహాలను తొలగిస్తాం, రిజర్వేషన్లు రూపుమాపుతామంటూ బిజెపి ఓటమి భయంతో నోటికొచ్చినట్టు మాట్లాడుతుందని ఏద్దేవా చేశారు. మన నుండి టాక్స్ ల రూపంలో వసూలు చేసిన బిజెపి ప్రభుత్వం రూ.11 లక్షల కోట్లు అంబానీ, ఆదానీలకు దారాదత్తం చేసిందని, కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఆ సొమ్మును కక్కించి తిరిగి పథకాల రూపంలో పేద ప్రజలకు పంచుతుందని హామీ ఇచ్చారు. తన తండ్రి దివంగత వెలిచాల జగపతిరావు సేవలను యధావిధిగా కొనసాగించే ఉద్దేశంతోనే ఎంపీగా పోటీ చేస్తున్నట్టు తెలిపారు. తమ చివరి రక్తపు బొట్టు వరకు కరీంనగర్ ప్రజలకు సేవ చేసే అవకాశం కల్పించాలని, అందుకోసం హస్తం గుర్తుపై ఓటేసి తనని ఎంపీగా గెలిపించాలని కోరారు.

## లింగాల వలసలో కన్నీటి పర్యంతమైన దువ్వాడ



**టెక్కలి, మే 8 (నిఘా న్యూస్):** తన అత్తవారి గ్రామమైన లింగాలవలసలో వైఎస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి దువ్వాడ శ్రీనివాస్ భావోద్వేగానికి గురై కన్నీటి పర్యంతమయ్యారు.బుధవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా టెక్కలి మండలం లింగాలవలస గ్రామంలో ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే అభ్యర్థి దువ్వాడ మాట్లాడుతూ జగనన్న సంక్షేమ పాలన గూర్చి వివరిస్తూ మళ్ళీ సంక్షేమ పథకాల రథ సారథి జగన్మోహన్ రెడ్డికి ముఖ్యమంత్రి చేయాలని అభ్యర్థించారు.ఈ సందర్భంగా నా వెనుక కుటుంబ సభ్యులు లేకపోయినా ముఖ్యమంత్రి జగనన్న అండగా ఉన్నారని అన్నారు.నాకు అండగా మీ అందరూ నిలవాలని,ఏళ్ల వేళలు మీకు అండగా ఉంటానని భావోద్వేగానికి గురి అయ్యారు. ఒక్కసారిగా దువ్వాడ కన్నీరు పెట్టడంతో గ్రామస్థులు ఆశ్చర్యానికి లోనయ్యారు. అలాగే రాధవల్లభపురం పంచాయతీలో కూడా గడప గడపకు ఎన్నికల ప్రచారం ఆయన నిర్వహించారు. ఈ ఎన్నికల ప్రచారంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అనేక ప్రజాహిత కార్యక్రమాలు ప్రవేశపెట్టారని అన్నారు. అఖిలాంధ్ర తెలుగు ప్రజానీకం హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారని అన్నారు. మీకిచ్చిన రెండు ఓట్లను ఫ్యాన్ గుర్తుపై వేసి ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న దువ్వాడ శ్రీనివాస్ అనే నన్ను, ఎంపిగా పోటీ చేస్తున్న పేరాడ. తిలక్ ను గెలిపించాలని కోరారు. అందులో భాగంగా ప్రతి గడపకు వెళ్ళి సంక్షేమ ప్రభుత్వనికి మళ్ళీ ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు.తమ గ్రామానికి వచ్చిన తమ ఆత్మీయ నేతకు గ్రామ ప్రజలు జేజేలు పలికారు. ప్రజాహితం కోరుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను దువ్వాడ వివరించారు. పార్టీలకు, మతాలకు,కులాలకు అతీతంగా అర్హత ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత వైసిపి సర్కార్ కే దక్కిందని దువ్వాడ వివరించారు. .ప్రతి గ్రామంలోనూ మౌలిక వసతులు పూర్తి స్థాయిలో కల్పించి, గ్రామాల రూపు రేఖలు మార్చిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి దక్కిందన్నారు. రామ రాజ్యాన్ని తలపించే అద్భుతమైన పరిపాలన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలో సాకారం అయిందన్నారు. సంక్షేమ రాజ్యం ఇదే విధంగా కొనసాగాలంటే,అన్ని వర్గాల ప్రజానీకం సుఖ సంతోషాలతో వర్ధిల్లాలి అంటే, రానున్న ఎన్నికల్లో వైయస్సార్సీపీకి అండదండలు అందించాలని పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రిగా వైయస్ జగన్మోహన్ రెడ్డికి ఘన విజయం అందించడం ద్వారా సంక్షేమ పథకాలు కలకాలం కొనసాగేలా చూడాల్సిన బాధ్యత ఉందన్నారు. ఈ కార్యక్రమంలో లింగాలవలస పంచాయతీలో శ్రీరామ్మూర్తి, లక్ష్మీనారాయణ, లోకనాధం, ప్రభాకర్, కమలాకర్, ఎల్.ఉమాపతి,శ్యామ్, రాధవల్లభ పురం పంచాయతీలో మండల పార్టీ అధ్యక్షులు కిల్లి అజయ్, జిల్లా వైసీపీ పార్టీ మహిళా అధ్యక్షులు చింతాడ మంజు, వైస్ ఎంపిపి. సభ్యులు మన్నేల. కిషోర్, రమేష్, టెక్కలి మండలం జేసీయస్ కన్వీనర్ శిగిలిపల్లి మోహన్, టెక్కలి మండలంలోని సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, వార్డు సభ్యులు, సచివాలయం కన్వీనర్లు, గృహసారదులు,వివిధ హోదాలలో గల సీనియర్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోళ్ళను వేగవంతం చేయండి

### రైతులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు

### పౌర సరఫరాల శాఖ కమిషనర్ డీఎస్ చౌహాన్



**సిరిసిల్ల, మే 8 (నిఘా న్యూస్):** ధాన్యం కొనుగోళ్లు వేగంగా పూర్తి చేయాలని పౌర సరఫరాల శాఖ కమిషనర్ డీఎస్ చౌహాన్ అధికారులను ఆదేశించారు. తంగల్లపల్లి మండలం అంకిరెడ్డిపల్లి, నేరెళ్లలోని కొనుగోలు కేంద్రాలను పౌర సరఫరాల శాఖ కమిషనర్ డీఎస్ చౌహాన్ బుధవారం పరిశీలించారు. ముందుగా కొనుగోలు కేంద్రంలో ఏర్పాట్లు పరిశీలించి, నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. అంకిరెడ్డిపల్లి కొనుగోలు కేంద్రంలో ధాన్యం విక్రయించి డబ్బులు పొందిన రైతుతో కొనుగోలు కేంద్రం నిర్వాహకుడి ద్వారా కమిషనర్ ఫోన్ చేయించి స్వయంగా మాట్లాడారు. డబ్బులు ఎన్ని రోజుల్లో బ్యాంకు ఖాతాల్లో పడ్డాయని, ఏమైనా ఇబ్బందులు ఎదురు అయ్యాయా అడిగి తెలుసుకోగా, ఎలాంటి ఇబ్బందులు కాలేదని సదరు రైతు కమిషనర్ దృష్టికి తీసుకెళ్ళారు. అనంతరం ధాన్యం సేకరణ రిజిస్టర్లు పరిశీలించి కమిషనర్ మాట్లాడారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. అకాల వర్షాలతో రైతులు ఇబ్బంది పడుతున్నారని వివరించారు. అకాల వర్షాలతో తడిసిన ధాన్యం కొనుగోలు చేస్తామని భరోసా ఇచ్చారు. రైతులు తమ ధాన్యం కింద, దానిపైన టార్పాలిన్ పెట్టాలని సూచించారు కొనుగోలు చేసిన ధాన్యం వెంట వెంటనే రైస్ మిల్లులకు తరలించాలని, లారీల సంఖ్య పెంచాలని, ఈ మేరకు ఏర్పాటు చేయాలని సూచించారు. ధాన్యం వివరాలు ఎప్పటికప్పుడు ఆన్లైన్లో ట్యాబ్ ఎంట్రీ చేయాలని, రైతుల బ్యాంకు ఖాతాల్లో డబ్బులు వెంట వెంటనే పడేలా చూడాలని కమిషనర్ పేర్కొన్నారు. ఇక్కడ అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి జితేందర్ రెడ్డి, జిల్లా పౌర సరఫరాల మేనేజర్ జితేంద్ర ప్రసాద్, డీఆర్డీఓ శేషాద్రి, అదనపు డీఆర్డీఓ శ్రీనివాస్, ఏపీఓ పాపారావు తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం రిజర్వేషన్లను... రద్దుచేసే వారిని ఓడిద్దాం



**విశాఖపట్నం, మే 8 (నిఘా న్యూస్):** ముస్లిం మైనారిటీలకు ప్రస్తుతం వర్తింప చేస్తున్న రిజర్వేషన్లను రద్దు చేస్తామంటూ కొన్ని పార్టీలు కూటములు ప్రకటించడం దారుణమని వైసిపి విశాఖ ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీ అన్నారు. ముస్లింలకు అండగా ఉన్న జగన్ కు మద్దతుగా నిలవాలని పిలుపునిచ్చారు. న్యూ రైల్వే కాలనీలోని ఒక ప్రైవేటు హొటల్లో బుధవారం ముస్లిం ఆత్మీయ సమావేశంలో ఝాన్సీ ఎమ్మెల్యే అభ్యర్థి కేకే రాజు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ కు క్రైస్తవుల మద్దతు



**మేడిపల్లి, మే 8 (నిఘా న్యూస్):** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మేయర్ జక్క వెంకట్ రెడ్డి, పార్టీ అధ్యక్షులు బండారి రవీందర్ ఆధ్వర్యంలో నూతన సమన్వయ కమిటీల ఏర్పాటులో భాగంగా క్రిస్టియన్ మైనారిటీ నూతన అధ్యక్షుడిగా జంగం లారెన్స్ ను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మల్కాజ్గిరి పార్లమెంట్ ఎన్నికల్లో క్రైస్తవుల మద్దతు బీఆర్ఎస్ కె అని పిలుపునిచ్చారు. దేశాన్ని అత్యధిక కాలం పాలించిన కాంగ్రెస్ క్రైస్తవులకు చేసిందేమి లేదని, ఇక బీజేపీ తమను పట్టించుకోకుండా కేవలం ఓటు బ్యాంకుగానే చూస్తున్నదన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కొడే పోచయ్య, దొంతిరి హరిశంకర్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు నిర్మల, యూత్ అధ్యక్షులు పైళ్ల ప్రభాకర్ రెడ్డి, 4వ డివిజన్ అధ్యక్షులు యాసారం శ్రీను, 5వ డివిజన్ అధ్యక్షులు కిరణ్ కుమార్, బిషప్ జోసఫ్ పాలంగి, పాస్టర్ రాగిభాస్కర్, పాస్టర్ బి.జోనాథన్, పాస్టర్ జనార్దన్, పాస్టర్ జి.యోహాన్, ఎం.అబ్రహం, కె.జాన్సన్, ఏ.ఇస్రాయేలు, సిస్టర్ రోజు మేరీ తదితరులు పాల్గొన్నారు.

## మల్కాజ్గిరిలో కాంగ్రెస్ డమ్మీ అభ్యర్థి

- 12 సీట్లు ఇస్తే రాష్ట్ర రాజకీయాలను కెసిఆర్ శాసిస్తారు
- బిజెపి బీఆర్ఎస్ ఒక్కటైతే మా చెల్లెలు 50 రోజులుగా జైల్లో ఎందుకు ఉంటది
- ఈటెల రాజేందర్ పట్నం సునీత రెడ్డి నాన్ లోకల్
- స్థానికుడైన రాగిడిని గెలిపించండి
- బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



**మల్కాజ్గిరి, మే 8(నిఘా న్యూస్):** మల్కాజిగిరి నియోజకవర్గంలోని ముస్లిం మైనార్టీ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట తారక రామారావు పాల్గొన్నారు. మల్కాజిగిరి పార్లమెంట్ బంజారా ఫంక్షన్ హాల్ లో ముస్లిం మైనారిటీ ఆత్మీయ సమ్మేళన సన్నాహక సమావేశంలో మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి, మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఉప్పల్ నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి, కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ ఓటు వేసే ముందు ఒక్కసారి కచ్చితంగా ఆలోచించాలె. ఎవరి ఓటు వేస్తే మనకు ప్రయోజనం అవుతుందన్నది. 10క్రితం బడేభాయ్ మోడీ ఎన్నో హామీలు ఇచ్చిండు. రూ.15 లక్షలు అన్నాడు. ఎవరి అకౌంట్లోనైనా పైసలు పడ్డాయా ఏటా 2 కోట్ల ఉద్యోగాలు, రైతుల ఆదాయం డబుల్, ప్రతి ఒక్కరికి ఇళ్లు, ప్రతి ఇంటి నల్లా, బుల్లెట్ ట్రైన్ అని చాలా చెప్పిండు. ఒక్క హామీ అయినా అమలు అయ్యిందా ఏమీ చేయలేదు. మోడీ చేస్తోంది ఒక్కటే మనుషుల మనసులో విషం నింపి రాజకీయాలు చేస్తుండు. ముస్లింలకు, పేదలకు ఏమీ చేశావని ప్రధానిని అడిగితే చెప్పుకోవటానికి ఒక్క పని కూడా లేదు. కేసీఆర్ హిందువు. ఆయన ధర్మాన్ని పాటించారు. కానీ రాజకీయాల్లో మతాన్ని వాడుకోలేదు. మైనార్టీల కోసం 204 స్కూల్ పెట్టిన రాష్ట్రం దేశంలో ఎక్కడైనా ఉందా కాంగ్రెస్‌కు గతంలో ఎన్నో ఏళ్లు మీరు అవకాశం ఇచ్చారు. దేశంలో ఎన్నో రాష్ట్రాల్లో కాంగ్రెస్ అధికారంలో ఉంది. ఎందుకు ఇంకా ముస్లింలు పేదరికంలోనే ఉన్నారు. కాంగ్రెస్ ను మీరు నమ్మి ఓటు వేసినప్పుడల్లా ఆ పార్టీ మిమ్మల్ని మోసం చేసింది. ఉత్తర ప్రదేశ్‌లో 4కోట్ల ముస్లింలు ఉంటే 1600కోట్లు మాత్రమే ముస్లింలకు కోసం బడ్జెట్ పెట్టింది. బెంగాల్ దాదాపు రెండు కోట్లకు పైగా ముస్లింలు ఉంటే అక్కడ 2వేల కోట్లు బడ్జెట్ పెట్టారు.మహారాష్ట్రలో కోటిన్నర ముస్లింలు ఉంటే 670కోట్లు, కర్ణాటకలో 80లక్షల ముస్లింలు ఉంటే 2వేల కోట్లు మాత్రమే. అదే తెలంగాణలో మాత్రం 50లక్షల ముస్లింలు ఉంటే 2వేల 2వందల కోట్ల రూపాయల బడ్జెట్ పెట్టింది. మైనార్టీలు, పేదలు సంక్షేమం కోసం నిజాయితీగా పనిచేసింది కేసీఆర్ మాత్రమే. బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటేనంటూ కాంగ్రెస్ ప్రచారం చేస్తోంది. 50రోజులుగా మా చెల్లెలు, కేసీఆర్ గారి కూతురు జైల్లో ఉంది. నిజంగా బీజేపీతో మాకు ఏదైనా దోస్తీ ఉంటే మా చెల్లెలు జైల్లో ఉండేదా, మోడీ విధానం ఐతే జైల్లో ఉండాలే. లేదంటే జేబులో ఉండాలే. అందుకు ఒప్పుకోనందుకే కవిత, కేజ్రీవాల్, హేమంత్ సోరెన్ ను జైల్లో పెట్టారు. 2014, 2018 బీజేపీ ని ఓడించింది బీఆర్ఎస్. 2023లో కూడా బీజేపీ తీస్ మార్ ఖాన్ లని భావించేవాళ్లందరినీ బీఆర్ఎస్సే ఓడించింది. పదేళ్ల లో మేము చేసిన పని మీ ముందు ఉంది. అందుకే తొందరపడి ఆగం కావద్దు.కాంగ్రెస్‌కు ఓటు వేస్తే అది కచ్చితంగా బీజేపీకే మేలు అవుతుంది. 542 సీట్లలో కాంగ్రెస్ పోటీ చేస్తుందే 300 సీట్లు. మూడు స్థానాల్లో అల్రెడీ పారిపోయారు. అమేథీలో బీజేపీతో పోటీ పడేందుకు రాహుల్ గాంధీ భయపడుతున్నారు.అలాంటి వ్యక్తి దేశంలో బీజేపీని ఎదుర్కొగలడా ఒక్కసారి ఆలోచించండి. పదేళ్లలో బీజేపీ దేశంలోని కేసీఆర్, మమతా బెనర్జీ, స్టాలిన్, కేజ్రీవాల్ లాంటి నాయకుల ప్రభుత్వాలను పడగొట్టాలని చూసి విఫలమైంది. అదే కాంగ్రెస్ ఉన్న రాష్ట్రాలలో మాత్రం అక్కడి ప్రభుత్వాలను సులభంగా పడగొట్టింది. అంటే బీజేపీని ఎదుర్కొనే శక్తి ప్రాంతీయ పార్టీల నాయకులకే ఉంది.కాంగ్రెస్‌కు మాత్రం లేదు. బీజేపీకి మేలు చేసేందుకే ఇక్కడ కాంగ్రెస్ డమ్మీ అభ్యర్థిని పోటీలో పెట్టింది. కేసీఆర్ ఉన్నప్పుడు తెలంగాణ బాగుండే అని మీకు అనిపిస్తోందా? ఐతే మీరు చేయాల్సిందల్లా ఒక్కటే. 13తారీఖు నాడు బీఆర్ఎస్‌కు ఓటు వేయండి. మీరు 10-12సీట్లు ఇస్తే చాలు. మళ్లీ కేసీఆర్ రాష్ట్ర రాజకీయాలను శాసిస్తారు. ఈటల రాజేందర్, సునీత మహేందర్ రెడ్డి నాన్ లోకల్. ఎన్నికలు అయిపోగానే వాళ్లు ఇక్కడ ఉండరు. మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ముస్లిం మైనార్టీలందరూ బీఆర్ఎస్ పార్టీ గెలుపు కోసం పనిచేయాలని కాంగ్రెస్, బిజెపి పార్టీలు ముస్లింలను ఓట్ల కోసం వాడుకున్నారని బీఆర్ఎస్ పార్టీ మాత్రమే ముస్లిం మైనార్టీ సోదరులకు అండగా ఉందని తెలిపారు.

## అంబర్ పేట కాంగ్రెస్‌లో పైసల లొల్లి



- సీఎం సభకు తరలించిన మహిళలకు డబ్బులు ఇవ్వని వైనం
- డబ్బులు ఇప్పించాలంటూ ఆందోళనకు దిగిన మహిళలు

**అంబర్‌పేట, మే 8(నిఘా న్యూస్):** లోక్ సభ ఎన్నికల సందర్భంగా తిలక్ నగర్‌లో నిర్వహించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రోడ్ షో కు డివిజన్ నాయకులు బస్తీల నుండి తరలించిన పేద మహిళలకు డబ్బులు ఇప్పించక పోవడంతో వారు తీవ్ర ఆవేదన చెందుతున్నారు. సీఎం రోడ్ షో సందర్భంగా అంబర్ పేట నియోజకవర్గంలోని ఐదు మున్సిపల్ డివిజన్ల నుంచి డివిజన్ నాయకులు పెద్ద సంఖ్యలో మహిళలను తరలించారు. ఒక్కో డివిజన్‌కు మూడు వేల మంది చొప్పున 15 వేలమంది మహిళలను నాయకులు రోడ్ షోకు తీసుకొచ్చారు. దీనికిగాను ఒక్కో మహిళకు 300రూపాయల చొప్పున ఇస్తామని చెప్పి వారిని తీసుకొచ్చారు. అయితే కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జిగా వ్యవహరిస్తున్న నేతలు ఒక్కో డివిజన్ కు సంబంధించిన మూడొంతుల మంది మహిళలకు మాత్రమే డబ్బులు ఇచ్చినట్లు తెలిసింది. దీంతో మిగిలిన మహిళలకు డబ్బులు అందక పోవడంతో తమను రోడ్ షోకు తీసుకెళ్లిన డివిజన్ నాయకుల ఇండ్ల వద్ద ఆందోళనకు దిగారు. తమ డబ్బులు తమకు ఇప్పించాలంటూ మహిళలు డివిజన్ నేతల ఇళ్ల ముందు బైఠాయించారు.

ఈ పరిస్థితుల్లో పార్టీ ఇన్చార్జిలకు చెప్పలేక, మహిళలకు సముదాయించలేక డివిజన్ నాయకులు సతమతమవుతున్నారు. అయితే కొంతమంది డివిజన్ నేతలు మహిళలకు ఇవ్వాల్సిన డబ్బులను తమ జేబులో వేసుకున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. డబ్బులు ఇప్పించడంలో డివిజన్ నాయకులు చేతులెత్తేయడంతో అంబర్ పేట డివిజన్ కు చెందిన 50 మంది మహిళలు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ భూషణం బసచేసిన బతుకమ్మకుంట ధృవ్ ఎలెట్ హొటల్ వద్ద, న్యూ పటేల్ నగర్ లోని మాజీ కార్పొరేటర్ పులి జగన్ ఇంటి ముందు మహిళలు బుధవారం రాత్రి ఆందోళనకు దిగారు. అదేవిధంగా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీలో బూత్ పంపిణీ గొడవ తారస్థాయికి చేరింది. ఇటీవల బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిన నేతలకు ఇన్చార్జిలు డివిజన్ పరిధిలోని బూత్ లను అప్పగించి డబ్బులు ఇవ్వడం పట్ల పార్టీ సీనియర్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గత కొన్ని ఏళ్లుగా ఎన్నికల సందర్భంలో బూత్ బాధ్యతలు నిర్వర్తించిన సీనియర్ కాంగ్రెస్ కార్యకర్తలను కాదని, కొత్తగా పార్టీలో చేరిన వారికి బాధ్యతలు ఇవ్వడం పట్ల తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం అవుతున్నాయి.

Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com